# వెలమ వైజయంతి

సంపుటి : 30 సంచిక : 5 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ 2020 వెల రూ.5/-



ఎమ్మెల్సీగా కవిత



మన అసెంబ్లీకి మరో వెలమ నాయకుడు
మాధవనేని రఘునందన్ రావు



కొండూరు రవీందర్ రావు కి
జాతీయ గుర్తింపు



పోతుగల్‌లో చిరుధాన్యాల పరిశ్రమకు శంఖుస్థాపన చేస్తున్న స్వామి వారు



జూపల్లి సత్యనారాయణ రావు
కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్



మాధవరం రోజా దేవి
వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్



అరిశెనపల్లి జగన్మోహన్ రావు
జాతీయ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు

# శ్రద్ధాంజలి



జననం :
13-01-1947

మరణం :
31-07-2020

## స్వర్గీయ యాచమనేని వెంకటేశ్వర్ రావు గారు

మా ఉన్నతిని సదా కాంక్షించిన మా మార్గదర్శికి అశ్రునివాళి అర్పిస్తూ... మీ

కొడుకులు - కోడళ్లు

యాచమనేని రాంమోహన్ రావు - సంధ్య

యాచమనేని చంద్రమోహన్ రావు (కిరణ్ రావు) - స్వప్న

యాచమనేని కృష్ణమోహన్ రావు (చిన్ను) - వేదిక

మనుమళ్లు - మనుమరాండ్లు, బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు

సంపుటి : 30 సంచిక : 5 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ 2020

**Email :** allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
**Website :** www.aiva.org.in


### సంపాదక మండలి

| | | |
|---|---|---|
| శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు: | ప్రధాన కార్యదర్శి | 9581781234 |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు : | కో-ఆర్డినేటర్ | 9394546767 |
| శ్రీ జువ్వాడి అశోక్‌కుమార్ రావు : | కన్వీనర్ | 8341658311 |
| శ్రీ అల్రాడి దివాకర్ రావు : | ఎడిటర్ | 9391372407 |
| శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు : | సభ్యులు | 9440927917 |

### కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

### కార్యవర్గ సభ్యులు

1. శ్రీ రామడుగు సీతారామా రావు
2. శ్రీ వద్దేపల్లి కొండల్ రావు
3. శ్రీ సురభి రవీందర్ రావు
4. శ్రీ మణికొండ కేశవ రావు
5. శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు
6. శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు
7. శ్రీ సురభి చలపతి రావు
8. శ్రీమతి పొనుగోటి జ్యోతి
9. శ్రీమతి కోట్ల వీణ
10. శ్రీ పీచర రామ్మోహన్ రావు
11. శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు
12. శ్రీ బల్మూరి ఆనంద్ రావు
13. శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు
14. శ్రీ చీటి అశోక్ రావు
15. శ్రీ కొత్త భూపతి రావు
16. శ్రీ అయిలేని నర్సింహా రావు
17. శ్రీమతి గోన శ్రీలత
18. శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు



**ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :**

**వెనుక కవర్ :** రూ. 9,450/-; **2,3 లోపలి కవర్లు :** రూ. 7,350/-; **సెంటర్ పేజీలు 4 పేజీలు :** రూ. 16,800/-: (సెంటర్ పిన్నింగ్ ప్రకటనకు తప్పకుండా 4 పేజీలు బుక్ చేసుకోవాలి) **లోపలి 1 పేజీ :** రూ. 4,200/-: **అరపేజీ :** రూ. 2,100/-; **పావు పేజీ :** రూ. 1050/-; జీఎస్‌టి 5%తో కలుపుకొని..



**ముద్రణ మరియు ప్రచురణ కర్త**

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

**ముద్రించిన వారు : సూర్యా గ్రాఫిక్స్,** హైదరాబాద్.
ఫోన్ : 9849022838, 040-2760 3339

డిటిపి & డిజైనింగ్ : SreRudrra Digitals, Dilsukhnagar, Hyd.
Email : srerudrra@gmail.com

**చిరునామా : 'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం, 3-6-432,
హిమాయత్‌నగర్, హైదరాబాద్-29. ఫోన్: 040-27637694


## ముఖచిత్రం : పోతుగల్‌లో స్వామి వారు

### సంచిక- 5 / అక్టోబర్ - నవంబర్ & డిసెంబర్ 2020


అధ్యక్షులవారి అభిలాష ........ 4
కార్యదర్శిగారి ఆకాంక్ష ........ 5
వెలమ అసోసియేషన్ - విజయదశమి వేడుకలు ........ 6
అల్వాల్‌లో తాండ్రపాపారాయుడు విగ్రహావిష్కరణ ........ 6
తాండ్రపాపారాయుడు ........ 7
శ్రీశైలంలో తాండ్రపాపారాయుడు చౌల్ట్రీలో నూతనంగా నిర్మించే వృద్ధుల ఆశ్రమానికి భూమి పూజ ........ 8
మాధవనేని రఘునందన్ రావు ........ 9
ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన కల్వకుంట్ల కవిత ........ 10
పోతుగల్ సహకార సంఘమును సందర్శించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారు ........ 11
మాధవరం రోజాదేవి ........ 11
నీదని దాచుకున్నది నీది కాదు - రేమద్దుల దివాకర్ రావు ........ 12
తెలంగాణ ఎరుక - డా॥ వెల్చాల కొండలరావు ........ 13
విశ్వవిద్యాలయాల గమ్యం ఎటు ? ........ 15
తల్లిదండ్రులు పిల్లల్లో ఏఏ నైపుణ్యాలు పెంచాలి? ........ 17
అరిశెనపల్లి జగన్మోహన్‌రావు ........ 18
మన చరిత్రకు అమెరికాలో ఆవిష్కరణ ........ 20
శ్రీమతి రాయపురాణి ఉమారాణి గారి సన్మానసభ ........ 21
వెలమ వెలుగులు ........ 22
వై. మహేందర్ రావు గారి పదవీ విరమణ ........ 23
స్మృతిపథంలో - స్వర్గీయ శ్రీమతి వెన్నమనేని లక్ష్మి గారు ........ 24
టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు సుదర్శన్ రావు మృతి ........ 25
స్వర్గీయ సముద్రాల అనసూయ గారు ........ 26
కేసీఆర్ దంపతుల విరాళం........ 27
సంజన దీకొండ ........ 27
అవిరినేని ఆరాధ్య ........ 27
కొండూరు రవీందర్ రావుకి జాతీయ గుర్తింపు ........ 28
శ్రద్ధాంజలి - కీ॥శే॥ మాధవరం సుదర్శన్ రావు గారు ........ 29
రామడుగు రుషీల్ సాయి ........ 30
మన యువ కిశోరం అయిలనేని రణవీర్‌రావు........ 30
విద్యార్థుల కోసం ప్రత్యేక సైకాలజీ ఒలింపియాడ్ ........ 39
ఐదుగురికి లైఫ్ ఇచ్చిన మాధవరం కమలాకర్ రావు ........ 40
పద్మనాయక సంక్షేమ మండలి విజయదశమి వేడుకలు........ 40
కార్తీక వన భోజన మహోత్సవం........ 41
చిరస్మరణీయులు శ్రీ యాజమనేని వెంకటేశ్వర్‌రావు ........ 45
జూపల్లి సత్యనారాయణ రావు........ 46
చిరుధాన్యాల ఆహార ఉత్పత్తి కర్మాగారం - సిరి ........ 47
బొంగు అదిత్ ........ 52
పద్మనాయక వెలమ సంఘం - కరీంనగర్ ........ 53
చింతలపల్లి రాఘవరావు వర్ధంతి ........ 56
జోగినిపల్లి చంద్రశేఖర్ రావు గారి వితరణ ........ 57
శ్రద్ధాంజలి - చెన్నమనేని ఆనందరావు........ 58
సకినాల సావిత్రమ్మ ........ 59
చిరుధాన్యం - రోగనిరోధం ........ 61
ఏది కవిత్వం - డా॥ వెల్చాల కొండల రావు ........ 63
ఓరుగంటి కమలాకర్ రావు ........ 67
కాసుగంటి కళ్యాణ్‌రాయ్ ........ 68
ఎస్వీబీసీ చైర్మన్‌గా సాయికృష్ణ యాచేంద్ర ........ 69
అంధుల పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ........ 69
వెలమ వివాహ వేదిక ........ 70



# అధ్యక్షులవారి అభిలాష

## ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ వినమ్రపూర్వక నమస్సుమాంజలులు

గత కొంతకాలంగా కోవిడ్ కారణంగా కొన్ని ఆటంకాలు ఎదురైనా అఖిల భారత వెలమ సంఘం కార్యక్రమాలను యధావిధిగా జరపడానికి తగిన కృషి చేస్తున్నాం. అయితే సంఘం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా విజయవంతంగా నడుస్తున్న జె.వి.ఆర్.బాలుర, జె.బి.బాలికల వసతి గృహాలు మాత్రం ఇప్పుడున్న పరిస్థితులు మరియు పేరెంట్స్ అయిష్టత కారణంగా పునఃప్రారంభం జరగలేదు. అయినా వి.ఎన్.ఆర్. సీనియర్ సిటిజన్స్ హోమ్ అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపడుతూ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహింపబడుచున్నది. ఇక స్కాలర్‌షిప్స్ ఎప్పటిలాగానే రెన్యూవల్ చేయడముతోపాటు, క్రొత్తగా కళాశాలల్లో చేరిన విద్యార్థుల నుంచి అప్లికేషన్లు తీసుకోవడం జరుగుచున్నది.

ఐవా ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలన్నీ దయాగుణం, దానగుణం కలిగియున్న దాతల సహకారంతోనే ముందుకు సాగుతున్న విషయం మీకు తెలియంది కాదు. సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'అడాప్ట్ ద స్టూడెంట్' కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడానికి ఎప్పటి మాదిరిగా విదేశాల్లోని వెలమ సంఘాలు, ఇతర వెలమ బంధువులు ముందుకు వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించినట్లయితే ఎంతోమంది పేద విద్యార్థులకు శాశ్వతమైన విద్యాదానం చేసిన వారవుతారని తెలియజేస్తూ, అందుకొరకు దాతలు ఇతోధికంగా విరాళాలు అందించాలని కోరుచున్నాను.

ఏ సంఘమైనా అందులోని కమిటీ సభ్యులందరు సంఘటితంగా సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించ గలుగుతుంది. అందులో ఎవరైనా తమకు అప్పగించిన బాధ్యతను సరిగ్గా నిర్వహించకపోయినా, సంఘపరంగా సంఘాధ్యక్షునికి తెలుపకుండా, అనుమతి పొందకుండా స్వంత నిర్ణయంతో వ్యవహరించినా ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా సంఘం ఐక్యతే సగం బలం. కాబట్టి సంఘ కమిటీల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నా సూచన.

పూర్వం నుండి పద్మనాయకులు తమ గౌరవాన్ని, ఐక్యతను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతీకలని చరిత్ర చెబుతుంది. అటువంటి చరిత్రను విస్మరించి విమర్శించుకోవడం సోషల్ మీడియాలో తరచుగా చోటు చేసుకుంటున్నట్టు నా దృష్టికి వచ్చింది. అది ఎంత వరకు సమంజసం? మనవారు ఏ పార్టీలో ఉన్నా ఏ పొజిషన్‌లో ఉన్నా వ్యక్తిగతంగా వారి ఎదుగుదలను ప్రోత్సహించవచ్చు. కానీ పార్టీవేరని, వ్యతిరేకమని ఇతరులను అదేపనిగా విమర్శించుకుంటూపోతే మనకు మనమే మన జాతిగౌరవాన్ని కించపరచుకున్నట్టు అవుతుంది. కాబట్టి అలాంటి విమర్శలకు తావీయక ఇతరుల దృష్టిలో "మేమంతా ఒక్కటే" అన్నట్టుగా ఉండాలని నా అభిలాష.

**మీ తానిపర్తి భానుప్రసాద్ రావు**
**అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం**



## రాజకీయ, సామాజిక విజేతలకు స్వాగతాభివందనాలు

వెలమలు రాజ్యాలను నెలకొల్పి జన సంక్షేమం కోరి త్రికరణశుద్ధిగా రాజ్యపాలన చేసి విశేషమైన కీర్తిని ఘడించారని చరిత్ర చెబుతుంది. అది ముమ్మాటికీ నిజమని ఈ రోజుల్లో కూడా రుజువైంది. అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగంలో కూడా నాయకత్వ లక్షణాలున్నందున విజేతలుగా నిలుస్తున్నారని అనడానికి ఈ మధ్య జరిగిన వివిధ ఎన్నికల ఫలితాలే నిదర్శనం.

దుబ్బాక నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలిచి విజయభేరి మ్రోగించిన మాధవనేని రఘునందన్ రావు, నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి జరిగిన ఎన్నికలో ఎమ్మెల్సీగా గెలిచిన కల్వకుంట్ల కవిత, ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కూకట్‌పల్లి ప్రాంతంలో రెండుకు రెండు సీట్లు స్వంతం చేసుకున్న జూపల్లి సత్యనారాయణ రావు, మాధవరం రోజారంగారావు కార్పోరేటర్లుగా నిలిచారు. అదేవిధంగా భారత సహకార సంఘం అధ్యక్షులుగా కొండూరు రవీందర్ రావు గెలుపొందారు. శ్రీ అరిశెనపల్లి జగన్మోహన్ రావు అఖిల భారత హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 'ఐవా' ఈ విజేతలందరి గెలుపును స్వాగతిస్తూ, శుభాభివందనాలు తెలియజేస్తున్నది.

వి.ఎన్.ఆర్. సీనియర్ సిటిజన్స్ హోమ్‌కు ఐదు లక్షల రూపాయలు విరాళాన్నిచ్చిన శ్రీమతి జోగినిపల్లి వనజా, శ్రీ చంద్రశేఖర్ రావు గార్లకు కృతజ్ఞతలు.

సదా సంఘుసేవలో... మీ

శ్రీకాంత్ రావు పూస్కూరు

**పూస్కూరు శ్రీకాంత్ రావు**

ప్రధాన కార్యదర్శి

# వెలమ అసోసియేషన్ హిమాయత్‌నగర్ ప్రాంగణంలో విజయదశమి వేడుకలు



తేది. 25 అక్టోబర్, ఆదివారం రోజున 11 గంటలకు వెలమ అసోసియేషన్ ప్రాంగణంలో విజయదశమి సందర్భంగా శమిపూజ నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో వెలమ బందువులు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పూజా కార్యక్రమం 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్ మోహన్‌రావు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూర్ శ్రీకాంత్‌రావు గారు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు, శ్రీ బల్మూరి జగన్‌మోహన్‌రావు గారు, సబ్ కమిటి సభ్యులు శ్రీ సురభి వాసుదేవరావు గారు మరియు ఇతర వెలమ బంధువులు పాల్గొన్నారు.



– జువ్వాడి అశోక్ కుమార్ రావు

# అల్వాల్‌లో తాండ్రపాపారాయుడు విగ్రహావిష్కరణ

అల్వాల్ పట్టణ పరిధిలోని పాత అల్వాల్ మంగాపురం కాలనీలో తెలుగు వీరుడు తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని కాలనీవాసులు సమైక్యంగా ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీకి సంబంధించి కార్యాలయ భవన నిమిత్తం భూమిపూజను సైతం నిర్వహించారు. అంతకు ముందు తాండ్రపాపారాయుడు విగ్రహాన్ని ఆవిష్కరించిన కాలనీలోని ప్రముఖులు మాట్లాడుతూ ఫ్రెంచి సేనలకు ఎదురొడ్డి పోరాడిన ధీరుడని ఆయన సేవలను ప్రశంసించారు. కులమతాలకు అతీతంగా తెలుగు ప్రజలకు అండగా నిలచిన వీరత్వాన్ని కలిగి తెల్లదొరల పీచమనిచిన ధీరుడని కొనియాడారు. విగ్రహావిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కాలనీ అసోషియేషన్ అధ్యక్షుడు జూకంటి హనుమంతరావు కృతజ్ఞతలు వెల్లడించారు. అదేవిధంగా కాలనీ అసోషియేషన్ భవన నిర్మాణాన్ని రెండు నెలల్లో పూర్తిచేసేందుకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా కాలనీలో నివసించే పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ సంజీవరావు పదవీ విరమణ నేపథ్యంలో సన్మానించారు. దీంతో పాటుగా ప్రయివేటు కంపెనీ నుంచి సీఈవోగా పదవీ విరమణ పొందిన నారాయణరెడ్డిని, శిల్పి ప్రదీప్‌ను కాలనీ అసోషియేషన్ ఆధ్వర్యంలో అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాఘవరావు, హనుమంత రావు, కాంతారావు, చంద్రరావు, సుభాష్, రామారావు, మురళీ కృష్ణ కిషన్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.



కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి హనుమంతరావు



# తాండ్ర పాపారాయుడు

తాండ్ర పాపయ్య,
గ్రామం : కారాడ, బొబ్బిలి నుండి 5 కి.మీ. దూరం.
ఇంటిపేరు : తాండ్ర, గోత్రం : విప్పర్ల.
తాండ్ర వంశస్థులు : బొబ్బిలి ప్రాంతంలోను, తెలంగాణ జిల్లాల్లో ఉన్నారు.

తాండ్ర పాపారావు బొబ్బిలి ప్రభువైన రంగరాయలకు సర్వసేనా నాయకుడు. పేరిన్నికగన్న వీరులలో పాపారాయుడు ఒకరు. పద్మనాయక వీరుల నాయకుని శౌర్యానికి శత్రువులెవరైపా తలొగ్గాల్సిందే. తాండ్ర పాపారాయుడు ఎంత పరాక్రమ వంతుడో అంతటి మహానిగ్రహం, దూరదృష్టి కలవాడు.

రంగరాయుడి (రంగారావు) ఆదేశానుసారం రాజాంకోటను సంరక్షించుటకు తాండ్ర పాపారాయుడిని ఆదేశాంచారు.

బొబ్బిలి యుద్ధం ప్రజల సానుభూతిని పొందడానికి ప్రధాన కారణం ధర్మయుద్ధం కావడము.

బొబ్బిలి యుద్ధ పర్యవసానం ప్రజల సానుభూతిని చూరగొనడమేగాక బొబ్బిలి రంగారావు, తాండ్ర పాపారావుల పరాక్రమం తెలుగు జాతిపై ఎనలేని ప్రభావాన్ని చూపింది.

తాండ్ర పాపారాయుడు బొబ్బిలి ప్రభువైన గోపాల కృష్ణ రంగారావుకు సర్వసేనా నాయకుడు పద్మనాయక వీరుల శౌర్యానికి శత్రువులెవరైనా శలభాలవలె మాడిపోగలరన్న దృఢవిశ్వాసం కలిగినవాడు.

బొబ్బిలి సంస్థాన చరిత్రలో ఆరవ తరంవాడు గోపాల కృష్ణ రంగారావు పరిపాలనా కాలంలో బొబ్బిలి యుద్ధం జరిగింది. తాండ్ర పాపారాయుడు సేనానాయకుడి నాయకత్వంలో పద్మనాయకుల ధైర్య, సాహసాలు, వీరప్రతపాలు ప్రదర్శింపబడ్డాయి.

విజయనగర ప్రభువైన విజయరామరాజు బొబ్బిలిని తన గుప్పిటలో పెట్టుకోవడానికి ప్రయత్నించి అనేకసార్లు విఫలమయి, ఫ్రెంచి గవర్నర్ "డూప్లే" మరియు సైన్యాధికారి "బుస్సీ"లను బొబ్బిలి ఆక్రమణకు ప్రేరేపించి జరిపిన బొబ్బిలి యుద్ధంలో 1757 జనవరి 24వ తేది బొబ్బిలి కోటపై ఫిరంగులను గురిపెట్టి కాల్చడం, శత్రువును తరిమి కొట్టి కోటను రక్షించడానికి వీరోచితంగా పోరాడుచున్న బొబ్బిలి సంస్థానాధీశుడు రంగారావు తుపాకి గుండు దెబ్బ తగిలి వీరమరణం పొందారు.

బొబ్బిలికోట పతనానికి మూలకారకుడైన విజయ రామరాజుపై దండయాత్ర చేసి శత్రుస్థావనంలోకి ప్రవేశించి వీరోచితంగా పోరాడి విజయ రామరాజును చంపిన తర్వాత యుద్ధంలో వీరమరణం పొంది, చరిత్రలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాడు.

పద్మనాయక వంశానికి తాండ్ర పాపారాయుడు చిరస్మరణీయుడు.



# శ్రీశైలంలో తాండ్ర పాపారాయుడు చౌల్ట్రీలో నూతనంగా నిర్మించే వృద్ధుల ఆశ్రమానికి భూమిపూజ

తేది. 16-11-2020 రోజున మన తాండ్ర పాపారాయుడు చౌల్ట్రి శ్రీశైలంలో వృద్ధుల ఆశ్రమానికి దాత సహాయంతో సుమారుగా 2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన పనులకు ఆలిండియా వెలమ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్‌రావు గారు భూమి పూజ చేసారు. ఈ నూతనంగా నిర్మించే ఆశ్రమము మే నెల వరకు రెండు ఫ్లోర్లు అన్ని ప్రభుత్వ, దేవస్థాన అనుమతులు పూర్తి చేసుకొని నిర్మించాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ రంగినేని శ్రీనివాస్‌రావు గారు, మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా జువ్వాడి గారు, మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పూల్లూరి పద్మ గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ గారు, ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్లు శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ రావు, శ్రీ బల్మూరి జగన్ మోహన్‌రావు, శ్రీ కొత్త భూపతి రావు, శ్రీ అయిలేని నరసింహరావు, మహిళా సభ్యురాళ్ళు శ్రీమతి గోన శ్రీలత, శ్రీమతి కోట్ల వీణ గార్లు పాల్గొన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమం మొత్తం తనదైన శైలిలో, బాధ్యతతో, పట్టుదలతో ఒక కొత్త ప్రాజెక్టు చేయాలని తలంపుతో తాండ్ర పాపారాయుడు చౌల్ట్రీ కన్వీనర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ చెన్నమనేని రామ్మోహన్‌రావు గారు, చైర్మన్



పొనుగోటి జనార్ధన్‌రావుగారితో కలిసి వారి సలహాలు సూచనలతో భూమి పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. తాండ్ర పాపారాయుడు సబ్ కమిటీ సభ్యులు శ్రీ నర్సింగ్‌రావు గారు, శ్రీ సురేష్‌రావు గారు మరియు శ్రీ భీమ్‌రావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు సుప్రభాతవేళ శ్రీ తానిపర్తి భానుప్రసాద్‌రావు గారు మరియు కమిటి సభ్యులు భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకున్నారు.

**– జువ్వాడి అశోక్ కుమార్ రావు**









# మన అసెంబ్లీకి మరో వెలమ నాయకుడు
# మాధవనేని రఘునందన్ రావు

స్వరాష్ట్రం స్వతంత్ర రాష్ట్రం కావాలని తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన ముఖ్య నాయకుల్లో ఒకరైన మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టాలని తలంచి తన స్వంత నియోజకవర్గమైన దుబ్బాక నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినా ఫలితం దక్కలేదు. అయినా 'ఓటమి గెలుపుకు నాంది' అన్న నానుడిని నమ్మి మొక్కవోని సంకల్పబలంతో తిరిగి ఈ మధ్య జరిగిన ఉప ఎన్నికల్లో బరిలో నిలబడి ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని విజయభేరి మ్రోగించారు. తెలంగాణ రాష్ట్రంలో కొడిగట్టిన దీపంలా మినుకు మినుకుమంటున్న బి.జె.పి. పార్టీకి వీరి గెలుపు ఒక్కసారి ప్రకాశవంతమైన వెలుతురులో ముంచెత్తినట్టయింది. బి.జె.పి. పార్టీ నుంచి పోటీ చేసిన రఘునందన్‌రావు ఆ పార్టీకి ధృడమైన ఆశను, భవిష్యత్తును చిగురింపజేశారు. మెదక్ జిల్లా దుబ్బాక మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి భారతి శ్రీ భగవంత రావు గార్లకు ప్రథమ పుత్రుడుగా జన్మించిన రఘునందన్‌రావుకు ముగ్గురు సోదరులు. చిన్ననాటి నుంచి చురుకైన విద్యార్థిగా కనిపించడమే కాకుండా చదువుల్లో కూడా తెలివైన విద్యార్థి అనిపించుకునేవారు. బి.ఎస్.సి., బి.ఎడ్. డిగ్రీలు పొందిన తర్వాత ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. ఒకవైపు టీచర్ బాధ్యతను నిర్వహిస్తూనే ఈనాడు దినపత్రిక కాంట్రిబ్యూటర్‌గాపని చేశారు. ఆ సమయంలోనే అడ్వకేట్ అనిపించుకోవాలన్న కోరికతో ఎల్.ఎల్.బి. పూర్తి చేయడంతో అంతవరకు చేస్తున్న ఉద్యోగాలు వదులుకొని ధైర్యంతో న్యాయవాద వృత్తి చేపట్టి తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ వృత్తిలో బాగా రాణించి ఒక గొప్ప లాయర్ అనిపించుకున్నారు.

కె.సి.ఆర్.గారు టి.ఆర్.ఎస్. పార్టీ స్థాపించినపుడు అందులో వ్యవస్థాపక సభ్యుడుగా చేరి 2014 వరకు ఉద్యమంలో దూసుకువెళ్ళి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందగలిగారు. అయితే కొన్ని అనివార్య కారణాల వలన టి.ఆర్.ఎస్. పార్టీని వదిలి బి.జె.పి.లో చేరారు. ఆ తర్వాత అదే పార్టీ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినా ఓటమి రుచి చూశారు. అయినా మూడవసారి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక మంచి వాక్చాతుర్యంతో నాయకత్వ లక్షణాలు నిండుగా కలిగివున్న ఈ యువనాయకుడు సైకాలజీలో కూడా మంచి నైపుణ్యాన్ని సంపాదించాడు.

వీరి కుటుంబ విషయానికి వస్తే సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బండనకల్ గ్రామానికి చెందిన శ్రీమతి అమృత, శ్రీ రామగోపాల్‌రావు గారి పుత్రికయైన మంజులతో 1991 మార్చి 3న వీరి వివాహం జరిగింది. వీరి ఏకైక కుమార్తె, పేరు సింధు. చదువుల్లో తండ్రికి తగ్గ తనయురాలిగా మెడిసిన్ చేసిన డా॥ సింధు అనిపించుకున్నారు.

ఎంతో కృషి చేసి ఇంతదాకా వచ్చిన మాధవనేని రఘునందన్ రావు గారు భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుగా ఎదిగి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుందాం!

– దివాకర్‌రావు



ఇటీవల జరిగిన సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో విజయ బావుట ఎగురవేసిన శ్రీ ఎం. రఘునందన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి హార్ధిక శుభాభినందనలు తెలియజేసి శాలువా, పుష్పగుచ్ఛాలతోసత్కరించిన... అఖిల భారత వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షులు శ్రీ పర్వతనేని నర్సింగ రావు, ఓవర్సీస్ వెలమ అసోసియేషన్ వ్యవస్థాపకులు శ్రీ గుడిపూరి రమేష్ రావు.

# ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించిన కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో టి.ఆర్.ఎస్. అభివృద్ధి శ్రీమతి కల్వకుంట్ల కవిత ఘనవిజయం సాధించారు. ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారి కుమార్తె, మాజీ ఎం.పి., తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా అందరి మన్ననలను పొందిన ఈ యువనాయకురాలు బరిలో నిలిచిన కాంగ్రెస్, బి.జె.పి.అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కనీయకుండా 62 ఓట్ల భారీ మెజారిటీ దక్కించుకున్నది.

ఎమ్మెల్సీగా గెలుపొందిన కవిత రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువపత్రం తీసుకొని జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలతో కలిసి ప్రగతిభవన్‌లో సి.ఎమ్. కె.సి.ఆర్.ను కలిసి పాదాభివందనం చేసి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వారి ఆశీస్సులు కూడా పొందారు. ఈ సందర్భంగా కవిత తనను గెలిపించిన నిజామాబాద్ జిల్లా ప్రజలకు సేవ చేసుకొనే అవకాశం కల్పించిన టి.ఆర్.ఎస్. అధినేత కె.సి.ఆర్. గారికి, మరియు మద్దతు తెలిపిన స్థా సంస్థల ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కవిత ఘన విజయం సాధించడంతో టి.ఆర్.ఎస్.పార్టీలో, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సంబురాలు మిన్నంటాయి. గెలిపొంది ఘన విజయం సాధించిన కవిత చారిత్రక నీలకంఠేశ్వర ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడు టి.ఆర్.ఎస్. నాయకులు రాజన్న ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా ఎదిగి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాభిమానం పొందగలరని ఆశించవచ్చు.





# పోతుగల్ సహకార సంఘమును సందర్శించిన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారు



ఈ రోజు పోతుగల్ సహకార సంఘమును స్వామివారు సందర్శించి రైతులకు అందిస్తున్న సేవలను PACS చైర్మన్ బాపురావుగారిని అడిగి తెలుసుకున్నారు. సంఘం ముందు నెలకొల్పిన రైతు విగ్రహమును చూసి చాలా బావుందని అభినందించారు. ఆ తరువాత రుణం ద్వారా ఇచ్చిన కారు తాళాలను బదనకల్ గ్రామానికి చెందిన ఎమ్. వెంకట్‌రెడ్డికి స్వామివారు అందజేశారు.



ఈ కార్యక్రమంలో TSCAB చైర్మన్ కొండూరు రవీందర్ రావు, వైస్ చైర్మన్ రాజేశం గౌడ్, పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానందనగర్ కార్పోరేటర్‌గా మాధవరం రోజాదేవి




ఈ మధ్య జరిగిన జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల్లో కూకట్‌పల్లి ప్రాంతంలోని వివేకానంద నగర్ డివిజన్ కార్పోరేటర్‌గా మాధవరం రోజాదేవిగారు టి.ఆర్.ఎస్.పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.

అల్వాల్‌కు చెందిన శ్రీమతి రోకండ్ల మంగాదేవి, శ్రీ వీరన్ రావు గార్లకు 1979 మార్చి 7న జన్మించిన రోజాదేవి ఆ ప్రాంతంలోని సెంట్‌యాన్స్ పాఠశాల, లయోలా అకాడమి కళాశాలలో చదివి గ్రాడ్యుయేట్ పూర్తిచేశారు. ఆ తర్వాత కూకట్‌పల్లిలోని శేషాద్రినగర్ వాస్తవ్యులు శ్రీ మాధవరం రంగారావు గారితో వివాహం జరిగింది. వీరి కుమార్తె వైష్ణవి, కుమారుడు కౌశిక్ రావు.

గతంలో అనగా 2009-2014 కాలానికి జరిగిన జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల్లో మాధవరం రంగారావుగారు కార్పోరేటర్‌గా గెలిచి తన డివిజన్ అభివృద్ధికి కృషి చేశారు. వీరి తండ్రి మాధవరం రామారావు (రోజాదేవి మామగారు) గారికి ఈ ప్రాంతంలో మంచి పేరుంది. ఆధ్యాత్మిక చింతనకు అంకితమైన వారు చాలాకాలం కూకట్‌పల్లి రామాలయ పాలకమండలి చైర్మన్‌గా చేశారు. రామారావుగారి తర్వాత వారి సతీమణి శ్రీమతి శేషమ్మగారు కూడా రామాలయ చైర్మన్‌గా ఉండి సేవలందించారు. ఆ విధంగా ఎదిగిన ఆ కుటుంబంలోని వారు ప్రజాసేవలో ఉండాలన ప్రజలు అభిమానంతో ప్రోత్సహించి గెలిపించడం జరుగుచున్నది.

– పూస్కూరు శ్రీకాంత్ రావు

# నీదని దాచుకున్నది నీది కాదు.



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

"నీదని దాచుకున్నది నీది కాదు" సూక్తి చిన్నది. భావము పెద్దది. ధనార్జనకంటే ధర్మార్జనే గొప్పదని సనాతన ధర్మం ప్రభోదిసుంది. మనిషికి అవసరమైనంత వరకే సంపాదన ఉండాలి. అవసరాన్ని మించిన సంపద నీకెందుకు? అని ప్రశ్నిస్తుంది ఆధ్యాత్మిక శాస్త్రం. ధనార్జనే ముఖ్యమనుకున్న ప్రయత్నంలో సక్రమ మార్గం నుంచి అక్రమ మార్గంలో అడుగేయక తప్పదు. ధర్మార్జన చేద్దామన్న బలమైన సంకల్పం ఉంటే ధనార్జన కూడా సక్రమంగా జరుగుతుంది. అప్పుడు సమాజంలో ఇన్ని అక్రమాలు, అనర్థాలు జరుగవు.

మానవ జీవితంలో కష్టసుఖాల కలయిక తప్పదు. అందులో కొందరు కష్టపడి సుఖాన్ని ఆశిస్తే, మరికొందరు ఏ కష్టం లేకుండా సుఖాన్ని ఆశిస్తుంటారు. మరి కొందరికి ఆశలు, కోరికలు అధికమైనప్పుడు అక్రమార్జనలకు దారితీయక తప్పదు. అటువంటి సంపద అంతకు అంతలు పెంచుకుంటూ పోతే అందులో నీవు అనుభవించేది ఎంత? దాని వలన నీవు పొందిన అవమానమెంత? గౌరవమెంత? అని మంచి చెడుల గురించి ఆలోచించేవారు ఎందరు? అందులో తెలిసినవారు ధనవంతులై పోతున్నప్పుడు మనమెందుకు కాకూడదన్న ఒక రకమైన ఈర్ష్యతో కూడిన పోటీ పడడం జరుగుతుంటుంది.

ధనం వస్తూ ఉంటే సుఖానికి కొదువ ఉండదని అనుకుంటారు. కానీ ఆ సుఖం ఎంతవరకు ఉంటుందనేది అనుభవించే వారికి తెలుస్తుంది. ఎంత డబ్బు ఉన్నా ఇంకా.. ఇంకా సంపాదించాలన్న ఆశ మాత్రం వెంటపడుతుంది. వద్దు ఇక చాలనుకున్నా అది ఒక వ్యసనంలా తయారై మానసిక ఆందోళనకు గురి చేస్తుంది. ఒక్కోసారి సరిగ్గా సమయానికి భోజనం కూడా చేయనీయదు. ఉన్న డబ్బుతో తృప్తి చెందనీయదు. డబ్బుంటే ఎలాంటి పనినైనా డబ్బిచ్చి అక్రమమార్గంలో చేయించు కోవచ్చు, ఎలాంటి పదవినైనా కొనవచ్చు అన్న అభిప్రాయంతో ఆర్జిస్తున్నారు. అవును అంతా డబ్బు కొరకే, అందరి ప్రయత్నం ధన సంపాదనే అనవచ్చు. మరి అది ఎవరి కొరకు? ఎవరు సంపాదించింది వారికేనా? కాదా? అందులో వారి స్వంతమెంతా? కానిదెంతా? అన్న ప్రశ్నలకు సరియైన సమాధానాలు కావాలి.

మహాకవి భర్తృహరి తన సుభాషితాల్లో ధనం మూడు విధాలంటాడు. వాటిలో సంపాదించనవారు తమకోసం ఖర్చు పెట్టేది. అందులో ఇతరుల కోసం ఖర్చు చేసేది. కేవలం దాచుకునేందుకు కూడబెట్టేది. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే? నీ కోసం ఖర్చు పెట్టుకునేది తర్వాత కనిపించక పోవచ్చు. ఇతరుల కోసం సాయం చేసేది, దాన, ధర్మాలకు, ధార్మిక సంస్థలకు విరాళాల రూపేణా అందించింది నీ తర్వాత అది నీదని గుర్తు చేసేది. నిన్ను జ్ఞాపకం చేసేది అవుతుంది. అయితే దాచుకున్నది మాత్రం నీది కాదంటున్నది శాస్త్రం. నీ తర్వాత దానిని కాపాడుతూ అనుభవించే వారిదే అది అని తెలుసుకోవాలి. అంటే నీదే అనుకున్నా కూడా అది నీది కాదని తెలుసుకోవాలని భావం.

మనిషి చేసే పనుల్లో కొన్ని పాపకార్యాలు కూడా జరుగవచ్చు. వాటి నుంచి తప్పించుకోవాలంటే కొన్ని పుణ్యకార్యాలు చేయాలంటారు. సంపాదించిన దాంట్లో కొంతైనా దానం చేస్తే పుణ్యం దక్కుతుందంటారు. అందుకే ప్రపంచంలో సంప న్నులు అధిక మొత్తంలో కోట్ల కొలది డబ్బును సమాజ సంక్షేమాలకు విరాళంగా ఇస్తుంటారు.

'శతహస్త సమాహార సహస్ర హస్త సంకిర' వంద చేతులతో సంపాదించి వేయిచేతులతో మంచికి ఉపయోగిస్తే మంచిదని వేదం చెబుతుంది. ధనం ఇచ్చేవాడికి ముక్తి ప్రదాయకం, స్వీకరించేవాడికి భుక్తి ప్రదాయకం. సంపన్నులు నిరుపేదలను ఆదుకునేందుకు దానము సర్వదా శ్రేయస్కరం. మహాభారతం అరణ్యపర్వంలో మార్కండేయ మహర్షి ధర్మరాజుకు దాన ధర్మాల మహిమ గురించి... దానం ఇవ్వలేని వారు ఇవ్వగలిగే సత్పురుషులను చూపినా పుణ్యఫలమే లభిస్తుందని చెప్పారు.

తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని, అందుకు వారికి సరిపోయినంత కూడబెట్టాలనుకుంటే సరిపోదు. వారి వ్యక్తిత్వానికి పునాదులు వేసి సంస్కారవంతులుగా తీర్చిదిద్దిన నాడే సంతానానికి కీర్తి ప్రతిష్ఠలు లభించగలవు. మనిషిలో ప్రేమాభిమానాలు ఉన్నప్పుడే ఇతరులకు సహాయ సహకారాలు అందించాలన్న ఆసక్తి ఉంటుంది. సాటి మనిషికి అవసరమైన సాయం చేయగల్గిన మానవ జన్మ చరితార్థం అవుతుంది.

"సర్వే జనాః సుఖినోః భవంతు"

# తెలంగాణ ఎరుక

ఒక వ్యక్తికి ఫలానా వాడని చాటే " ఎరుక" ఎలాగైతే ఉంటుందో అలాగే ఒక వ్యవస్థకు కూడా ఉంటుంది. ప్రతి వ్యక్తికి, లేక వ్యవస్థకు కొన్ని లక్షణాలు వాటి కనుగుణ్యమైన లక్ష్యాలు ఉంటాయి. అవే ఆ వ్యక్తి, లేక ఆ వ్యవస్థ యొక్క ఎరుక అవుతాయి.

అలాంటివే ఇతడు తెలంగాణా వాడని తెలుపడానికి తెలంగాణ వానిలో కొన్ని ఉంటాయి.

"మీకు ఫలానా వారు తెలుసా? లేక "మీరు ఫలానా వారిని ఎరుగుదురా? అని ఎవరైనా అడిగితే "తెలుసా? ఎరుగుదురా?" అన్న పదం "ఎరుక'కు చెందింది. అది కేవలం వారి పేరుకు, వాలకానికి మాత్రమే చెందింది కాదు. అది వారి వ్యక్తిత్వం, అస్తిత్వం, వారి లక్షణాలు, లక్ష్యాలు కూడా తెలియడానికి చెందింది. తెలంగాణ వారిని తెలుసుకోవడమంటే అలా వారి గురించి తెలుసుకోవడం. తెలంగాణ వారి ఎరుకంటే అలాంటి ఎరుక. ఇప్పుడది ఎలాంటిదో చూద్దామా మరి.

తెలంగాణ వారికి వారి భాషంటూ, యాసంటూ ఒకటుంది. వారికి అందెశ్రీ వ్రాసిన రాష్ట్రీయ పాటంటూ ఒకటుంది. వారికి వారి కోటంటూ ఒకటుంది అది గోలకొండ కోట.

సాపాటంటూ ఒకటుంది. (ఈవ్యాసాంతంలో ఉదాహరించిన వగైరా వగైరాలకు చెందిన మూట)

పూవంటూ ఒకటుంది. అన్ని గులాబీలకు తల్లి లాంటిదైన సువాసనలు వెదజల్లే "మొగలాయి గులాబీ పూవు."

ఫలమంటూ ఒకటుంది, 'సీతాఫలం'. చెట్టంటూ ఒకటుంది, ఇంటి ముందు విలసిల్లే 'తులసి చెట్టు'.

ప్రధానమైన పంటంటూ ఒకటుంది. "మక్క (మొక్కజొన్న) పంట".

ఆటంటూ ఒకటుంది, సంక్రాంతినాటి 'గాలిపటాల కొట్లాట'.

వ్యవసాయదారుడు సదా ధరించే కవచం లాంటి దొకటుంది 'గొంగడి'.

కర్షకుని పాలిటి అస్త్రమొకటుంది, 'చేకట్టె'.

పండుగలంటూ ఉన్నాయి, బతుకమ్మ, బోనాలు, దసరా, దీపావళి, సంక్రాంతి, హెూలి, శ్రీరామనవమి, వినాయక చవితి, మొహర్రమ్ (పీరీల పండుగ), రంజాన్ లాంటివి.

వేటంటూ ఒకటుంది దసరా పండుగనాటి పాలపిట్టను, గరుడు పక్షిని కనుగొనే వేట.

పుట్టినప్పటి పండుగంటూ ఉంది. అది వారి పుట్టిననాటిది కాదు, వారికి పేరు పెట్టిన నాటిది (ఇరవయ్యొకటో రోజు).

ప్రభువును, పరిపాలకుణ్ణి, అధికారిని, సంబోధించే పద్ధతి ఒకటుంది. 'దొర' యనునది. దొరంటే కొందరను కుంటున్నట్లు, అంటున్నట్లు దోచుకునే వాడు, దౌర్జన్యానికి ఒడిగట్టేవాడు కాదు, 'దొర' అంటే అసలైన అర్థం అధికారి, ప్రభువు, పరిపాలకుడు, యజమాని.

కర్షక కార్మికులకు వారి కుతి లాంటిది ఒకటుంది 'చుట్ట'. (ఆంధ్రాపొగాకు చుట్ట కాదు, మోదుగాకుతో చుట్టిన చుట్ట)

వారికి వారి ప్రీతి లాంటి దొకటి ఉంది, కల్లు.

వారికిష్టమైన చేప ఒకటుంది. బొమ్మె చేప.

సాదుకపు పక్షి ఒకటుంది. పావురం.

సాదుక పశువు ఒకటుంది. ఆవు.

వాయిద్య పరికరమొకటుంది. డప్పు.

అడవి పూవు ఒకటుంది. మోదుగపూవు.

ఆకు ఒకటుంది. మోదుగాకు.

ప్రధానమైన ఇంటి భాగ మొకటుంది. భవంతి.

పంచాయతీలు చెప్పే స్థలమొకటుంది. చావడి.

త్రాగితే విడవలేని' బీరు' లాంటి, నీరు ఒకటుంది. గండిపేట నీరు.

ప్రయాణికులు, పర్యాటకులు, పర్యవేక్షకులు త్రోవలో విశ్రమించే స్థలమొకటుంది 'ముసాఫిర్ ఖానా', 'సరాయి', 'డాక్ బంగ్లా'.

దసరానాడు పెద్దవాళ్ళ దీవెనలు పొందేందుకు వారికిచ్చే ఆకొకటుంది' జంబి ఆకు'.

కొన్ని మాత్రమే నాకు తెలిసిన, తెలంగాణకు చెందిన ఎరుకలు ఇవి, నా చిన్నప్పటినుండి నేను చూసినవి, ఇంకా ఇలాంటివి ఎన్నో ఉండవచ్చు తెలంగాణా ప్రాంతంలో అక్కడక్కడా.

**ఇవి కాక, తెలంగాణా వారు ప్రత్యేకంగా నచ్చేవి, మెచ్చేవి, వారి ఎరుకను చాటేవి దిగువవి కొన్నున్నాయి :**

హారాలల్లో హారం చంద్రహారం, సాహిత్యాల్లో సాహిత్యం కాళోజీ సాహిత్యం , పాటల్లో పాట విశ్వనాథ కిన్నెరసాని మీద వ్రాసిన పాట, తోటల్లో తోట గులాబీ తోట, యోధుల్లో యోధ కొమురంభీము, బలవంతుల్లో బలవంతుడు ఆంజనేయుడు, గుళ్లల్లో గుడి భద్రాద్రి రామన్న గుడి, నదుల్లో కల్లా నది గోదావరి నది, వాగుల్లో కల్లా వాగు మ్రోయుతుమ్మెద, గట్టుల్లో గట్టు కొండగట్టు, గుట్టల్లో గుట్ట యాదగిరి గుట్ట, కట్టెల్లో కట్టె టేకుకట్టె, కవుల్లో కవి పోతన కవి, సారుల్లో సారు జయశంకర్ సారు, పండగల్లో పండుగ బతుకమ్మ పండుగ, మినారుల్లో మినారు చార్మినార్, బిర్యానీల్లో బిర్యానీ హైదరాబాద్ బిర్యానీ, కూరల్లో కూర గంగవాయిలి కూర, పప్పుల్లో పప్పు జారుడుపప్పు, ఫలహారాల్లో ఫలహారం సకినాలు, కారప్పూస, పులుసుల్లో పులుసు పచ్చిపులుసు, తొక్కుల్లో తొక్కు సోగి తొక్కు గారెల్లో గారెలు మక్కగారెలు, చారుల్లో చారు పప్పుచారు, నూనెల్లో నూనె నువ్వుల నూనె, కాయల్లో కాయ అనుపకాయ,కోళ్ళల్లో కోడి కర్రెకోడి.

ఈ ఎరుకలన్నీ తెలంగాణా వారి సంస్కృతికి చెందినవి.

తెలంగాణా వారిలో అత్యధికులు ప్రధానంగా మర్యాదస్తులు, మంచివారు, కలుపుగోలుతనం గలవారు. ఆ ఎరుక ఎప్పటికి వారి నుదుటి పైనే వ్రాసుంటుంది. మరొకరు దానిగురించి చెప్పక్కర లేకుండానే. మీరే అడగండి విడిపోయిన ఆంధ్ర సహోదరులను కూడా, వారే చెబుతారు తెలంగాణా వారు అమాయకులు, మంచివారని, ఆ మాట వారు ప్రత్యేక తెలంగాణాకు చెందిన ఉద్యమ రోజుల్లో కూడా అనే వారు.

తెలంగాణా వారికి చెందిన అసలు సిసలైన అస్తిత్వం, స్థూలంగా వారి మర్యాద, వారి మంచితనం. అది వారు వీరన్నది కాదు అది సాక్షాత్తు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాడు అన్న మాట. వారి మాటల్లోనే చెప్పాలంటే "ఒక అమాయకు రాలిని ఒక అతి చలాకీ వానికంటగడుతున్నాం. ముమ్ముందు వారికి పడిరాకపోతే విడిపోవచ్చు". వారన్నట్లే పడిరాలేదు, కుదరలేదు. అందుకే విడిపోయారు. ఎన్నాళ్ళు కలిసుంటారు కుదరకపోతే. ప్రతిరోజూ కొట్లాడుతూ, దంపులాడుతూ, ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, దుర్భాషలాడుకుంటూ, దూషించుకుంటూ, అదీ ఒక సంసారమేనా అలాంటి సంసారం? అదీ ఒక సమైక్యతేనా అలాంటి సమైక్యత?

జరిగిందేదో ఇరువురి మంచికే జరిగింది. అప్పుడెప్పుడో కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారన్నట్లు, "సమిష్టి కుటుంబాలు విడిపోవడం లేదా, అలాగే సమిష్టి రాష్ట్రాలూ విడిపోతే తప్పేమిటి? అన్నదమ్ములు విడిపోదామని ఎలుగెత్తుతూ ఉంటే మధ్య ఈ బ్రోకర్ల, జోకర్ల గొడవేమిటి? యని. ఋషిలాంటి వాడు కదా విశ్వనాథ. అందుకే కలహిస్తూ కలిసుండే కంటే కరచాలనం చేస్తూ విడిపోవడమే మంచిదన్నాడు. "తెలంగాణ కల్చరల్ ఫోరమ్" ప్రచురించిన 'తెలంగాణ అస్తిత్వ పోరాటం', అను పుస్తకంలో ఇది ఉంది. కొని చదవండి. (పే. 273). ఇదే పుస్తకంలో జవహర్ లాల్ నెహ్రూ గారు అన్న మాటలు కూడా ఉన్నాయి. మరొకసారి చదవండి. విశ్వనాథ సాహిత్య పీఠంలో ఈ పుస్తకం దొరుకుతుంది. తెలంగాణా కల్చరల్ ఫోరమ్ కూడా అక్కడే ఉంది.

### తెలంగాణా సాపాటకు చెందిన చిన్నపాటి మూట

హైదరాబాదీ బిర్యానీ, కిచిడీ, హలీమ్, దాల్చ, నహరీ కుల్చా, పాయా, సర్ కా గోష్, గుర్దా కపూరా, భేజేకా సాలన్, జబాన్ కా సాలన్, ఖూన్ ఔర్ పేగుల సాలన్, కబాబ్ / గోష్ కా సాలన్, బగారా బైగన్, మిర్చీకా సాలన్ వగైరా వగైరా. తెలంగాణా సకినాలు, చెగోడీలు, అనప గుడాలు, పునుకులు, వద్యాలు, మక్క గారెలు, పెసరి గారెలు, బోలప్పలు, సర్వే పిండి, కర్జెలు, పోపన్నం, గట్క, అంబలి, కుడుములు, రాగి జొన్న రొట్టె, మిర్చి, మురుకులు, పేనాలు, అటుకులు, అరిసెలు, మక్కట్లు, ప్యాలాల ముద్దలు, వరుగుల కూరలు, సిరా పూరీ, పచ్చి పులుసు, చారు, పప్పు చారు, గారెల పులుసు, గంగవాయిలి కూర, పాలకూర, చేపల పులుసు, తలకాయ పులుసు, పేగుల కూర, నల్ల, గోలిచ్చిన మాంసం, ఎండిన మాంసం, అడివి పంది మాంసం, పిట్టల కూర, ఎండిన రొయ్యలు, గంగ రొయ్యలు, తీరుతీరుల తొక్కులు (పచ్చళ్లు), పరవాన్నం, వగైరా వగైరా.

**– డా॥ వెల్చాల కొండల రావు**
పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమీ
వ్యవస్థాపక కన్వీనర్,
తెలంగాణ ఎడ్యుకేషనల్ & కల్చరల్ ఫోరమ్

# విశ్వవిద్యాలయాల గమ్యం ఎటు?



**విద్య అనేది ఒకరి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని రూపొందిస్తుంది. విజయాన్ని నిర్వచిస్తుంది. కుటుంబం నుంచి పని బాధ్యతల వరకు వివిధ కారణాల వలన ఉన్నత, నాణ్యమైన విద్యను కోల్పోయిన వారు భారతదేశంలో చాలా మంది ఉన్నారు. నేడు తరగతి గదులను పూర్తిగా విప్లవాత్మకంగా మార్చడానికి సాంకేతికత అందుబాటులో ఉంది. అది అసైన్‌మెంట్, ప్రాజెక్టులను సమర్పించినా లేదా తరగతి బోధనను మరింత ఇంటరాక్టివ్ గా చేసేవిగా ఉంటాయి. టెక్నాలజీ ప్రపంచీకరణ పరిధిని పెంచాయి.**

విశ్వవిద్యాలయాలు కేవలం పాఠ్యాంశాలు బోధించే సంస్థలు కావని, వినూత్న ఆలోచనలకు, సృజనాత్మక పరిశోధనలకు కేంద్రబింధువులుగా ఉంటూ సమాజానికి ఒక దిక్సూచిగా పని చేసినప్పుడే ఈ సమాజం ఉన్నతికి అవి దోహదపడాలని అనేక విద్యా కమీషన్లు విశదీకరించడం జరిగింది. దేశ స్వాతంత్ర్యం తర్వాత నియమించబడిన కోఠారి కమీషన్, అప్పటి యూజిసి ఛైర్మెన్‌గా ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధక్రిష్ణన్ లాంటి వారు ఎంతో అనుభవ పూర్వకంగా ఉన్నత విద్య దేశ భవిష్యత్ అవసరాలకు ఇతోధికంగా ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నదని ఎప్పుడో 70 సంవత్సరాల క్రితమే చెప్పారు. ప్రస్తుతం ప్రపంచాన్ని కరోనా పట్టి పీడించడం వలన విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడినా ఆఫ్‌లైన్ ద్వారానో, ఆన్‌లైన్ ద్వారానో కొనసాగించే అవకాశం ఉంది. కానీ విద్యా నాణ్యత పెంపుదలనే కీలకం. క్యూఎస్ వరల్డ్ (టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్) యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ప్రకారం ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకులలో ఇండియన్ యూనివర్సిటీ ర్యాంక్స్ మరీ దయనీయమైన పరిస్థితికి దిగజారింది. ఇది చాలా బాధకరమైన విషయం. ఇండియన్ యూనివర్సిటీలు ప్రపంచ యూనివర్సిటీలతో పోటీ పడాలంటే నాణ్యతలో ముఖ్యమైన టీచింగ్, రీసెర్చ్, నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్, ఇంటర్నేషనల్ అవుట్‌పుట్‌ను పెంపొందించు కోవాల్సి ఉన్నది. అప్పుడే ప్రపంచంలో టాప్ 200 యూనివర్సిటీలు సరసన కొన్ని ఇండియన్ యూనివర్సిటీలైనా ఉండగలుగుతాయి. మారుతున్న కాలానికి తగ్గట్లు మన విద్యావిధానం, విశ్వవిద్యాలయ నాయకత్వ అప్రోచ్ మారాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయాలు కేవలం పాఠ్యాంశాలు బోధించే సంస్థలు కావాలని, వినూత్న ఆలోచనలకు కేంద్ర బింధువులుగా మారాల్సిన అవసరం ఉంది. దేశంలోని విశ్వవిద్యాలయంతో పాటు ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎస్ఎటిఎస్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్స్, స్టాండ్ అలోన్ సెంటర్స్ వంటి స్వయం ప్రతిపత్తి సంస్థలు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రపంచ ప్రమాణాలతో సరి తూగేటట్లు పరిశోధనలు జరగటం లేదు. రాష్ట్రాల విశ్వవిద్యాలయాల సంగతైతే చెప్పనక్కర్లేదు. తెలంగాణలో ఉన్న యూని వర్సిటీలు చాలా మరాల్సి ఉంది. యూనివర్సిటీలకు పరిశోధనలే అత్యంత ప్రధానం. పరిశోధనలే విద్యార్థులలో సృజనాత్మకతను పెంచుతూ సంస్థ ప్రతిష్టను కాపాడు తాయి. అయితే ప్రభుత్వాల గ్రాంట్లతో పాటు అవసరమైన వసతులు, విభాగాలను ఏర్పాటు చేసుకోవడంలో నిధులు సమకూర్చు కోవడంలో విశ్వవిద్యాలయాలచే ప్రధాన పాత్ర వహించాలి. దీనికి సరైన నాయకత్వం వహించగల వైస్ ఛాన్సర్స్ అవసరం ఉంటుంది. ఈ రోజుల్లో దేశంలోని చాలా రాష్ట్రాల్లో కులాలు, మతాల కోటాలలో వీసీలను నియమిస్తున్నారు. దీంతో యూని వర్సిటీలకు సరైన అడ్మినిస్ట్రేషన్ ఉండకపోవడం వల్ల ఆయా యూనివర్సిటీల ర్యాంకులు పడిపోతున్నాయి. యూనివర్సిటీల క్యాంపస్‌లో విజ్ఞానం, పరిశోధన, విద్యాభివృద్ధికి సంబంధం లేని అంశాలపై వేదికలు ఏర్పడుతున్నాయి. చివరకు రాజకీయాలకు శిక్షణా కేంద్రాలుగా వృద్ధిచెందుతున్నాయి. విదేశాల్లో అత్యంత నైపుణ్యం కనబరిచే విద్యాసంస్థలన్నీ ప్రభుత్వంతో పాటు పారిశ్రామిక రంగం నుంచి విరివిగా

నిధులు సమకూర్చుకుంటున్నాయి. ఫలితంగానే పరిశోధనల్లో ప్రపంచ స్థాయి ఫలితాలు సాధిస్తున్నాయి. దేశంలోని 903 విశ్వవిద్యాలయాల్లో కాని 49000 పైగా ఉన్న కాలేజీల్లో విద్యను అభ్యసించేందుకు ఎక్కువగా విదేశీ విద్యార్థులను ఆకర్శించలేకపోవడానికి కారణం నాణ్యత లోపమే అని చెప్ప వచ్చు. ఈ లోపాలను సవరించే యత్నాలు చేయాల్సిన అవసరం ఉంది. ఇటీవల కేంద్రం ప్రకటించిన నూతన విద్యావిధానం ఈ సమస్యను తీర్చే అవకాశం ఉంది. వారం, పది రోజుల్లో రాష్ట్రంలో విశ్వవిద్యాలయ వైస్‌ఛైర్మెన్ల (వీసీల) నియామాకాలు జరగబోతున్నాయని వినికిడి. ఈ సందర్భంగా కొన్ని సూచనలు... ఏ ఉన్నత పదవీకైనా మూడు అర్హతలు అవసరం. వీసీ లాంటి పదవికి అవి మరీ అత్యవసరం. ఒకటి టెక్నికల్ ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్. అంటే ఆ రంగానికి చెందిన సాంకేతిక, సారస్వత అర్హత. రెండవది అనుభవం. మూడవది సోషల్ ఇమేజ్. అంటే సంఘంలో పలుకుబడి. ప్రతిష్ట, నీతి నిజాయితీ. నిష్పక్షపాతానికి చెందిన మంచి పేరు. ఈ మూడు ఏ ఉన్నత పదవికైనా అవసరమే. కానీ ఒక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్ష పదవికి మరీ అవసరం. నేటి వీసీలకు ఎండోమెంట్స్ ద్వారా, సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సుల ద్వారా వనరులు రాబట్టు కోవడం కూడా ఒక అత్యంత అవసరమైన అర్హతగా భావించాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఎక్కువ భాగం ఆర్థిక అవసరాలను ఆ విధంగానే తీర్చుకుంటారు. ప్రభుత్వ నిధుల పైన పూర్తిగా ఆధారపడరు. విశ్వవిద్యాలయాలకు తగినన్ని వనరులు ప్రభుత్వం సమకూర్చేది. వీసీలు వనరుల కోసం సెక్రటేరియట్ చుట్టూ తిరగవలసిన అవసరం ఉండేది కాదు. ఇప్పుడు ఆ అవసరం చాలా పెరిగిపోయింది. వీసీలు ప్రభుత్వం చుట్టూ తిరిగి ఆదాయం పెంచుకోవటవే ప్రధానమైన పనిగా మారుతోంది. రెండవది విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండేలా చూడటం. అలాగే స్టాఫ్‌లో క్రమశిక్షణ కూడా ఇరువర్గాలకు శక్తివంతమైన యూనియన్ నేపథ్యం ఉంటుంది. కనుక విద్యాభివృద్ధి, పరిశోధనాభివృద్ధి వంటి అసలు పనుల కన్నా ఈ పనులు ఎక్కువైపోతున్నాయి. వీసీ విశ్వవిద్యాలయానికి ఒక నాయకుడు కావడానికి బదులు ఒక మేనేజర్ లాంటి వాడైపోతున్నాడు. విద్యా సంబంధమైన, మేధో సంబంధమైన పనులు కొరవడు తున్నాయి. ఫలితంగా విశ్వవిద్యాలయాలు వాటి ప్రతిష్ట కోల్పోతున్నాయి. పాశ్చాత్య విశ్వవిద్యాలయాల్లో చాలా చోట్ల అకాడమిక్ విభాగానికి ఒక వీసీ ఉంటాడు. పరిపాలనా విభాగానికి ఒక అధ్యక్షుడు ఉంటాడు. వీసీ విద్యా సంబంధమైన విషయాలను మాత్రమే చూసు కుంటాడు. మన దగ్గర కూడా రిజిస్ట్రార్ విశ్వవిద్యాలయాల నిర్వహణ అంశాలను చూసుకోవచ్చు. వీసీని అటువంటి పనుల నుండి విముక్తున్ని చేయవచ్చు. వీసీ మీద పరిపాలనా పరమైన ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యాక్ట్‌లో రెక్టార్ నియమించాలనే నిబంధన ఉన్నా రాష్ట్రంలో ఏ వీసీ నియమించుకోవడం లేదు. తనకు ఇంకొక చెక్ అని అనుకుంటున్నారు. మన దేశంలో కూడా సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొవైస్ ఛాన్సర్ పోస్టు విధిగా నియమిం చడం జరుగుతుంది. వీసీ నియమకాలు ఎంత పటిష్టంగా ఉండాలో,ఇసీల నియ మాకాలు కూడా అలాగే పకడ్బందీగా ఉండాలి. మంచి ఇసీలు ఉంటే వీసీలకు ఎంతగానో తోడ్పడతారు. వీసీలపై భారం కూడా ఎంతో తగ్గించ గలుగుతారు. వీసీ లను నియమించబోతున్న ఈ తరుణంలో ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించాలి. వీసీల పదవీకాల పరి మితి కూడా అయిదేళ్ళకు పెంచాలి. అప్పుడు రెండవ టర్మ్ కావాలనే పైరవీకి కూడా ఆస్కారముండదు. ఒకప్పుడు ఈ పద్ధతే ఉండేది. ఇతర స్వదేశీ, విదేశీ విశ్వవిద్యాలయాల్లో అవలంభిస్తున్న పద్ధతులనే మనం కూడా అవలంభించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన విద్యా విధానం నూతన భావితరానికి పునాది వేస్తుందని దృఢవిశ్వాసం వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్రం కూడా ఆ ఒరవడిలో తన ఆధీనంలో ఉన్న యూనివర్సిటీలను దృఢ పరుచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. లేకపోయినచో పబ్లిక్ యూనివర్సిటీల మనుగడ ప్రశ్నార్థంగానే మారుతుందని చెప్పవచ్చు.

**– డా॥ వి.జగదీశ్వర్ రావు**
ప్రొఫెసర్, ఓయు

## ప్రస్తుత కరోనా సంక్షోభ సమయంలో...

# తల్లిదండ్రులు పిల్లల్లో ఏఏ నైపుణ్యాలు పెంచాలి?

- డా|| దేశినేని వెంకటేశ్వర్ రావు
ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్, రచయిత

21వ శతాబ్దంలో మనం చాలా తరచుగా వింటున్న మాట 'తల్లిదండ్రులు పిల్లల్లో నైపుణ్యాలను పెంచాలని' ఆ మాటకొస్తే మనకు మరో మాట కూడా చాలా తరచుగా వినిపిస్తుంది. అదేమిటంటే పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు నేర్పించాల్సింది సమాచారం కాదు, ఆలోచన విధానమని. ప్రస్తుత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన విమర్శ ఏమిటంటే విద్యాలయాలు పిల్లలను బట్టి పట్టే యంత్రాలుగా మార్చి వేస్తున్నాయని. ఇందులో నిజానిజాల గురించి చర్చించటం ఈ వ్యాసం ఉద్దేశం కాదు గాని, మరి మనం నైపుణ్యాలను పిల్లలకు నేర్పించాలనుకుంటే అసలు ఏ నైపుణ్యాలను గుర్తించాలనేది ఎలా నేర్పాలనేది ప్రధానం. ఈ అంశం పై మానసిక శాస్త్రవేత్తలు సూచిస్తున్న కొన్ని విషయాలు "వెలమ వైజయంతి" పాఠకులు, ప్రత్యేకించి విద్యార్థులు, తల్లి దండ్రుల కోసం ప్రత్యేకంగా....

విద్యార్థులు ఏ నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి? తల్లిదండ్రులు ఏ ఏ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలనే ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను పరిగణనలోకి తీసుకోవడం ఉత్తమం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పిల్లలకు నేర్పించాల్సిన నైపుణ్యాలు ఇలా ఉండాలి. 1. ఆలోచన నైపుణ్యాలు 2. సాంఘిక నైపుణ్యాలు 3. భావోద్వేగ నైపుణ్యాలు. ఆలోచనా నైపుణ్యాలనేవి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, నిర్ణయాలు తీసుకోవటం, సమస్య పరిష్కారం అనే అంశాలతో కూడి ఉంటాయి. సాంఘిక నైపుణ్యాలు అనేవి పరస్పర మానవ సంబంధాలు మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్‌ను కలిగి ఉంటాయి. భావోద్వేగ నైపుణ్యాలు అనేవి భావోద్వేగ నియంత్రణ, ఒత్తిడిని ఎదుర్కోవటం, సహానుభూతి మరియు ఆత్మ అవగాహనను కలిగి ఉంటాయి.

నిత్య జీవితంలో మనం ఏ రంగాన్ని తీసుకున్నా ఈ నైపుణ్యాలు ఎవరిలో బలంగా ఉంటాయో వారు అత్యున్నతమైన విజయాలను సాధించటాన్ని మనం గమనించవచ్చు. అందుకే వీటికంతటి ప్రాధాన్యత ఉంటుంది. మనం గుర్తించాల్సిన ముఖ్యమైన అంశం ఏమిటంటే ఇవేవీ కూడా అవలీలగా వచ్చేవి కావు. ఉదాహరణకు ఆలోచనా నైపుణ్యాల విషయానికి వస్తే అవన్నీ సరైన సమాచారంపై ఆధారపడి ఉంటాయనే విషయాన్నీ మనం మరువరాదు. అంటే విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, నిర్ణయాలు తీసుకోవటం, సమస్య పరిష్కారం అనేవి ఏది సమర్థవంతంగా పని చేయాలన్నా అందుకు అవసరమైన, లోతయిన సమాచారం తప్పనిసరి. ఏ అంశంపై మనకు సమగ్రమైన సమాచారం ఉంటుందో ఆ అంశంపై మనం బాగా ఆలోచించగలుగుతాము. అన్ని కోణాల నుండి ఒక సమస్యను పరిశీలించి నిర్ణయాలు తీసుకోగలుగుతాం. సమాచార లోపం ఉన్నప్పుడు ఈ ఇది సాధ్యం కాదు. అంటే ఒక విషయాన్ని మనం విమర్శనాత్మకంగా పరిశీలించాలన్నా, సృజనాత్మకంగా ఆలోచించాలన్నా మనం మొదట దృష్టి పెట్టాల్సింది సరైన జ్ఞాన సముపార్జన మీద. అందుచే పిల్లలు రకరకాల అంశాల పట్ల లోతున సమాచారాన్ని, జ్ఞానాన్ని పొందేలా తల్లి దండ్రులు శ్రద్ధ తీసుకోవాలి. అవి అకాడమిక్ విషయాలైన, నిత్య జీవిత విషయాలైనా అన్నిటికి ఇదే సూత్రం వర్తిస్తుంది. అంటే పిల్లలు అటు అకాడమిక్ విజయం సాధించాలన్నా ఇటు నిజ జీవితంలో విజయం సాధించాలన్నా జ్ఞానమే ప్రధానం. అందుకే 'జ్ఞానమే శక్తి' అని మన పూర్వీకులన్నారు.

ఇక సాంఘిక నైపుణ్యాలు అనేవి నిత్యజీవితంలో ఆనందంగా, ప్రశాంతంగా మనిషి జీవించటానికి ఎంతో అవసరం. పరస్పర మానవ సంబంధాలు మరియు సమర్థ వంతమైన కమ్యూనికేషన్ జీవితంలో మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి మంచి భరోసాను ఇవ్వటమే గాక పనిచేసే రంగంలో తన శక్తి సామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకునేలా చేస్తుంది. మనిషి తనకు ఇబ్బంది కలగకుండా ఇతరులకు ఇబ్బంది కలగ కుండా దైనందిన జీవితాన్ని గడపాలంటే సరైన మాట మరియు ప్రవర్తన అవసరం. ఇవన్నీ పిల్లలు పెద్దవారిని చూసి నేర్చుకుంటారు.

సైకాలజి పరిశోధనల ప్రకారం పిల్లలు అనుకరణ ద్వారా అనేక విషయాలు నేర్చుకుంటారు. అందులో అతి ముఖ్యమైనవి మానవ సంబంధాలు మరియు కమ్యూనికేషన్. అలాగే భావోద్వేగ నైపుణ్యాలు అయిన భావోద్వేగ నియంత్రణ, ఒత్తిడిని ఎదుర్కోవటం, సహానుభూతి కూడా ఇతరులను చూసి చాలా వరకు నేర్చుకోవటం జరుగుతుంది. చిన్న వయసులో సరైన రోల్ మోడల్ దొరకని పిల్లలు రకరకాల మానసిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో 'మొక్కై వంగనిది మానై వంగునా" అనే సూత్రాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. కొన్ని నైపుణ్యాలు చిన్న వయసులో సరిగ్గా ఏర్పడకపోతే పెరిగి పెద్దయ్యాక వాటిని నేర్పటం కొంత కష్టం కావచ్చు. అందుచే తల్లి దండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలలో ఇలాంటి నైపుణ్యాలు క్రమక్రమంగా ఏర్పడేలా చూడాలి. ప్రస్తుత కరోనా సంక్షోభం మరి కొంతకాలం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పిల్లలు చాలా వరకు ఇంటికే పరిమితమై చదువును కొనసాగించాల్సిన పరిస్థితులు ఏర్పడిన ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు ఇంటి లోని ఇతర పెద్దలు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపే అవకాశం లభించిన ప్రస్తుత సమయంలో పిల్లలకు తల్లిదండ్రులు రకరకాల జీవిత పాఠాలు నేర్పటానికి, రకరకాల విషయాల్లో మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి ఇదే అనువైన సమయంగా గుర్తించాలి. అవసరమయితే సైకాలజిస్ట్‌లచే ఆన్‌లైన్‌లో ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పించవచ్చు.



## జాతీయ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన...

# శ్రీ అరిశెనపల్లి జగన్మోహన్ రావు

## తెలంగాణ నుంచి సారథ్యం...ఇదే మొదటి సారి

**ఒలంపిక్‌లో దేశ క్రీడాకారులు రాణించాలన్నదే తన లక్ష్యం అంటే తెలుగు రాష్ట్రాల్లో హ్యాండ్ బాల్ అభివృద్ధికి కృషి చేస్తానని జాతీయ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (హెచ్ఎఐ) ప్రెసిడెంట్ అరిశెనపల్లి జగన్మోహన్ రావు అన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్ తరహాలోనే హ్యాండ్‌బాల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తానని చెప్పారు. ఒలంపిక్ స్థాయిలో మన క్రీడాకారులను తయారు చేయడమే తన లక్ష్యమని, నేషనల్ క్యాంపులు, అకాడమిలు నెలకొల్పి హ్యాండ్‌బాల్‌కు పాపులారిటీని చేస్తానని పేర్కొన్నారు. ఆటే.. శ్వాసగా హ్యాండ్ బాల్ లో రాణించి ఆదర్శంగా నిలిచి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. జాతీయ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్‌గా జగన్మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓ క్రీడా సంఘానికి జాతీయ స్థాయిలో అధ్యక్షుడిగా తెలంగాణ నుంచి సారథ్యం వహించడం ఇదే తొలిసారి.. 2017లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్, 2019లో జాతీయ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. మూడున్నర సంవత్సరాల వ్యవధిలో, అందులో అతి చిన్న వయస్సులో హెచ్ఎఐకి అధ్యక్ష బాధ్యతల స్థాయికి చేరిన వ్యక్తిగా అరుదైన ఘనతను సాధించారు. క్రికెట్ , బ్యాడ్మింటన్ తరహాలో హ్యాండ్ బాల్ కు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తానని ఈ సందర్భంగా జగన్మోహన్ రావు అన్నారు. డిసెంబరులో రాజస్థాన్ జైపూర్ వేదికగా ప్రీమియర్ హ్యాండ్ బాల్ లీగ్ నిర్వహిస్తున్నామని, హ్యాండ్ బాల్ పై తెలుగు రాష్ట్రాల్లోని యువ క్రీడాకారుల్లో ఆసక్తిని పెంచి ప్రత్యేక శిక్షణల ద్వారా రాబోయే రోజుల్లో హ్యాండ్ బాల్ ను ఒలంపిక్ లెవల్ లో తీసుకువెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. హ్యాండ్ బాల్ జాతీయ ఫెడరేషన్ 1976లో హైదరాబాద్ లో ఉండేదని, వివిధ కారణాలతో ఢిల్లీకి మారడం జరిగిందని వివరించారు. మళ్లీ హైదరాబాద్ కి తీసుకువస్తానని చెప్పారు.**

**హెచ్ఎస్ఎ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడంపై ఎలా ఫీలవుతున్నారు?**

29 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాలలో పరిధి గల ఫెడరేషన్ కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందదాయకం. ఇది రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియా క్రీడాకారుల అదృష్టంగా భావిస్తున్నాం. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో బాధ్యతను నిర్వర్తిస్తా. అన్ని రాష్ట్రాలను సమన్వయం చేస్తాను. మౌలిక సదుపాయాలు పెంచుతా. ఇండోర్ స్టేడియాలను ఏర్పాటుకు కృషి చేస్తా. టాలెంట్ సెర్చ్‌ల ద్వారా ప్రతిభ గల క్రీడాకారుల గుర్తించి శిక్షణ అందిస్తా. ఒలంపిక్ లో మోడల్ సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

**హ్యాండ్ బాల్ లో మీ జర్నీ ఎలా మొదలైంది?**

చిన్నప్పటి నుంచి స్పోర్ట్స్ అంటే ఆసక్తి.. స్కూల్ దశలోనే గేమ్స్‌లో ప్రతిభకనబరిచే వాడిని. ఆ ఆసక్తితోనే వివిధ క్రీడా అసోసియేషన్‌లో పనిచేశాను. తెలంగాణ టీ 20 క్రికెట్ లీగ్‌లో, ముంబాయి క్రికెట్ లీగల్ హైదరాబాద్ ఆసియా హ్యాండ్‌బాల్ టోర్నీలలో ఒక టీంను ఓనర్‌గా ఉన్నాను. ఆ తర్వాత వాలీబాల్, క్రికెట్, హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో రాష్ట్ర, నేషనల్ స్థాయిలో నిర్వహించాను. దేశంలోనే మొదటిసారిగా హ్యాండ్‌బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌ను ఈ ఏడాది హైదరాబాద్‌లో నిర్వహించాను. టీ స్పోర్ట్స్ హబ్ క్రీడా సంస్థను స్థాపించి ప్రతిభ గల క్రీడాకారులకు స్కాలర్ షిప్ ఇచ్చాను. బాక్సింగ్ క్రీడాకారిణి నికిసా జరీన్‌కు లక్ష రూపాయలు, నేషనల్ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉచిత విద్యను అందించాను. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ ప్రీమియర్ లీగ్ జరిపించడానికి హక్కులు సాధించాను. హెచ్‌సీఏ అనుబంధంతో వచ్చే సంవత్సరం నుంచి పది టీంలతో లీగ్ నిర్వహించనున్నాం. 2017లో తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యాను. 2019లో

ఫెడరేషన్‌కు వైస్ ప్రెసిడెంట్ అయ్యాను. హ్యాండ్‌బాల్ పట్ల నాకు ఉన్న మక్కువకు గుర్తించిన 29 రాష్ట్రాల ప్రెసిడెంట్, సెక్రటరీలు హెచ్ఎస్ఏ జాతీయ అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**తెలంగాణ క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎలా ఉంది?**

దేశంలో తెలంగాణను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రయత్నం సీరియస్ గా జరుగుతున్నది. స్పోర్ట్స్ హబ్ గా హైదరాబాద్ చేయాలని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్ సంకల్పం. ఆ దిశగా కార్యాచరణ జరుగుతుంది. తెలంగాణలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నట్లుగానే క్రీడా రంగం వృద్ధి సాధిస్తున్నది. హైదరాబాద్ బ్యాడ్మింటన్ హబ్ గా మారిందని, బాడ్మింటన్ లాగే ఇతర స్పోర్ట్స్ లోనూ రాణించే విధంగా 150 ఎకరాల్లో స్పోర్స్ సిటీగా ప్రకటించారు. స్పోర్ట్స్ పాలసీని కూడా తీసుకువస్తున్నారు.. రాష్ట్రంలో క్రీడా రంగానికి మంచి భవిష్యత్తు ఉంది. ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో స్పోర్స్ ప్రమోటర్స్, స్పాన్సర్ ఉండడం క్రీడా రంగం మరింత అభివృద్ధికి దోహదపడుతుంది. సీఎస్ఆర్ ఫండ్ కింద స్పోర్ట్స్ కు 20శాతం కేటాయించే విధంగా కృషితోపాటు హైదరాబాద్ ను హ్యాండ్ బాల్ హబ్ ను తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియం నిర్మించాలని ప్రభుత్వానికి కోరతాం.. మల్టీపుల్ గ్రౌండ్స్ కాకుండా ఇండివిజల్ గ్రౌండ్స్ ఉండే అద్భుత ఫలితాలు వస్తాయి. కాబట్టి హైదరాబాద్ వేదికగా జాతీయ శిక్షణ శిబిరాలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**హ్యాండ్ బాల్ లో శిక్షణకు ఎలాంటి ప్రణాళికలు రూపొందిస్తున్నారు?**

ప్రతి స్కూల్ వారీగా టాలెంట్ సెర్చ్ నిర్వహించి, 10-15 సంవత్సరాల లోపు పిల్లలను ఎంపిక చేసి రోజూ శిక్షణ ఇస్తారు. హైదరాబాద్ కేంద్రంగా 40 రోజుల పాటు ఇండోర్ లో హ్యాండ్‌బాల్‌పై శిక్షణ ఇస్తారు. ఒలంపిక్‌లో దేశంలో క్రీడాకారుల రాణించాలన్నదే తన లక్ష్యం అంటారు.

**ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ గురించి తన మాటల్లో**

ఐపీఎల్ తరహాలో హ్యాండ్‌బాల్ లీగ్ ను జనవరిలోనే ప్లాన్ చేశాం... యాక్షన్ చేశాం.. ఆరు టీమ్ లు కూడా వచ్చాయి.. ఇందులో తెలంగాణ టైగర ను కొనుగోలు చేశాం.. మార్చిలో రాజస్థాన్ లోని జైపూర్ వేదికగా ప్రీమియర్ హ్యాండ్ బాల్ లీగ్ నిర్వహించాల్సి ఉండేది. కానీ కోవిడ్-19 కారణంగా లీగ్ నిలిపివేసాం. ఈ లీగ్ ను ఈ డిసెంబర్ 25 నుంచి జనవరి 10 వరకు జైపూర్ లో ఫ్లడ్ లైట్ లో టఫ్ పై ఈ హ్యాండ్ బాల్ పోటీలను జరుపుతున్నాం... తెలుగు రాష్ట్రాల నుంచి కూడా క్రీడాకారులు ఉన్నారు..సోనీ టీవీ ప్రత్యక్ష ప్రసారం చేస్తారు...కబడ్డీ లీగ్ తరహా హ్యాండ్ బాల్ లీగ్ ను ఒకసారి చూస్తే ప్రభావితం అవుతరు. త్వరలోనే హ్యాండ్ బాల్ క్రీడను మంచి ఆదరణ వస్తదని భావిస్తున్న

**పిల్లలను ప్రోత్సహించే తల్లిదండ్రులకు వారిచే సలహా ఏంటంటే...**


పిల్లలకు చదువు ముఖ్యం. ఐతే చదువుతో పాటు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒలంపిక్ లోని 32 రకాల క్రీడలు ఉన్నాయి. ఇందులో పిల్లల ఆసక్తిని బట్టి క్రీడను ఎంపిక చేసుకోవాలి. ఒలంపిక్స్ వరకు వెళ్లలేకపోయిన స్పోర్ట్స్‌లో అపారమైన ఉద్యోగవకాశాలు వస్తాయి. రెండు శాతం చొప్పున స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయి. అన్నింటి కంటే ముఖ్యంగా సాఫ్ట్ వేర్ తరహాలో రాబోయే 5-10 సంవత్సరాలలలో స్పోర్ట్స్ రంగం అద్భుతమైన ప్రగతి సాధిస్తుంది. అంతేకాకుండా స్పోర్ట్స్ లో కొత్త ఉద్యోగవకాశాలు ఎక్కువగా ఉంది. స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ లీగ్ మేనేజ్‌మెంట్, డాటా అనలాజిస్ట్ చాలా అవకాశాలు ఉన్నాయి.

– పూస్కూరు శ్రీకాంత్ రావు



# మన చరిత్రకు అమెరికాలో ఆవిష్కరణ






డా॥ సుధాకర్ రావుగారు రచించిన "హిస్టరీ ఆఫ్ తెలుగు కింగ్ డమ్స్ రాచకొండ & దేవరకొండ" గ్రంథం అమెరికాలోని అట్లాంటాలో నవంబర్ 7న స్థానిక వెలమ సంఘమైన ''అట్లాంటా ఆత్మీయులు' ఆధ్వర్యంలో ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమానికి డా॥ సుధాకర్ రావు గారు ముఖ్య అతిథిగా రావాల్సి ఉండగా, అని వార్య కారణాల చేత రాలేకపోయారు. అయితే ఇండియా నుంచి విచ్చేసిన శ్రీ దివాకర్ రావు అగ్రాడిగారు ఈ సమావేశంలో అతిథిగా పాల్గొనడం జరిగింది.

అనంతరం శ్రీ దివాకర్ రావు గారు ఈ గ్రంథాన్ని గ్రంథ రచయితను గురించి సభ్యులకు వివరిస్తూ డా॥ సుధాకర్ రావు గారు అమెరికాలో బిజీ డాక్టర్‌గా ఉన్నా ప్రపంచ చరిత్రను చదివేవారు. అందులో భారతదేశ చరిత్రను అధ్యయనం చేస్తున్న తరుణంలో తన జాతి (కుల) చరిత్ర కూడా ఉందని తెలుసుకొని దానిని వెలుగులోకి తీసుకురావాలన్న ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ కోటగిరి బుచ్చినాయన గారి దగ్గర ఓ చరిత్ర ఉందని తెలుసుకొని 1990లో వారిని కలిసి చర్చించి వారు రాసిన "పద్మనాయక చరిత్ర" ముద్రింప జేయుటకు పూనుకొని 1994లో దానిని ముద్రింపజేసి 'పద్మనాయక వైజయంతి' గా మొట్టమొదటి విడుదల చేయడం జరిగింది. ఆ తర్వాత గత సంవత్సరం అదే గ్రంథాన్ని కొన్ని సవరణలు చేసి పునర్ముద్రణతో ఆవిష్కరింపజేసి ఇక్కడి ప్రవాసుల ప్రశంసలందుకొని తిరిగి అమెరికా వెళ్ళినప్పుడు వారి సతీమణి డా॥ ప్రభావతి గారి సలహా మేరకు ఇంగ్లీషులో వ్రాయడం తప్పనిసరి అనిపించిందట. ఎందుకంటే మన పూర్వీకుల నుండి వస్తున్న వారసత్వ సంపదను కాపాడుకోవడానికి ఇలాంటి చరిత్రక గ్రంథాలు ఉపయోగపడతాయని డా॥ సుధాకర్ రావు గారు అన్నప్పుడు, రాబోవు తరాల వారు అంతా దేశ విదేశాల్లో ఇంగ్లీషు మీడియంలో చదువుచున్నందున వారికి అర్థం కావాలంటే ఈ గ్రంథం ఇంగ్లీషులో వస్తే బాగుంటుందన్న ఆవిడ అభిప్రాయానన్ననుసరించి ఈ గ్రంథం వ్రాయబడిందని అన్నారు. దీనితో పాటు పద్మనాయక వైజయంతి (తెలుగు) గ్రంథాన్ని కూడా పరిచయం చేయడం జరిగింది.

గత ముప్పది సంవత్సరాల నుండి ఈ చరిత్రను అధ్యాయనం చేస్తున్న ఈ డాక్టర్ గారు రచయితగా మొట్టమొదటి కోటగిరి వెంకట నరసింహ సత్యనారాయణ రావు (బుచ్చినాయన) గారి పద్మ నాయక చరిత్రతో పాటు మరికొన్ని గ్రంథాలను అధ్యయనం చేయడమే కాకుండా పద్మనాయకులు పాలించిన ప్రాంతాల్లోని కోటలు, దుర్గాలు, సంస్థనాలు, శాసనాలను ప్రత్యక్షంగా దర్శించి పూర్తిగా సరైన ఆధారాలతో ఈ గ్రంథాన్ని తీర్చిదిద్దడానికి రచయిత ఎంతో కృషి చేశారన్నారు.

అయితే ఈ గ్రంథం పేరులో 'వెలమ గాని లేదా పద్మనాయక' గాని రాలేదన్న ప్రస్తావన వచ్చినప్పుడు... గతంలో ఆ విధంగా వచ్చిన గ్రంథాలు ఒక క్యాస్టు సంబంధించినవిగా ఇతరులు చదివేందుకు ఆసక్తి చూపకపోవడం ఒక కారణమైతే, భారత చరిత్రలో పద్మనాయక రాజులు రాచకొండ, దేవరకొండలను రాజ్యాలుగా





నిర్మించుకొని అక్కడి నుండే దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన ఘనత ఉండడమే కాకుండా భారతదేశ చరిత్రలో ఒక భాగంగా బి.ఏ లేదా ఎం.ఏ లోనో పాఠ్యాంశంగా తీసుకొనే అవకాశం కూడా ఉండాలన్న ఉద్దేశంతో రచయిత ఈ టైటిల్ నిర్ణయించినట్టు చెప్పారు.


ఏ జాతి వికాసానికైనా దాని మూలాలు తెలిసి ఉంటేనే తరతరాలు తమ పూర్వీకుల నుండి వస్తున్న వార సత్వ సంపదను, వంశ, గోత్రాల ఉనికిని కొనియాడుచూ నాటి సంస్కృతి సంప్రదాయాలతో పాటు సాహిత్య కళాపోషణ భావితరాలకు అందించగలరని అందు కొరకు ఈ గ్రంథం ప్రతి పద్మనాయక వెలమ కుటుంబంలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని విశదీకరించారు. ఆ తర్వాత సంఘ సభ్యులు శ్రీ దివాకర్ రావు అర్రాడి గారిని ఆత్మీయంగా సత్కరించారు.

ఇందులో శ్రీ కిషన్ తాళ్ళపల్లి, శ్రీ రాహుల్ చిక్యాల, శ్రీ వెంకట్ వీరనేని, శ్రీ శ్రీజన్ జోగినిపల్లి, శ్రీ అనూప్ నీలగిరి, శ్రీ శ్రీధర్ నెలవెల్లి, శ్రీ రమణ గండ్ర, శ్రీ నవీన్ ఉజ్జిని, శ్రీ సురేష్ మణికొండ మరియు శ్రీ మధు పొనుగోటి తదితరులు పాల్గొన్నారు.

సమావేశపు ఆరంభంలో శ్రీ కిషన్ తాళ్ళపల్లి గారు అందరికి ఆహ్వానం పలికి అతిథిగా విచ్చేసిన శ్రీ దివాకర్ రావు గారిని సభికులకు పరిచయం చేశారు. చివరగా శ్రీ రాహుల్ చిక్యాల గారి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది. తర్వాత అందరూ పసందైన విందులో పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేసిన... శ్రీమతి రాయపురాణి ఉమారాణి గారి సన్మాన సభ

జగిత్యాల జిల్లా, మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీమతి రాయపురాజు ఉమారాణి స్కూల్ అసిస్టెంట్‌గా (జీవశాస్త్రము) నందు బాధ్యతలు నిర్వర్తించి అక్టోబర్ 10, 2020న పదవీ విరమణ చేశారు.



వీరి పదవీ విరమణ సంధర్భంగా నిర్వహించిన సన్మాన సభలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ శ్రీమతి ఉమా రాణిగారు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. వీరు అక్టోబర్ 12, 1962లో మెదక్ జిల్లాలోని తానిగండ్ల గ్రామ వాస్తవ్యులైన రాయపురాజు శ్రీనివాస్ రావు, రమాదేవిలకు ప్రథమ సంతానంగా జన్మించారు. వీరి తండ్రి గారు రాయపురాజు శ్రీనివాస్ రావు బిహెచ్ఇఎల్‌లో మెకానికల్ ఇంజనీయర్‌గా పదవీ విరమణ చేశారు. శ్రీమతి ఉమారాణి గారు మేడిపల్లి మండలం, వల్లంపెల్లి గ్రామానికి చెందిన శ్రీ గండ్ర విద్యాసాగర్ రావు గారిని వివాహం చేసుకొన్నారు. ఈ దంపతులకు ఇద్దరు సంతానం కుమారుడు శ్రీ గండ్ర ధీరజ్, కుమార్తె శ్రీమతి దీప్తిలున్నారు. కుమార్తె ఉద్యోగరీత్యా సింగపూర్‌లో స్థిరపడినారు. శ్రీమతి ఉమారాణిగారి భర్త శ్రీ గండ్ర విద్యాసాగర్ రావు గారు స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం)గా పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, కార్యదర్శి శ్రీ దన్నపునేని వేణుగోపాల్ రావు, మండల విద్యాధికారి శ్రీ నరేష్, సర్పంచ్ శ్రీ నవీన్, మాజీ సర్పంచ్ శ్రీ గండ్ర సంపత్ రావు, శ్రీ మెన్నేని ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేసిన శ్రీమతి రాయపురాజు ఉమారాణి గారు భావి జీవితంలో ఆయురారోగ్యా లతో, సుఖశాంతులతో విలసిల్లాలని అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి ఆకాంక్షిస్తుంది.

**– అర్రాడి దివాకర్ రావు**

# వెలమ వెలుగులు

శ్రీమంతులు గుణవంతులు
శిష్టులు కద వెలమ దొరలు!
వేయి వత్సరాల క్రితం
వెలనాడును వీడి చేరి
కాకతీయ సైన్యంలో
ఘనతను వీరత్వమ్మును
చాటినట్టి యోధులతో
వెలమకులం వృద్ధిజెంది
వెలసెననికి విజ్ఞులెపుడో!
॥శ్రీమంతులు॥

సైనికాధికారులై
విశేష కీర్తినందినారు
రాచకొండలో దేవర
కొండలోన రాజ్యాలను
నెలకొల్పి ప్రజానురంజ
కముగా పాలించినారు.
॥శ్రీమంతులు॥

మహ్మదీయ, ఆంగ్లేయుల
కాలంలో వెలమలెన్నా
సంస్థానాలేలినారు
సర్వోన్నతినందినారు
రాజకీయ సామాజిక
రంగంబుల రాటుదేలి
నాయకత్వ లక్షణాల
పుణికి పుచ్చుకొన్నవారు
॥శ్రీమంతులు॥

మంత్రులుగా శాసనసభ
సభ్యులుగా వెలిగినారు
అన్ని రంగములలో పేరెన్నిక
గల పదవులంది విద్యా వైజ్ఞానిక
సాంకేతికముగా ఎదిగినారు
ఎదిగినారు ఎంతెంతో
ఒదిగిరి మంచితనానికి
॥శ్రీమంతులు॥

జన సంక్షేమమ్ము కోరి
సత్కార్యాలెన్నో చేసి
దశదిశలా కీర్తి బావుటాల
నెత్తినట్టి ఘనులు
శ్రేష్ఠమైన అఖిల భారతీయ
వెలమ సంఘమ్మును
స్థాపించి సమాజ సేవ
చేయునట్టి సౌజన్యులు
॥శ్రీమంతులు॥

ఎన్నెన్నో బడులు కళా
శాలలు హాస్టళ్ళు నిలిపి
విద్యాదానం చేస్తూ
గీర్వాణిని కొలుతురెపుడు
గుడులు కట్టి పుణ్యక్షే
త్రాలలోన సత్రమ్ముల
కట్టించియు భక్త జనుల
సేవజేయు పుణ్యాత్ములు
॥శ్రీమంతులు॥

వడ్డెపల్లి వంశ్యుడు న
ర్సింగ రావు ధన్యజీవి
వృద్ధాశ్రమ నిర్మాణం
కొరకై భూ దానమ్మును
చేసిన సజ్జన తిలకుడు
వీరు చూపినట్టి దారి
వదలక ఈ వృద్ధాశ్రమ
నిర్వహణా కార్యమ్మున
త్రికరణ శుద్ధిగ సేవలు
చేయుచున్న వారెల్లరు
హితచిత్తులు స్తుతిపాత్రులు
॥శ్రీమంతులు॥

వేరువేరు కారణాల
వలన ముసలి తనములోన
తోడులేక ఒంటరిగా
ఉండవలసిన వారి
కిది తోడై నీడనిచ్చు
క్షణము తీరికయే లేని
స్వంత పనులలో మునిగియు
నిరతం ఈ వృద్ధాశ్రమ
నిర్వహణం చేయుచుంద్రు
॥శ్రీమంతులు॥

ఇంటిని మరిపించు సకల
సౌకర్యమ్ముల గూర్చియు
దిన దినమ్ము శుద్ధి పరచు
సేవా తత్పరులు వీరు
ధ్యాన మందిరము గ్రంథా
లయమును నెలకొల్పినారు
దేవాలయ నిర్మాణం
చేసినాటి సద్భక్తులు
అనవరత సమాజ సేవ
అలయక కొనసాగించెడి
వెలమకులం సర్వతోభి
వృద్ధిని గని వెలుగు గాక!
॥శ్రీమంతులు॥

– కంది శంకరయ్య

# పదవీవిరమణ సన్మానోత్సవ సభ



Sri.
**Y.MAHENDAR RAO**
P.G.H.M
Z.P.H.S REKONDA

జిల్లా,జాతీయ
స్థాయిలోక్రీడాకారులతీర్చిదిద్దుతూ
వ్యాయామవిద్యాభివృద్ధికొరకై
ఎనలేని అపారమైన
విశిష్టసేవలందించిన శ్రీ
యాచమనేని మహేందర్ రావు
గారి పదవీవిరమణ సన్మానోత్సవ
సభకు మీకిదే మాఆహ్వానం.




**DATE: 11-12-2020**

**TIME: 9:30 AM**

**SWAGATH FUNCTION HALL,**
**KOTHAPALLY ROAD, KARIMNAGAR**

**PHYSICAL EDUCATION TEACHER'S**
**ASSOCIATION T.S KARIMNAGAR**

# స్మృతిపథంలో



## స్వర్గీయ శ్రీమతి వెన్నమనేని లక్ష్మిగారు

మరణం : 19-12-2020

గ్రామం : పోతుగల్, మండలం : ముస్తాబాద్, జిల్లా : రాజన్న సిరిసిల్ల

అనురాగం, అప్యాయతలు పంచిన మీ మరణం మా అందరికీ తీరని లోటు.
మీ పవిత్ర ఆత్మకు సదా శాంతి చేకూరాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తూ...

**శోకతప్తహృదయాలతో...**

కుమారుడు - కోడలు

**వెన్నమనేని జోగారావు - వెన్నమనేని వినోద**

కూతుర్లు - అల్లుండ్లు :

**తన్నీరు సునంద - బాల్‌కిషన్ రావు, బాలన్నగారి ప్రభ - కిషన్‌రావు**

మనుమలు - మనుమరాండ్లు :

**తన్నీరు బాపురావు, PACS చైర్మన్, పోతుగల్, AIVA ట్రెజరర్**
**తన్నీరు జయప్రద, తన్నీరు సాయినందన్,**
**తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు అర్చన, తన్నీరు శ్రీవల్లి, తన్నీరు శ్రీవిక,**
**వెన్నమనేని వెంకటేశ్వర్‌రావు, వెన్నమనేని ఉదయ**

# టీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు సుదర్శన్‌రావు మృతి



టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ఉద్యమనేత కూకట్‌పల్లికి చెందిన ఎం.సుదర్శనరావు గుండెపోటుతో మృతి చెందారు. సుదర్శనరావు మరణ వార్త తెలియడంతో కూకట్‌పల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులతో పాటు బంధువులు ఆయన అనుచర గణం పెద్ద సంఖ్యలో కూకట్‌పల్లి లోని ఆయన నివాసం వద్దకు చేరుకొని ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించిన ఎం.సుదర్శన్ రావు తెలుగుదేశం పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేశారు. టిడిపి అధికారంలో ఉన్న హయాంలో కార్మికశాఖ మంత్రిగా పనిచేసిన మాధవరం రాంచంద్ర రావు కుమారుడు ఎం.సుదర్శనరావు. టిఎన్‌టి యుసి నాయకునిగా పలు పరిశ్రమల్లో విజయం సాధించి, మెరుగైన అగ్రి మెంట్లు చేయించి కార్మికుల పక్షాన నిలిచారు. మంచినేతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న సుదర్శనరావు ప్రజలకు చేరువవడమే కాకుండా కార్యకర్తల బలగాన్ని కూడగట్టు కున్నారు. తదనంతరం కొన్ని రాజకీయ పరిణామాల కారణంగా టిడిపిని వీడి అప్పట్లో టీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కుడిభుజంగా పనిచేశారు. ప్రధాన అనుచరుడిగా కొనసాగుతూనే టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికోసం కృషి చేశారు. అంతేకాకుండా టీఆర్ఎస్ నగర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో టీఆర్ఎస్ భవనం నిర్మించే భాద్యతను తన భుజస్కంధాలపై వేసుకొని తక్కువ సయంలోనే భవనాన్ని పూర్తిగా నిర్మించి కేసీఆర్‌తో శభాష్ అనిపించు కున్నారు. గత 2009లో కూకట్‌పల్లి నియోజక వర్గం నుండి ప్రజా కూటమి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆయన జెపిపై ఓటమి పాలయ్యారు. తరువాత ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసినప్పటికీ సుదర్శన రావును విజయం వరించలేదు. పార్టీలో చురుకైన నేతగా కొనసాగిన ఆయన కొంత కాలంగా పార్టీకి, రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. కాగా ఇటీవల సుదర్శనరావు ఆరోగ్యం క్షీణించడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. తిరిగి కోలుకున్నప్పటికీ బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో ఆసుపత్రి లో తుదిశ్వాస విడిచారు. మరణ వార్త తెలియగానే మంత్రి కెటిఆర్ ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

అలాగే ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పారిశ్రామికవేత్త కె.కొండలరావు, కూకట్‌పల్లి నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు, చౌదరి దామోదర్ రావు, కుటుంబ సభ్యులు అస్పత్రికి వెళ్ళి పార్థీవ దేహాన్ని తీసుకువెళ్ళి నగరంలో మహాప్రస్తానం వద్ద మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

– పూస్కూరు శ్రీకాంత్ రావు

JD Rao
9989781888
(FREE SERVICE ONLY)

GAAYATHREE
Velama Marriage Bureau
'Iam not a Creator just Introducer'
# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
E-mail: gaayathreemarriagebureau@gmail.com

# ప్రథమ వర్ధంతి



జననం
1925

మరణం
15-12-2019

## స్వర్గీయ సముద్రాల అనసూయ గారు

సముద్రమంత నిండు హృదయంతో, సరిపోయినంత ప్రేమను పంచి వెళ్లిన
సముద్రాల అనసూయమ్మగారి స్మృతిపథంలో...

**కొడుకులు - కోడళ్ళు**

సముద్రాల పుష్ప-స్వర్గీయ మురళి మనోహర్ రావు
సముద్రాల విజయరంగారావు లక్ష్మి
సముద్రాల అశోక్ రావు-శాంత
సముద్రాల రమాదేవి-స్వర్గీయ సత్యనారాయణ రావు
సముద్రాల సురేందర్ రావు-సుభాషిణీ
సముద్రాల హనుమంతరావు-సుకన్య

**కూతుళ్ళు - అల్లుళ్ళు**

చెప్యాల సుజాత-స్వర్గీయ ప్రకాశ్ రావు
నీలగిరి శోభారాణి-స్వర్గీయ సత్యనారాయణ రావు
జోగినిపల్లి వసుమతి-నర్సింగరావు
నడిపల్లి అలివేలి మంగ-లక్ష్మినర్సింహా రావు


**మనువళ్ళు, మనువరాళ్ళు :** చెప్యాల రామేశ్వర్ రావు - వనజ, నీలగిరి వెంకటేశ్వర్ రావు - నాగదీప్తి, సముద్రాల మధుకర్ రావు - హరిదివ్య, జోగినిపల్లి మంజు - రఘునందన్ రావు, నీలగిరి రాజేశ్వర్ రావు - అమరేశ్వరీ, పూస్కూరు సత్యప్రియ - రంగారావు, బల్మూరి శ్రీష - ఆంజిత్ రావు, మెట్‌పల్లి శ్వేత - సుశాంత్, లింగాల మాధవి - సతీష్, సముద్రాల సంతోష్-కావ్య, నడిపల్లి శ్రీమాన్-సాహితి, సముద్రాల ప్రణయ్ - అఖిల, సముద్రాల వంశీ-రష్మి, గోన వందిత-ఆనంద్ క్రిష్ణ, జోగినిపల్లి అనిరుధ-రమణా రావు, కరారి ప్రతిమ - అభిలాష్, డా॥నడిపల్లి శ్రీకర్, సముద్రాల అనురాగ్, సముద్రాల మణిదీప్

**ముని మనువళ్ళు, మనువరాళ్ళు :** కేశవ్, వైష్ణవి, మిత్ర, అమోఘ్, భువన, జయని, హర్షిత్, భుషిత, స్పనయవేద, శ్రీనిఖేష్, శ్రీహన్, మేహస్మిత, అవిఖ, శ్రీతన్య, దివిష, రియా, అనన్య, జయవీర్, ఆరాధ్య, నిత్య, భాన్వి, ఆరవ్, రిధి, కొవిధా, యుగ్‌వీర్

# వేంకటేశ్వరుని ఆలయ నిర్మాణానికి కేసీఆర్ దంపతుల విరాళం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం స్వర్ణముఖి దివ్యక్షేత్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, ఆయన సతీమణి శోభ దంపతులు భూరి విరాళం సమర్పించి చేయూతనిచ్చారు. ఆలయం ముందు భాగంలో మహారాజ గోపురం, తూర్పు మాడవీధి నిర్మాణానికి వీరు నిధులు వెచ్చించారు. ఆలయంలో శ్రీవారి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, ఇతర పూజా కార్యక్రమాలు వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కేసీఆర్ దంపతులు పాల్గొనాల్సి ఉండగా కోవిడ్ నిబంధనల దృష్ట్యా హాజరు కాలేదు. ఆలయ నిర్వాహకులు ఆయన పేరిట శిలాఫలకం ఆవిష్కరించారు.






20 ఏళ్ల కిందట నాయుడుపేటకు చెందిన చిగురువాడ పద్మనాభస్వామి తిమ్మాజికండ్రిగ గ్రామస్తుల సహకారంతో తిరుమల శ్రీవారి ఆలయ నమూనాలో ఇక్కడ ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించారు.

ఆలయ నిర్మాణం శక్తికి మించిన భారం కావడంతో ఏదైనా పీఠానికి అప్పగించేందుకు చర్యలు చేపట్టారు.

తెలంగాణ సీఎంకు సమీప బంధువు పానుగోటి నరసింగరావు ఆలయ నిర్మాణ బాధ్యతలను 2007లో తీసుకుని పనులు ప్రారంభించారు.

తిరుమల వెళ్లి తిరిగి దిగువ తిరుపతికి వచ్చేప్పుడు ఆంజనేయస్వామి విగ్రహ దర్శనం ఉన్నట్టుగా, ఈ ఆలయం సమీపంలోనే ప్రసన్నాంజనేయస్వామి 30 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

## సంజన దీకొండ

దీకొండ సంజన తన చిన్ననాటి నుండి చదువుపై మక్కువతో శ్రద్ధ వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణురాలవుతూ లిటిల్ స్కాలర్ స్కూల్, సనత్‌నగర్‌లో 10వ తరగతి వరకు చదివి 94% సాధించి తదుపరి శ్రీచైతన్య జూనియర్ కాలేజి, ఎస్.ఆర్.నగర్‌లో చదివి ఇంటర్‌లో 98.4% సాధించింది. అటు పిమ్మట NEET పరీక్షలో (వైద్య) ఆల్ ఇండియా 1075వ ర్యాంకు మరియు స్టేట్‌లో 64వ ర్యాంకు సాధించి మనకు గర్వకారణముగా నిలిచినది.



సంజన తల్లిదండ్రులు శ్రీమతి సౌజన్య గృహిణి మరియు సునీల్ గారు ఐ.టి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా అనేక సంస్థలలో పనిచేయు చున్నారు. మరియు సంజన నానమ్మ తాతయ్య అయినటు వంటి శ్రీమతి దీకొండ ఊర్మిళ గారు దీకొండ బాపురావు గారు బావు సాయిపేట, కొనరావుపేట మండలం, సిరిసిల్ల జిల్లా వాస్తవ్యులు. వారు అనేక ప్రభుత్వ పాఠశాలలో హెడ్ మాస్టర్‌గా చేసి రిటర్డైనారు. వారికి తమ మనుమరాలు సాధించిన దానిపై చాలా గర్వకారణముగా యున్నది.

## అవిరినేని ఆరాధ్య



శ్రీ అవిరినేని సంపత్ రావు – శ్రీమతి మంజుల దంపతుల కూతురు అవిరినేని ఆరాధ్య NEET పరీక్షలో (వైద్య) స్టేట్ లెవల్‌లో 227వ ర్యాంకు సాధించి, గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. వారి తల్లిదండ్రులకు మరియు మనకు గర్వకారణముగా నిలిచినది. వీరి స్వస్థలం మల్లారం గ్రామం, మలహర్‌రావు (తాడిచెర్ల) మండలం, జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా.

# కొండూరు రవీందర్ రావు గారికి జాతీయ గుర్తింపు !

## జాతీయ కోపరేటివ్ బ్యాంక్‌ల సమాఖ్య చైర్మన్ గా ఎంపిక

**1965లో ఈ సమాఖ్య ఏర్పడిన నాటి నుంచి చైర్మన్‌గా ఎన్నికైన తొలి వ్యక్తిగా ఘనత**

**తెలంగాణకు దక్కిన అరుదైన అవకాశం**

**ఐదేళ్లపాటు సమాఖ్య చైర్మన్‌గా కొనసాగనున్న రవీందర్ రావు**



తేది: 11.07.1953 రోజున శ్రీ॥శే॥కొండూరు రాజేశ్వర్ రావు – మంగమ్మ గారల మూడవ బిడ్డగా ప్రకృతి ఒడిలో ఓలలాడే గజసింగవరం అనే గ్రామములో జన్మించిన శ్రీ కొండూరు రవీందర్ రావు గారు జర్నలిజంలో పట్టభద్రులు.

వ్యవసాయ నేపథ్యమున్న కుటుంబములో పెరిగిన తాను గ్రామీణ ప్రజల ముఖ్యముగా రైతుల సాధక బాధకాలను చక్కగా ఆకలింపు చేసుకున్నారు. వారి స్థితిగతులు కొంతైనా మెరుగు పరచవలెనని ఆకాంక్షతో 2005వ సం॥లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లి॥., గంభీరావుపేట అధ్యక్షునిగా వచ్చిన అవకాశమును అందిపుచ్చుకొని దానికి కొనసాగింపుగా కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్ష పీఠం అధిరోహించారు. వివిధ కారణముల వల్ల మనుగడే ప్రశ్నార్థకముగా ఉన్న ఆ రోజులలో, వీరి నాయకత్వము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు జీవజీవాలు ప్రసాదించినది. వివిధ వినూత్న కార్యక్రములలో అటు సంఘములను ఇటు జిల్లా బ్యాంకును ఆర్థికముగా పరిపుష్ఠము చేయుటకు వీరి అకుంఠిత దీక్షాదక్షతలు కారణభూతమైనవి.

గ్రామీణ ప్రజానీకమునకు సేవలందించుట తన బాధ్యతగా, భాగ్యముగా భావించిన వీరి నిబద్ధతకు, స్ఫూర్తిమంతమైన పనులకూ, దూరదృష్టికి ఫలితముగా వీరు 2012 సం॥ నందలి ఎన్నికల యందు తిరిగి ఏక గ్రీవముగా ఎన్నికవుటే కాకుండా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు అధ్యక్షునిగా నియుక్తులయినారు. 2020 సం॥లో జరిగిన ఎన్నికల్లో కూడా ఏకగ్రీవముగా ఎన్నికై "రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు" అధ్యక్షునిగా పునర్నియుక్తులైనారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సహకార సంఘములను ఆయా ప్రాంతములకు వివిధ రకాల సేవలందించు బ్యాంకుల మాదిరిగా తీర్చిదిద్దారు. "రైతుల నుండి నేరుగా వరిధాన్య సేకరణ" చేయు ప్రక్రియను సంఘములకు కట్టబెట్టుటకు శ్రీ కొండూరు రవీందర్ రావు గారు చేసిన కృషి ఎంతేని శ్లాఘనీయము. తద్వారా వచ్చే కమీషతో సంఘముల తీరుతెన్నులు మారినవి. అన్నియును నష్టాలు పూడ్చుకొని లాభాలార్జించి వివిధ వ్యాపారముల ద్వారా అభివృద్ధి చెందుచున్నవి. దేశములో సంఘముల కంప్యూటరీకరణ ప్రక్రియ మన జిల్లా సంఘముల నుండే ప్రారంభమగుట మన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పనితీరుకు దాని అధ్యక్షులైన శ్రీ కొండూరు రవీందర్






రావు గారి కార్యదక్షతకు నిదర్శనములు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కూడా 2005–06సం॥ వరకు రూ. 57.92కోట్ల నష్టముల నుండి 2012–13సం॥ నుండి సంచిత లాభములతో విరాజిల్లుతూ దేశములోని 393–జిల్లా సహకార బ్యాంకులలో అత్యుత్తమ బ్యాంకుగా గుర్తింపుపొంది నా క్యాబ్ నుండి 2015–16 సం॥ నుండి ప్రతి సంవత్సరము వరుసగా అవార్డులందుకొనుట ఎంతేని గర్వకారణము.

శ్రీ కొండూరు రవీందర్ రావు గారి అధ్యక్షతన ఉన్న రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు కూడా జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంకుగా నా క్యాబ్ నుండి అవార్డులందుకొనుట వారి బహుముఖ ప్రజ్ఞకు తార్కాణము. దేశములోని సహకార వ్యవస్థకు పోటీలేని ప్రతినిధిగా వెలుగొందుచున్న శ్రీ కొండూరు రవీందర్ రావు గారికి వివిధ జాతీయ అంతర్జాతీయ పదవులు అయాచితముగా వచ్చివరించినవి.

ఎ) అంతర్జాతీయ సహకార అలయెన్స్– డైరెక్టర్. బి) నెట్ వర్క్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అగ్రికల్చురల్ కో–ఆపరేటివ్స్ (NEDAC) నందు మెంబరు. సి) నేషనల్ కో–ఆపరేటివ్ అగ్రికల్చర్ & రూరల్ డెవలప్ మెంట్ బ్యాంకుల ఫెడరేషన్ (NAFCARD) నకు ఉపాధ్యక్షులు. డి) నేషనల్ ఫిల్మ్ & ఫైన్ఆర్ట్స్ కో–ఆపరేటివ్స్ లి॥ (NAFFA) నందు మెంబరు. ఇ) జాతీయ సహకార సంఘముల మానవ వనరుల పాలసీ కమిటీ అధ్యక్షులు. ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సహకార వ్యవస్థ బలోపేతానికై ఉన్న కమిటీ అధ్యక్షులు. జి) నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంకు (NAFSCOB) కు అధ్యక్షులు.

సర్వసాధారణముగా ఉత్తర భారత దేశవాసులకు పరిమితమయ్యే నా క్యాబ్ అధ్యక్ష పదవి వీరిని వరించుట వీరి అవివాదాస్పద వ్యక్తిత్వము, నిబద్ధత, పారదర్శకత, దీక్షాదక్షతలే కారణమని చెప్పక తప్పదు. ఒక దక్షణాది అందునా తెలుగు వారైన వీరు దేశములోని 33–రాష్ట్రాల సహకార బ్యాంకుల సమాఖ్యకు అధ్యక్షులుగా ఎన్నుకోబడటము ఒక చారిత్రక అంశము ఎల్లరునూ హర్షించదగినది. వీరి నేతృత్వము ఇంకనూ పరిపరివిధాల పరిడవిల్లి ప్రజోపకారముగా వృద్ధి చెందాలని ఆశిస్తూ...

**– తన్నీరు బాపూరావు**

# శ్రద్ధాంజలి



జననం
20-06-1958

మరణం
16-09-2020

## కీ॥శే॥ మాధవరం సుదర్శన్ రావు గారు

**తండ్రి: కీ॥శే॥ మాధవరం రామచంద్రరావు, మాజీ కార్మిక శాఖ మంత్రి**

ఆప్యాయతానురాగాలతో మంచితనానికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి, మా నుండి మీరు భౌతికంగా దూరమైన మా హృదయాలలో ఎన్నటికి నిలిచి ఉంటారు.. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తల్లి: మాధవరం సుశీల

భార్య : మాధవరం శ్రీదేవి


కుమారుడు : మాధవరం అభిలాష్ రావు

కూతురు : సురభి మేలవి రావు, అల్లుడు : సురభి నవీన్ రావు

మనుమరాలు : సురభి మహికా రావు

మాధవరం రామయ్య మరియు కుర్మయ్యగారి
కొండల్ రావు గారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

# "పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది" ఇది నిజం! నిజమనే నిరూపించాడు, మన "రామడుగు రుషీల్ సాయి".




బీర్పూర్ మండలం, కొల్వాయి గ్రాస్తులు అయిన రామడుగు వెంకట నర్సింగ రావు, అనీక్ష దంపతుల కుమారుడు రుషీల్ సాయి పది సంవత్సరాల అతి పిన్నవయసులోనే "డ్రమ్స్ వాద్యం"లో తన ప్రతిభను చాటుతూ 8 గ్రేడ్లు పూర్తిచేసిన డ్రమ్స్ వాద్యకారుడిగా, "ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం సంపాదించడం సామాన్య విషయం కాదు.

ఇంతటి అరుదైన గౌరవాన్ని సాధించడంలో అతని తల్లిదండ్రుల పాత్ర ఎంతైనా శ్లాఘనీయం. రుషీల్ బాల్యంనుండే యింట్లోని పాత్రలపై లయబద్ధంగా మ్రోగించడం గమనించిన తల్లిదండ్రులు అతనిలోని అభిరుచిని గుర్తించి ఆ అభిరుచిని ప్రోత్సహిస్తూ "గ్రాండ్ స్టాఫ్ మ్యూజిక్ అకాడమీ, హైదరాబాద్"లో చేర్పించడం అభినందనీయం.

అకాడమీ మాస్టర్లు " జహంగీర్," "మహేశ్"ల మెరుగైన శిక్షణ, రుషీల్ పట్టుదలతో కూడిన కృషి, రెండున్నర సంవత్సరాల అనతి కాలంలోనే అతడు అంచెలంచలుగా ఎదిగేందుకు దోహదం చేశాయి.

చిన్నవయసులోనే రుషీల్ అన్ని గ్రేడ్లు పూర్తిచేసి "ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్"లో స్థానం సంపాదించుకోవడమే కాకుండా "రాక్ స్కూల్ లండన్" వారి ప్రశంసనీ పొందగలిగాడు.

ప్రత్యక్షంగా శిక్షణ యివ్వలేని యీ కోవిడ్ సమయంలో కూడా రుషీల్ ఆకాంక్షను నెరవేర్చేందుకు తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, మాస్టర్లు జహంగీర్, మహేష్ ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి, రుషీల్‌కి శిక్షణ యివ్వగలిగారంటే, రుషీల్ దృఢమైన ఆకాంక్ష, డ్రమ్స్ వాద్యం పట్ల అతడికి గల ప్రగాఢ శ్రద్ధ ఎలాంటిదో తెలియజేస్తుంది.


దేశీయ, పాశ్చాత్య మేళవింపుతో తనదైన ప్రత్యేకతను సాధించాలని కోరుకునే రుషీల్ ఆకాంక్ష సఫలం కావాలని కోరుకుందాం. రుషీల్ మరో 'శివమణి' గా పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆశిద్దాం.

– పూస్కూరు శ్రీకాంత్ రావు







# మన యువ కిశోరం
## ఈ సంవత్సరం MBBS లో సీటు సాధించిన అయిలనేని రణవీర్‌రావు




జగిత్యాల జిల్లా వెల్దుర్తి గ్రామవాసి శ్రీ అయిలనేని వెంకటేశ్వరరావు – ఇందిర దంపతుల చిన్న కుమారుడు చిరంజీవి రణవీర్ రావు మొన్న జరిగిన NEET (National Eligibility cum Entrance Test) లో 322 ర్యాంకు సాధించి వైద్యవిద్యకై జూబ్లీహిల్స్ అపోలో వైద్య కళాశాలకు అలాటు కాబడినాడు. గౌ॥ వెంకటేశ్వర్‌రావు గారు కరీంనగర్, జగిత్యాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. వీరి తల్లి అనగా చిరంజీవి రణవీర్‌రావు గారి తల్లి పోతుగల్లు గ్రామానికి చెందినవారు. రణవీర్ మేనమామ గారు శ్రీ తన్నీరు విజయ కుమార్ గారు అండగా వుండి పిల్లల ఉన్నత చదువులకు ఎంతో శ్రమించారు. రణవీర్‌రావు అన్నగారు, రఘువీర్‌రావు గారు కరీంనగర్ ప్రతిమా మెడికల్ కాలేజ్‌లో MBBS పూర్తి చేసి హౌస్‌సర్జన్‌గా చేస్తున్నారు. చిరంజీవి రణవీర్ రావు గారు ...తో అపైన ఉన్నత చదువులు చదివి మన సమాజానికి ఉపయోగపడుతారని ఆశిస్తూ...


తోపిచర్ల మరియు
వీరమనేని వారి
కళ్యాణ మహోత్సవం
చి॥ డా॥ చేతన్ వివాహము చి॥ల॥సౌ॥ డా॥ మౌనిక తో
తేది: 25-11-2020, బుధవారం, రాత్రి గం॥ 8 : 45 ని॥ లకు
వేదిక : KLCC కన్వెన్షన్స్, శంషాబాద్



వధువు తల్లిదండ్రులు : తోపిచర్ల రత్నాకర్ రావు, ప్రశాంత, వధువు తమ్ముడు : మణిదీప్



వరుని తల్లిదండ్రులు : వీరమనేని సుగుణాకర్‌రావు, మధులత, వరుని తమ్ముడు : జశ్వంత్









కటికనేని మరియు జూపల్లి వారి
కళ్యాణ మహోత్సవం
చి॥ నిఖిల్ కృష్ణ
వివాహము
చి॥ల॥సౌ॥ మౌనిష రావు తో
తేది :
06-12-2020, ఆదివారం,
రాత్రి గం॥ 8 : 03 ని॥ లకు
వేదిక :
వినాయక కన్వెన్షన్స్,
హన్మకొండ



వరుని తల్లిదండ్రులు : కటికనేని కిరణ్ కుమార్ - మాధవి ; వధువు తల్లిదండ్రులు : డా॥ జూపల్లి వెంకటేశ్వరరావు - రజని



వధూవరులను ఆశీర్వదిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి దయాకర్ రావు గారు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత గారు.


కటికనేని వారి కుటుంబ సభ్యులు

# వేనేపల్లి మరియు
# కటికనేని వారి



## కళ్యాణ మహోత్సవం

**చి॥ అభినయ్ ప్రధ్యుమ్న రావు**


వివాహము

**చి॥ల॥సౌ॥ నిహారిక తో**

తేది: 27-12-2020, ఆదివారం,

రాత్రి గం॥ 10 : 38 ని॥ లకు

వేదిక: ఆర్.డి. కన్వెన్షన్ సెంటర్, కొంపల్లి, హైదరాబాద్




వరుని తల్లిదండ్రులు : వేనేపల్లి ప్రసాద్ రావు - స్వర్ణ ; వధువు తల్లిదండ్రులు : కటికనేని రాజేంద్ర కుమార్ - శ్రీలత

# విద్యార్థుల కోసం ప్రత్యేక సైకాలజీ ఒలింపియాడ్

పిల్లలు బాగా నేర్చుకోవటానికి, చదువుల్లో రాణించటానికి, మూర్తిమత్వ వికాసం (పర్సనాలిటీ డెవలప్ మెంట్) కోసం అవసరమైన చేయూత నివ్వటానికి స్మార్ట్ మైండ్స్ హ్యాపీ లెర్నింగ్ సొల్యూషన్స్ సంస్థ 6 నుంచి 12 వ తరగతి పిల్లలకు "సైకాలజీ ఒలింపియాడ్ " పేరుతో ప్రత్యేక "ఆన్ లైన్ ఒలింపియాడ్" కు రూపకల్పన చేసింది.

ఇందుకు సంబందించిన పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ గారు ఆవిష్కరించారు. డిసెంబర్ 31, 2020 న జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రావూస్ ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ దేశినేని వెంకటేశ్వర రావు, "ఐ వా" కార్యవర్గ సభ్యులు, జె వి ఆర్ బాయ్స్ హాస్టల్ కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు,సభ్యులు శ్రీ సురభి వాసుదేవ రావు మరియు తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల వైస్ ప్రెసిడెంట్ (హైదరాబాద్ జిల్లా) శ్రీ ఆవుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ పిల్లలను కేవలం అకాడమిక్ విషయాలకే పరిమితం చేయకుండా మనో విజ్ఞాన శాస్త్ర సంబంధమైన పలు అంశాలపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకించి సాఫ్ట్ స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్ పై శిక్షణ అవసరమని అన్నారు. 21 వ శతాబ్దం లో సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ పై బాగా పట్టు సాధించిన పిల్లలే అటు చదువులో, ఇటు జీవితం లో మంచి విజయాలు సాధించగలరని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రము లోని పిల్లలు అందరికి చేరువచేసేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాల్సిన అవసరం ఉందని అందుకు అవసరమైన చేయూతను కూడా తాను అందిస్తానని అన్నారు.






సైకాలజీ ఒలింపియాడ్ " ప్రిపరేషన్ కు అవసరమైన స్టడీ మెటీరియల్ మరియు వీడియో లెసన్స్ ను స్మార్ట్ మైండ్స్ హ్యాపీ లెర్నింగ్ సొల్యూషన్స్ సంస్థ "డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్ "యూ ట్యూబ్ ఛానల్" మరియు "యాప్" లో పొందుపరిచింది. వీడియో లెసన్స్ ను " డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్ "యూ ట్యూబ్ ఛానల్" లో వీక్షించవచ్చు. ఈ ఒలింపియాడ్ కు హాజరయ్యే పిల్లల ఆసక్తి ,అభిరుచులు గుర్తించి తదనుగుణంగా ఆన్ లైన్ లో నిపుణులైన సైకాలజిస్ట్ లు కౌన్సిలింగ్ కూడా ఇస్తారు. స్టడీ స్కిల్స్, టైం మేనేజ్ మెంట్ ,ఒత్తిడి ని ఎదుర్కోవటం, మోటివేషన్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, భావోద్వేగాలను నియంత్రించుకోవటం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది. "డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్" యాప్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ఉపయోగపడేలా ఎంతో విలువైన సమాచారాన్ని కూడా చేర్చారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి "డాక్టర్ రావూస్ క్లాస్ రూమ్" అని టైపు చేసి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

డాక్టర్ దేశినేని వెంకటేశ్వర రావు "స్మార్ట్ మైండ్స్" పేరుతో హైదరాబాద్ లో చైల్డ్ కౌన్సిలింగ్ మరియు పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఎంసెట్, ఐఐటి, నీట్ వంటి అకాడమిక్ పరీక్షలతో పాటు గ్రూప్-1, గ్రూప్-2, ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ తదితర సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం ప్రిపేరయ్యే అభ్యర్థుల కోసం స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్‌తో పాటు అన్ని రకాల మానసిక పరమైన సమస్యల కోసం నిపుణులైన సైకాలజిస్ట్‌లచే కౌన్సిలింగ్ ఇస్తున్నారు. వెలమ కమ్యూనిటీ విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఉచిత కన్సల్టేషన్ అందిస్తున్నారు.

**9912380754 ఫోన్ నెంబర్‌పై సంప్రదించవచ్చు.**

# ఐదుగురికి లైఫ్ ఇచ్చిన మాధవరం కమలాకర్ రావు



మాధవరం కమలాకర్ రావు యాక్సిడెంట్‌లో గాయపడి బ్రెయిన్ డెడ్ అయినందున మైలార్‌దేవ్ పల్లికి చెందిన అతని ఆర్గాన్స్‌ను జీవన్ దాన్ సంస్థ ఆధ్వర్యంలో శంషాబాద్ పోలీసులు డొనేట్ చేయించి ఐదుగురికి లైఫ్ నిచ్చారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలానికి చెందిన మాధవరం కమలాకర్ రావు (40) కొన్నేండ్ల క్రితం మైలార్ దేవ్ పల్లికి వచ్చి చికెన్ సెంటర్ రన్ చేస్తున్నాడు. డిసెంబర్ 1న సాయంత్రం శంషాబాద్ నుంచి మైలార్ దేవ్ పల్లికి ఆటోలో బయలుదేరాడు. సాతంరాయి వద్దకు రాగానే డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆటో పల్టీ కొట్టింది. దీంతో కమలాకర్ రావు తల, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలవడంతో విరించి హాస్పిటల్‌కి తరలించారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటూనే అతడు బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో ఈనెల శంషాబాద్ పోలీసులు జీవన్ దాన్ సంస్థ సహకారంతో కమలాకర్ రావు కుటుంబీకులను ఒప్పించి అతడి అవయవాలను డొనేట్ చేయించారు. ఆ ఆర్గాన్స్ తో ఐదుగురికి లైఫ్ నిచ్చిన కమలాకర్ రావు కుటుంబీకులను పోలీసులు ప్రశంసించారు.

# మంచిర్యాలలో పద్మనాయక సంక్షేమ మండలి విజయదశమి వేడుకలు



తేది:25.10.2020 ఆదివారం రోజున ఉదయం 10.00 గంటలకు పద్మనాయక కళ్యాణ మంటపం ఆవరణలో పద్మనాయక సంక్షేమ మండలి మంచిర్యాల వారి ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా శమీ పూజ నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమంలో వెలమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమము నకు పద్మనాయక సంక్షేమ మండలి (మంచిర్యాల) గౌరవ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు శ్రీ నడిపెల్లి దివాకర్ రావు గారు, బి జె పి నాయకులు శ్రీ గోనె శ్యాంసుందర్ రావు గారు, వెరబెల్లి రఘునాథ్ రావు గారు మరియు సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ యాచమనేని కాశీ రావు గారు, ప్రదాన కార్యదర్శి శ్రీ జనగామ యాదగిరి రావుగారు, కోశాధికారి శ్రీ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు గారు, ఉపాధ్యక్షులు శ్రీ చిట్నేని హన్మంత రావు గారు, సంయుక్త కార్యదర్శులు వంగపల్లి వెంకటకృష్ణ రావు గారు, పొల్సని సత్యనారాయణ రావు గారు మరియు కార్యవర్గ సభ్యులు, గోనె లక్ష్మి మనోహర్ రావు గారు, మట్టపల్లి సుధాకర్ రావు గారు, సాగి రాజేశ్వర్ రావు గారు, వుస్కురి మదన్ మోహన్ రావు, మల్రాజ్ తిరుపతి రావు గారు, మెన్నెని రాజేంద్రప్రసాద్ రావు గారు, వంగపల్లి రవీందర్ రావు గారు, మేచినేని రాంగోపాల్ రావు గారు, సిరికొండ కొండల్ రావు, గౌరవెల్లి అరవింద్ రావు గారు, మాదవరపు రమసునీతమ్ రావు గారు మరియు వెలమ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**జనగామ యాదగిరి రావు,** ప్రదాన కార్యదర్శి,
పద్మనాయక సంక్షేమ మండలి, మంచిర్యాల

# వెలమ అసోసియేషన్, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన భోజన మహోత్సవం

నూతనంగా ఏర్పడిన రంగారెడ్డి జిల్లా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 13 ఆదివారం డిసెంబర్ 2020 నాడు ఘనంగా కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని వనస్థలిపురం నందు గల మహవీర్ హరిణి వనస్థలి జింకల పార్కు లో ఆహ్లాదకరమైన వాతావరణంలో అట్టహాసంగా, ఉత్సాహభరితంగా భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. మొదట ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళామణులు భక్తి శ్రద్ధలతో తులసి మరియు ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత కమీటీ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తదనంతరం అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ శ్రీ పోనుగోటి దామోదర్ రావు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వెలమ బంధువుల పరిచయ కార్యక్రమం జరిపారు. ఈ వేడుకలో కూచిపూడి, భరతనాట్యం, జానపద, సినిమా గీతాలు, నృత్యాలు చిన్న పిల్లల నుండి పెద్దల వరుకు పాల్గొని ప్రేక్షకులను వారి ప్రతిభ సామర్థ్యాలతో ఉర్రుతలూగించారు. మధ్యలో వెలమ బంధువు గోన శివ చేసిన బ్రీత్ బాక్సింగ్ మిమిక్రీ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అసోషియేషన్ ఏర్పాటు చేసిన దాండియా కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వెలమ బంధువు సాంస్కృతిక కళాకారుడు పల్లె ప్రవీణ్ (అవిర్నేని ప్రవీణ్ రావు) బృందం వలు సాంస్కృతిక నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు. ఒక వైపు చిన్నారులకు ప్రత్యేకంగా నిర్వహించిన ఆటలతో పార్కు ప్రదేశం అంతా కోలాహలంగా మారింది.

సభా వ్యాఖ్యాతగా వ్యవహరించిన శ్రీ పోనుగోటి దామోదర్ రావు గారు నూతన కమిటీని వచ్చిన బందువులందరికి పరిచయం చేయడం జరిగింది.





తదనంతరం బంధువులందరికి అల్ ఇండియా వెలమ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరం రంగారావు గారు స్పాన్సర్ చేసిన మంచి రుచికరమైన వన భోజనాలు వడ్డించడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన రంగారెడ్డి జిల్లా వెలమ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ గారు సభ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన శాసన మండలి సభ్యులు, మండలి విప్ మరియు అల్ ఇండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గారిని, సూర్యాపేట జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీమతి గుజ్జు దీపిక గారిని, భాజాపా జాతీయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, ఎల్బినగర్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీ పేరాల చంద్రశేఖర్ రావు గారిని, AIVA మాజీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరం రంగారావు గారిని, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్లపల్లి రాంమోహన్ రావు గారిని, నకిరేకల్ ఎంపీపీ శ్రీమతి పోనుగోటి శ్రీదేవి గారిని, ఐవా ప్రధాన కార్యదర్శి పూస్కూరు శ్రీకాంత్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ గారిని మరియు ఎక్సెక్యూటివ్ మెంబర్స్ సురభి చలపతి రావు, సురభి రవీందర్ రావు, కొత్త భూపతి రావు, పోనుగోటి జ్యోతి, అయిలేని నరసింహారావు, బల్మూరి జగన్‌మోహన్ రావు లను వేదిక పైకి ఆహ్వానించడం జరిగింది.

వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ మునుగాల రాఘవేందర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మొదట సభాధ్యక్షులు శ్రీ మునుగాల రాఘవేందర్ రావు గారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వన భోజన మహోత్సవానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మరియు విశిష్ట అతిథిలుగా విచ్చేసిన వెలమ బంధువులకు హృదయపూర్వక నమస్కారం తెలియజేస్తూ, వెలమ అసోషియేషన్ రంగారెడ్డి జిల్లా గా ఏర్పాటు చేయడంలో ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరిస్తూ ఈ

ప్రాంతంలోని వెలమ కుటుంబంలోని దిగువ మధ్య తరగతి విద్యార్థులకు తోడ్పాటునందించడం కోసం, పేద కుటుంబాలకు అండగా ఉండి చేయూతనివ్వడం లాంటివి లక్ష్యంగా పెట్టుకుని, AIVA కు అనుబంధంగా ఉంటూ వారు చేపట్టే ప్రతీ కార్యక్రమాలను, కార్యకలాపాలను ఈ ప్రాంతంలో విస్తరింపచేయడం కోసం కృషి చేస్తుందని తెలియచేసారు. మరియు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వెలమ బంధువుల చిరకాల కోరిక ఫంక్షన్ హాల్ ఒకటి అందని ద్రాక్షలా మారిందని, దానిని సాకారం చేయడం కోసం నూతన కమిటీ పనిచేస్తుందని తెలియచేసారు. నూతన కమిటీ కాల పరిమితి రెండు సంవత్సరాలలోపు ఇక్కడి బంధువుల కోసం ఫంక్షన్ హాల్ సాధించి తీరుతుందని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవరం గోవర్ధన్ రావు గారు గత నాలుగు నెలలుగా అసోషియేషన్ యొక్క రిపోర్టును సభాముఖంగా వివరించారు. వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం వారికి ఫండ్ రైజింగ్ కార్యక్రమాల ద్వారా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా గౌరవ సభాధ్యక్షులు శ్రీ చెన్నమనేని మీనెందర్ రావు గారు ప్రసంగిస్తూ కార్తీక వన భోజన ప్రత్యేకతను విపులీకరంగా వివరించారు. తదనంతరం AIVA ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కిరణ్ కుమార్ రావు గారు, EC మెంబరు శ్రీ సురభి చలపతి రావు గారు, సురభి రవీందర్ రావు గారు మాట్లాడుతూ వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వెలమ వైజయంతి సంచిక ఎడిటర్ ఎర్రాడి దివాకర్ రావు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం వెలమ అసోసియేషన్ చరిత్రలోనే ప్రథమం, ఇంత ఘన విజయాన్ని సొంతం చేసుకున్న రంగారెడ్డి జిల్లా నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ పలు కవితలు, పాటలతో ఆనందింపచేసారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన భాజాపా జాతీయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, ఎల్బినగర్ నియోజకవర్గ ఇంచార్జీ, వెలమ





బంధువు శ్రీ పేరాల చంద్రశేఖర్ రావు గారు ప్రసంగిస్తూ అతి తక్కువ జనాభా కలిగి ఉండి నాయకత్వానికి మారుపేరుగా వెలమలు మారారని మరియు దానిని సాకారం చేస్తూ మన వెలమ బంధువు కేసిఆర్ గారు ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని, అందరు అదే మార్గంలో పయనించి మన పూర్వీకులు మనకిచ్చిన విలువలను కాపాడాలని కోరారు. సూర్యాపేట జడ్పీ చైర్మన్ శ్రీమతి గుజ్జ దీపిక గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ మధ్య కాలంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం లేదని, తాను మొట్టమొదటి సారి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నానని, చాలా బాగా నిర్వహించినందుకు వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నకిరేకల్ – ఎంపీపీ శ్రీమతి శ్రీదేవి గారు మాట్లాడుతూ కమిటీ సభ్యులు మరియు ఇక్కడికి వచ్చిన వెలమ బంధువుల ఆకాంక్షను గ్రహించానని. ఇక్కడి వారికి ఒక ఫంక్షన్ హాల్ ఉంటే బాగుంటుందని, కనుక తాను ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు 50000/– రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని ఉద్వేగంగా ప్రకటించడంతో సభా ప్రాంగణం అంతా కరతాళ ధ్వనులతో మారుమోగిపోయింది. AIVA మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్లపల్లి రాంమోహన్ రావు గారు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం గురించి నా వద్దకు వచ్చినప్పుడు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం అవుతుందని గ్రహించలేదని, కమిటీ సభ్యుల కృషికి బంధువుల నుండి విశేషమైన స్పందన రావడం చాలా సంతోషాన్నిచ్చిందని, ఈ కార్యక్రమానికి కార్యరూపం ఇచ్చిన వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ మునగాల రాఘవేందర్ రావు గారికి మరియు కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియచేసారు. ఫంక్షన్ హాల్ కు సంబంధించి తాను ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో చాలా కృషి చేశామని సాగర్ రోడ్డులో గల కొన్ని భూములను కూడా పరిశీలించి ప్రతిపాదనలు పంపామని, కొన్ని కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదని అన్నారు. భూమి ఉన్నట్లయితే





నిర్మాణం చేసుకోవడం పెద్ద సమస్య కాదని మనంమందరం ముందుకు వచ్చి నిర్మాణం చేసుకోవచ్చు అని తెలిపారు. భూమి కేటాయింపు కోసం నేను తప్పకుండా కృషి చేస్తానని, అలాగే ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం తన వంతుగా 50 లక్షలు విరాళం ప్రకటించారు.

AIVA మాజీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరం రంగారావు గారు ప్రసంగిస్తూ గత రెండు పర్యాయాలుగా ఈ ప్రాంతంలో ఫంక్షన్ హాల్ కోసం భూమి కేటాయింపు ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, తాను కూడా గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరు తో కలిసి భూములను పరిశీలించానని కానీ దురదృష్టవశాత్తు ఆ కలెక్టర్ గారు బదిలీపై వెళ్ళిపోవడంతో అది అంతటితో ఆగిపోయిందన్న విషయం వివరించారు. తాను గతంలో శ్రీశైలం చౌల్ట్రీ నిర్మాణాన్ని ముందుండి నడిపించానని ఇప్పుడు ఈ ప్రాంతంలో ఫంక్షన్ హాల్ కోసం కూడా కృషి చేస్తానని అలాగే భూమి కేటాయింపు జరిగాక నిర్మాణ బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఇంతలా విజయవంతం అవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఈ కార్యక్రమంలో తాను భాగస్వామిని అయినందుకు ఎంతో గర్వపడుతున్నానని తెలియచేసారు. వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కార్తీక వన భోజన మహోత్సవానికి శ్రీ మాధవరం రంగారావు గారు భోజన సదుపాయానికి దాతలు వ్యవహరించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి సభ్యులు, విప్ మరియు అల్ ఇండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గారు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా వేదికగా వెలమ బంధువులు చాలా త్వరితగతిన వృద్ధి చెందుతున్నారని, వివిధ జిల్లాల నుండి ఇక్కడకు వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఒక బలమైన సామాజిక వర్గంలో వృద్ధి చెందుతున్నారు అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అందరు ఒకే వేదికపై కలుసుకుని ఐక్యంగా కలిసిమెలిసి ఉండాలని కోరారు. తాను AIVA ఎలక్షన్స్ సందర్భంగా ఈ ప్రాంతంలో ఫంక్షన్ హాల్ కోసం హామీ ఇచ్చానని, కాని కొన్ని రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దానిని వాయిదా వేస్తూ వస్తున్నారని, కనుక జాప్యం జరుగుతోందని వివరించారు. తాను ఇంకా 6 నెలల పాటు ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగడానికి సమయం ఉంది కాబట్టి, అంతలోపే స్థలం కోసం తీవ్రంగా కృషి చేస్తానని లేని పక్షంలో నేను శాసన మండలి సభ్యుడిగా కూడా ఉన్నాను కాబట్టి తప్పకుండా స్థలం కేటాయింపు ప్రక్రియను తరువాత కూడా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం అనంతసాగర్ గ్రామ వాసి పగిడిమర్రి రాంచదర్ రావు గారి సతీమణి గుండె ఆపరేషన్ కోసం సభాముఖంగా దాతలు విరాళాలు ప్రకటించారు. అప్పటికప్పుడు దాదాపు 60000/- రూపాయలు బంధువుల నుండి సమకూరగా, రంగారెడ్డి జిల్లా, వెలమ అసోసియేషన్ తరఫున లక్ష రూపాయల విరాళం ప్రకటించింది. అలాగే శ్రీ మాధవరం రంగారావు గారు 50000/- ఆర్థిక సహాయం, సూర్యాపేట జడ్పీ చైర్మన్ శ్రీమతి గుజ్జ దీపిక గారు 25000/- విరాళంగా ప్రకటించారు. శ్రీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గారు భాధిత కుటుంబానికి అండగా ఉంటానని, నీమ్స్ వైద్యులతో మాట్లాడి చికిత్సకు ఏర్పాట్లు చేస్తానని తెలియచేసారు. తదనంతరం ఆట పాటలలో గెలుపొందిన చిన్నారులకు, మహిళలకు, పెద్దలకు బహుమతులను అందించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన బంధుమిత్రులతో పాటు, నల్గొండ జిల్లా వెలమ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తూముల రవీందర్ రావు గారు కూడా పాల్గొన్నారు. ముఖ్య అతిథులను వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా





పూస్కూరు శ్రీకాంత్ రావు, బల్మూరి జగన్‌మోహన్ రావు, అయిల్నేని నరసింహా రావు

వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ మునుగాల రాఘువేందర్ రావు మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ముఖ్య అతిథులకు, విశిష్ట అతిథులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన శ్రీ మాధవరం రంగారావు గారికి, శ్రీ పొట్లపల్లి రాంమోహన్ రావు గారికి, శ్రీ మక్కపాటి శ్యామ్ రావు గారికి వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా, తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేయడానికి కృషి చేసిన వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా గౌరవ సభాధ్యక్షులు శ్రీ చెన్నమనేని మీనెందర్ రావు గారు, ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటేశ్వర రావు గారు, బోయినపల్లి రేణు రావు గారు, వెలగపురి వెంకటేశ్వర రావు గారు, చీఫ్ అడ్వైజర్ శ్రీ పొనుగోటి దామోదర్ రావు గారు, లీగల్ అడ్వైజర్ శ్రీ వేనపల్లి రాంకిషన్ రావు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవరం గోవర్ధన్ రావు గారు, కోశాధికారి శ్రీ మాధవరం మురళీధర్ రావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు గారు, కల్చరల్ సెక్రటరీ శ్రీ తెడ్లపల్లి శ్రీధర్ రావు గారు, జాయింట్ సెక్రటరీలు శ్రీ మాధవరం రవీందర్ రావు, నాగవరం వెంకటేశ్వర రావు, దొంతినేని మహేందర్ రావు గార్లకు, EC మెంబర్లు పోనుగోటి కిషన్ రావు, నాగులవంచ వెంకటేశ్వర రావు, బోయినపల్లి సంజీవ రావు, నాగవరం రవీందర్ రావు, పగిడిమర్రి తిలక్ రావు, నాగులవంచ ముత్యం రావు, పొనుగోటి రవీందర్ రావు, బోయినపల్లి లక్ష్మణ్ రావు గార్లకు, అడ్వైజరీ కమిటీ మెంబర్స్ శ్రీ పొనుగోటి దామోదర్ రావు, సురభి రాజేశ్వర్ రావు, తాళ్ళపల్లి ప్రభాకర్ రావు, బోయినపల్లి రంగారావు, బోయినపల్లి కిషన్ రావు గార్లకు మరియు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.



# చిరస్మరణీయులు శ్రీ యాచమనేని వెంకటేశ్వర్ రావు గారు



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వెలమ బంధువులందరికి సుపరిచితుడు, సంఘ అభ్యున్నతి కోసం తన వంతు కృషిని చిత్త శుద్ధితో కలిపిన కరీంనగర్ వాస్తవ్యులు శ్రీ యాచమనేని వెంకటేశ్వర్ రావు గారు 31 జూలై 2020 రోజున స్వర్గప్రాప్తి నందినారు. సన్నిహితులందరూ ప్రేమగా 'కొడిమ్యాల వెంకన్న' గా పిలుచుకునే వీరు 1947 సం॥ భోగి పండుగ రోజున (తేది. 13-01-1947) కొడిమ్యాల వాస్తవ్యులు శ్రీ యాచమనేని గోపాల్ రావు సుశీలమ్మ దంపతులకు ఏకైక సంతానంగా జన్మించివారు. వీరి యొక్క విద్యాభ్యాసము పదవ తరగతి వరకు కొడిమ్యాలలో, పియుసి కరీంనగర్‌లో జరిగింది. ఆ తర్వాత మాధాపూర్ ఆదిలాబాద్ జిల్లా వాస్తవ్యులైన శ్రీమతి సువిత గారితో వీరి వివాహం జరిగింది.

వీరిది ఆదర్శవంతమైన అన్యోన్య దాంపత్యం, వీరు ఎల్లప్పుడు సన్నితుల, స్నేహితుల మరియు కుటుంబ సమస్యలు పరిష్కరించడంలో సహాయం చేయడంలో, సలహాలిచ్చి మంచి దారిని చూపెట్టడంలో ముందు ఉండేవారు. ఎల్లప్పుడు అందరి శ్రేయస్సు గురించి తపించే వెంకన్నగారు రెండు పర్యాయములు కరీంనగర్ వెలమ సంఘంలో సభ్యులుగా ఉంటూ సంఘానికి తమ వంతు కృషి చేసియున్నారు. తన స్వగ్రామములో అత్యంత విలువైన భూమిని ప్రభుత్వ కార్యాలయములకు ఉచితంగా దానం చేసిన మహనీయుడు.

ఈ దంపతులకు ముగ్గురు కుమారులు, పెద్ద కుమారుడు శ్రీ యాచమనేని రాంమోహన్ రావు, కోడలు శ్రీమతి సంధ్య వీరు వృత్తిరీత్యా సాఫ్ట్‌వేరు ఉద్యోగము అమెరికాలో 20 సంవత్సరములు పనిచేసి ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడ్డారు. వీరికి ఒక కమారుడు, ఒక కుమార్తె.

రెండవ కుమారుడు శ్రీ యాచమనేని చంద్రమోహన్ గారు (కిరణ్‌రావు) కోడలు శ్రీమతి స్వప్న. వీరికి ఒక కుమారుడు వీరి వృత్తి వ్యాపారం, ప్రస్తుతం హైదరాబాదులో స్థిరపడ్డారు.

మూడవ కుమారుడు శ్రీ యాచమినేని కృష్ణ మోహన్ రావు గారు కోడలు శ్రీమతి వేదిక, వీరికి ఒక కమారుడు ఒక కమార్తె. వీరి వృత్తి వ్యాపారం కరీంనగర్ వీరు ప్రస్తుతం కరీంనగర్‌లో స్థిరపడ్డారు.

వెంకటేశ్వర్ రావు గారు ఇరుకుల్ల గ్రామములో గల పద్మనాయక వెలమ వృద్ధుల ఆశ్రమము ఏర్పాటుకు తనవంతు కృషిచేసియున్నారు. మరియు పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్‌లో రెండు పర్యాయములు క్రియాశీలక సభ్యులుగా ఉండి పేద విద్యార్థులకు హాస్టల్ వసతిని అభివృద్ధి పరుచుటలో శ్రద్ధ వహించినారు. పెద్దలతో, పిల్లలతో వారి వయసుకు తగ్గట్టుగా వ్యవహరించడం వీరిలోని విశేషమైన సుగుణంగా చెప్పవచ్చు.

వారి కుటుంబ సభ్యులు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

– పూస్కూరు శ్రీకాంత్ రావు



# చిరస్మరణీయులు యాచనునేని వెంకటేశ్వర రావు గారు

అతడెందరికో బంధువు
కొందరికి ఆత్మబంధువు
మరికొందరికి స్నేహబిందువు
అతనితో స్నేహం సుమధురం
ఆతని సాంగత్యం-సంతోషం, సంతృప్తి
ముఖంపై చెరగని, కల్మషం లేని చిరునవ్వు
పలుకులో మృధుస్వభావం,
పిలుపులో ఆప్యాయత పలకరింత
అతని వ్యక్తిత్వానికి వన్నె తెచ్చిన మచ్చుతునకలు
ఆ మనిషి నిలువెత్తు మానవత్వానికి నిదర్శనం
ఉన్నట్టుండి ఆకస్మాత్తుగా విలయ తాండవం చేస్తూ
ఉప్పెనలా వచ్చిన గుండెపోటు వారిని తడుతూ
రాసిన మరణశాసనం ఒక చేదు నిజం
31-07-2020 శుక్రవారం రోజున పొద్దున్నే
వార్త వినగానే ఎందరినో దిగ్భ్రాంతి, విషాదం
ఆందరిలోనూ నైరాశ్యం, వైరాగ్యం , నిశ్శబ్ద ఘోష
పుట్టిన మనిషి మరణించక తప్పదు కాని నాలుగు
దశాబ్దాల పరిచయం, బంధుత్వం
అన్నీ మరచిపోయి చెప్పకుండా ఎలా వెళ్లిపోయారు.
ఇల్లు వదిలిపోయినంత సులభంగా ఈ లోకాన్ని వదిలి
వెళ్లి పోయారు. అంతిమ యాత్రలో ఆప్తులు అందరూ
అఖరి చూపుకు నోచుకోకున్నా
వారి నిశ్శబ్దంగా రాల్చిన అశ్రుబిందువులు
అతని కుటుంబ సభ్యులకు ఒదార్పులు ఆతని జ్ఞాపకాలు
చెదరిపోవు, మమకారాలు మాసిపోవు
అతనొక మరణంలేని మనిషి ఇవిగో నీ
కోసం నా రెండు కన్నీటి చుక్కలు ఇవే నేను మీకు
సమర్పించే పుష్పగుచ్ఛాలు.

– సామ మురళి (మిత్రుడు)

# జి.హెచ్.ఎమ్.సి. కార్పోరేటర్‌గా రెండవసారి ఎన్నికైన జూపల్లి సత్యనారాయణ రావు



ఇటీవల జరిగిన జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల్లో కూకట్‌పల్లి 121వ డివిజన్ కార్పోరేటర్‌గా జూపల్లి సత్యనారాయణ రావుగారు గెలిచి విజేతగా నిలిచారు. గడిచిన టర్మ్‌లో కూడా ఇక్కడ గెలుపొందిన వీరు ఈ డివిజన్‌లో వరుసగా రెండవసారి గెలుపొందడానికి తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే కారణమని చెబుతారు. గత ఎన్నికల సమయంలో వారిచ్చిన వాగ్దానాల్లో 90% వరకు నెరవేర్చ గలిగారు, కాలనీల్లో గాని వివిధ వాడల్లో గాని పెండింగ్‌లో ఉన్న పనులను చాలా వరకు పూర్తిగావింపజేసి స్థానిక ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.

నాగర్‌కర్నూల్ జిల్లా బెక్కెం వాస్తవ్యులైన శ్రీమతి & శ్రీ నరసింహ్మారావు గార్లకు 1968లో జన్మించిన వీరు కాలేజీలో ఉన్నప్పుడే నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకున్నారు. డిగ్రీలో ఉన్నప్పుడు ఎ.బి.వి.పి. కొంత అనుభవం సంపాదించారు. గ్రాడ్యుయేట్ అనిపించుకొని 1990లో కూకట్‌పల్లి ప్రాంతానికి వచ్చి కె.పి.హెచ్.బి.లో బి.సి.వై.యమ్. అధ్యక్షులుగా, ఆ తర్వాత కూకట్‌పల్లి మునిసిపాలిటీ అధ్యక్షులుగా పనిచేసి ఓ కొత్త యువనాయకుడుగా వెలుగులోకి వచ్చాడు. అక్కడే రియల్టర్‌గా బిజినెస్ ప్రారంభించి ఈ ప్రాంతానికి చెందిన శ్రీమతి & శ్రీ మాధవరం యాదగిరిరావు గారి పుత్రికయైన శైలజను అర్ధాంగిగా స్వీకరించి బిల్డర్‌గా స్థిరపడి వున్నారు. వీరి కుమారుడు శివ అభిషేక్ మెడిసిన్ చేసి గాంధీ హాస్పిటల్‌లో హెడ్ సర్జన్‌గా చేస్తుండగా కుమార్తె నిహారికరావు యు.కె.లో ఎమ్.బి.ఎ. చదువుచున్నది.

సత్యనారాయణరావుగారు గతంలో రాష్ట్ర వెలమ సంఘంలో రెండుసార్లు కార్యవర్గ సభ్యులుగా, శ్రీశైలం వెలమ చౌల్ట్రీ వైస్ చైర్మన్‌గా, కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. భవిష్యత్తులో వీరు మరో ఉన్నత పదవిని పొంది ప్రజాసేవలో ఉండాలని కోరిక.

– పూస్కూరు శ్రీకాంత్ రావు

# ప్రపంచంలోనే మొట్టమొదటి సమీకృత చిరుధాన్యాల ఆహార ఉత్పత్తి కర్మాగారం – సిరి

పరమహంస పరివ్రాజకులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రసంగం

**ఆపదామప హర్తారం దాతారం సర్వ సంపదాం**

**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం**

మన ఊరి దైవము అయినటువంటి రామచంద్రుడు విజయదశమి సంబంధం కలిగినవాడు. రాముడికీ విజయదశమితో సంబంధం ఉంది మరియు పాండవులకీ విజయదశమితో సంబంధం ఉంది. విజయదశమి పండగ రాముడికి మళ్ళీ కోల్పోయినటువంటి సీతమ్మను సంపాదించుకోవాటినికి ఒక అవకాశం కల్పించింది. పాండవులకి విజయం సాధించడానికి అజ్ఞాతవాసం లోంచి బహిరంగ ప్రదేశంలోకి వచ్చి కనిపించడానికి అవకాశం కలిగించింది. రెండు రకాలగాను కూడా ఈ విజయదశమి చాలా మంచి రోజు. మన ఊరికి ఈవేళ విజయదశమినాడు రామచంద్రుడి యొక్క ఛాయలో ఈ పోత్‌గల్ గ్రామంలో తిరిగి మల్లి అజ్ఞానంలోకి పోయినటువంటి మన సహజతని (ప్రకృతి యొక్క రంగుని రుచిని వాసనని పైకి తీసుకువచ్చే అంటే అజ్ఞాతంలోంచి మల్లి జ్ఞాతంలోకి తీసుకువచ్చే టటువంటి కోల్పోయిన మన వారసత్వ పరంపరని) తిరిగి మళ్ళీ ఒకసారి పునః ప్రకాశింపచేసే ఒక అద్భుతమై నటువంటి ఉద్యమాన్ని ప్రారంభించిన "సిరి"కి ఈవేళ మన ఊరిలో భూమి పూజ కార్యక్రమం జరిగింది.

దీనికి నిర్వాహకులు అయినటువంటి శ్రీమాన్ శ్రీరంగారావుగారికి, దీనిని ప్రధానంగా వెనక ఉండి నడిపించేటటువంటి శ్రీమాన్ భార్గవ్ కి, ముందు ఉండి



దీనిని నడిపించేటటువంటి శ్రీమాన్ శశిధర్ కి కూడా మేము అనేక అనేక మంగళాశాసనాలు చేస్తున్నాము. ఇద్దరు కూడా మంచి యువకులు, మంచి జ్ఞానం కలిగిన వాళ్ళు, తమకుండే జ్ఞానాన్ని పది మందికి పంచాలి ఆరోగ్యాన్ని సమాజానికి అందించాలి అనే ఒక తపన కలిగిన వాళ్ళు. అలాంటి తపన ఎవరిలోనైతే ఉంటుందో వారు నిజానికి సమాజానికి అద్భుతమైన ఉపకారం చేయగలుగుతారు. శ్రీమాన్ భార్గవ్ కి శ్రీమాన్ శశిధర్ కి కూడా తపన లోపల ఒక అగ్ని గోళంలాగా మండుతోంది. దానికి శ్రీరంగారావుగారు తన భూమి ఇచ్చి మంచి చేయూత ఇస్తున్నారు. వారికి మేము మంగళాశాసనాలు చేస్తున్నాము. అలాగే ఈ ఉద్యమానికి వారి యొక్క సహకారాన్ని అందిస్తూ ఇది ముందుకు రావడానికి తోడ్పడుతున్న బోయినపల్లి వినోద్ గారికి, కొండూరు రవీందర్ రావు గారికి, తన్నీరు బాపూరావు గారికి మేము మంగళాశాసనాలు చేస్తున్నాము. మా మనస్సులో పోతుగల్ ఒక చెరగని ముద్ర వేసుకుంది.

ఈ మధ్యకాలంలో శశిధర్, భార్గవ్ ఇద్దరినీ కూడా మేము కలిసాం. వారు చేయదలచుకున్నటువంటి రూపు రేఖల్ని మాకు చక్కగా వివరించి చూపించారు. చాలా ఆశర్యం వేసింది మాకు. మన చిరంజీవి శశిధర్ ఇప్పుడు మన అందరికి కూడా ఒక పెద్ద సైన్టిఫిక్ పేపర్ ప్రెసెంట్ చేసాడు. నిజానికి ఆయన చెప్పిన అన్ని విషయాలు కూడా చాలా చాలా విలువైన విషయాలు. అంతర్జాతీయంగా చాలా విలువైన విషయాలు. అయితే మనకి వాటిని అర్థం చేసుకోవడానికి నెల రోజులు ఆయన దగ్గర పాటలు నేర్చుకుంటే తప్ప మనకి అర్థం కాదు. అంత పెద్ద నిఘాడమైనటువంటి విషయాన్ని ఆయన చాలా సంక్షిప్తంగా సుమారు ఒక గంటలో చెప్పేటటువంటి ప్రయత్నం చేసాడు. ఇందులో ఆయన చెప్పిన విషయంలో ముఖ్యంగా మనం గమనించాల్సింది ఏంటంటే ఎలాంటి ఆహారం మనం తీసుకుంటామో మనం అట్లా తయారవుతాము. ప్రకృతిని మనము సహజంగా అట్టే పెడితే ప్రకృతి కూడా మనకి మంచి ఆహారాన్ని అందిస్తుంది. అతి ఆశతోటి మనం దాన్ని ఎదో చెయ్యాలి అని ప్రయత్నం చేస్తే అది తన సహజ ప్రవృతిని




కోల్పోవడమే కాకుండా మన సహజతను కూడా పాడు చేస్తుంది. మనము రకరకాలుగా బానిసలూ అయేటటువంటి స్థితిలోకి తోసి పారేస్తుంది. ఇది ఆయన చెప్పిన సారాంశము.

ప్రకృతిని మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. మీరు చిన్నపుడు ఒక కథ వినుంటారు. "బంగారు గుడ్లు పెట్టే బాతు కథ". ఈ కథలోని బాతు రోజుకి ఒక బంగారు గుడ్డు పెట్టేది. కానీ రోజు ఆ గుడ్డు తీసుకునే రైతుకి ఒక ఆశ కలిగింది. అది ఇచ్చే దాంట్లో అతనికి తృప్తి కలగలేదు. కాబట్టి, మరుసటి రోజు ఆ బాతు బంగారు గుడ్డు పెట్టినప్పుడు, రైతు దాన్ని పట్టుకుని, పదునైన కత్తితో మెడను నరికి, దాని శరీరాన్ని తెరిచి చూసాడు. చుట్టూ రక్తం తప్ప మరేమీ లేదు మరియు ఏ గుడ్డు యొక్క జాడ లేదు. అతని జీవితం రోజుకు ఒక గుడ్డుతో సజావుగా సాగుతూ ఉండేది, కానీ ఇప్పుడు, అతనే తన జీవితాన్ని ఘోరంగా మార్చుకున్నాడు. అతని దురాశ యొక్క ఫలితం ఏమిటంటే, అతను చివరికి ఒక నిరుపేదవాడు అయ్యాడు. ఈ కథ యొక్క సారంశము ఏంటంటే మానవుడు ఒక్కడే సమాజములో అతి ప్రమాదకరమైనటువంటి ప్రాణి. సింహాలు, నక్కలు, తోడేలు, పులులు లాంటి జంతువులు కావు. నీళ్లు మనకి జీవనాన్ని ఇస్తాయి. మరి ఆ నీళ్లలో మురికిని కలిపేది మనమే. చెట్లు మనకి పోషణని ఇస్తాయి. మరి ఆ చెట్లని నాశనం చేసేది మనమే. గాలి మనకి ప్రాణం పోస్తుంది. మరి ఆ గాలిని కలుషితం చేసేది మనమే. నేల మనకి పంటలు పండించి ఇస్తుంది. మరి ఆ నేలను రకరకాలుగా రసాయనాలు కలిపి నాశనం చేసేది ఎవరు? అది కూడా మనమే.

చెట్లని, పక్షుల్ని, మనుషుల్ని, గాలిని, నీరును, నేలను మొత్తం అంతా ప్రకృతిని సృష్టించింది భగవంతుడు అయినప్పుడు ఒక్క మానవ సేవయే మధవ సేవ అంటే దేవుడు సంతోష పడతాడా? మరి చెట్లని, నేలని, గాలిని, నీరుని, పంటల్ని పాడు చేసి ఒక్క మానవ సేవయే మాధవ సేవ అంటే భగవంతుడు సంతోశంగా ఎలా ఉంటాడు. ఈ (మనిషి ఒక్కడే బాగుండాలి) భావజాలం మనల్ని పాడు చేసింది. మనిషి ఒక్కడే బాగుంటే చాలు మిగితావి పాడయిపోయిన పర్వాలేదు అనే ఆలోచన ఎప్పుడైతే మొదలైందో అప్పుడే మనిషి యొక్క పతనం ప్రారంభం అయింది. మనవల్ల మనం ఎప్పుడు బాగుపడం. నేల బాగుంటే బాగుపడతాం, నీరు బాగుంటే బాగుపడతాం, చెట్లు బాగుంటే బాగుపడతాం, పక్షులు పశువులు బాగుంటే మనం బాగుపడతాం. ఇవి అన్ని బాగుంటేనే మనము బాగుపడతాము. ఎప్పుడైతే పాశ్చాత్యుల ప్రభావం మన దేశం మీద పడిందో ఈ భావజాలానికి మనలో బీజం వేసారు వాళ్లు.

ఇప్పుడు మన శశి, భార్గవ్ మనము ఏది కోల్పోయామో మళ్ళీ అది పునః పైకి తెచ్చే ఒక ఆరంభం వాళ్ళు చేస్తున్నారు. ఇది మానవాళికి చాలా శుభ పరిణామం. ప్రకృతిని మనం చాలా రకాలుగా పాడు చేసుకుంటున్నాము. ఇప్పుడే మన శశిధర్ చెప్పినట్టు రసాయనాలు, పురుగు మందులు, జన్యు మార్పిడి పంటలు ఇలా అనేక రకాలుగా పంటలను పాడు చేసి అదే ఆహారాన్ని మనము తింటున్నాము. ఆలా తింటే మన శరీరము కూడా పాడైపోతుంది. ఇదివరకి 80 ఏళ్ళు వచ్చినా కూడా ఆ వ్యక్తి చకచకా నడుచుకుంటూ వెళ్ళేవాడు. గ్రామాల్లో ఉండే వాళ్లకి ఈ విషయం ఇంకా బాగా తెలుసు. మరి ఇప్పుడు






కూర్చుంటే లేవలేని పరిస్థితికి చేరుకున్నాము. మరి మనల్ని మనం బాగు చేసుకుందామా లేదా నాశనం చేసుకుందామా?

ఒకప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో కేవలం వర్షాధారంగా ఉండేటటువంటి నేలలకి ఒక భగీరథ ప్రయత్నం చేసి ఇప్పుడు స్వతంత్రంగా నీటిని ఇవ్వగలిగే వంటి స్థితిని మన కెసిఆర్ గారు తీసుకువచ్చారు. నీటి వనరులు చాలా గ్రామాల్లో పెరిగాయి. ఇది కృత్రిమంగా క్లౌడ్ సీడింగ్ చేసింది కాదు. ఇది కేవలం ఒక వ్యక్తి యొక్క సంకల్పం ద్వారా సాధ్యం అయింది. మరి పంటల్ని మాత్రం మనము ఎందుకు మార్చుకోలేము. ఏ సహజతని మనము కోల్పోయామో తిరిగి మల్లి ఆ సహజతని మనం తెచ్చుకోవడానికి వీలయ్యేటట్లుగా ఏదో ఒక కృషి సాగించాలి. అందుకే ఇంకా ఇప్పటి వరకు తన సహజతని కోల్పోని చిరుధాన్యాలను ఎంపిక చేసుకొని అక్కడనుంచి ఈ ఉద్యమాన్ని ఆరంభం చేద్దామని మన ఈ "సిరి" ద్వారా మంచి డైనమిక్ యంగ్ బాయ్స్ శశిధర్, భార్గవ్ ఒక సంకల్పం చేసుకున్నారు. మనం అందరం వీళ్లకి మంచి తోడ్పాటు అందించాలి.

మనం ఏవి తినాలి తినాలి అని వేటివైపు ఆకర్షితుల మవుతామో అలాంటి ఆహార పదార్థాలని ఈ చిరుధాన్యాలతో తయారు చేసి ఈ సమాజానికి అందించగలిగితే ఒకరకమై నటువంటి మురికి నీటిని కొంత మంచి నీటితో కడగడానికి అవకాశం ఏర్పాడుతుంది అని మన "సిరి" యొక్క ప్రయత్నం ఒకరకంగా ఇది మహోద్యమం. నీటివల్ల పాడైన పైపును మల్లి నీటితోనే కడగాలి. అలాగే రాకరకలాంటి రసాయనాలతో చెడిపోయిన మన బుద్ధిని, నాలుకని, కళ్లని అంటే ముఖ్యంగా మన ఇంద్రియాల్ని మళ్ళీ శుభ్రం చేసుకునే ఒక ప్రయత్నం చేయాలి. అందుకే పాపం మా శశిధర్ ఇందాక మీకు బోలెడన్ని యదార్థ ఉదాహరణలు చూపించే ప్రయత్నం చేసాడాయన. కోళ్ళ దగ్గర్నుంచి ప్రారంభించి బాగా ఒళ్ళు పెరిగి పోయి నటువంటి ఆ మహిళ (జీన్ నిడిటెక్) చేసినటువంటి కృషిని చెప్పే ప్రయత్నాల్ని ఆయన చేసిందెందుకంటే మనిషి కంటికి బానిస అయ్యి, నాలుకకి బానిస అయ్యి ఎన్ని రకాలయి నటువంటి తనని తానూ నాశనము చేసుకుంటూ సమాజాన్ని నాశనం చేసి ప్రకృతిని నాశనం చేసి జీవితంలో ముందలకి పోతున్నాడో అర్థం చేసుకోవాలని పాపం ఆయన తపన. అయితే ఆయన సైంటిస్ట్ అయినప్పటికీ సైంటిస్ట్ భాషలో మాట్లాడకుండా చాలా కష్టపడి అతను ఇంగ్లీష్ పదాలని జాగ్రత్తగా తెలుగులోకి మార్చి మన మనస్సులోకి ఎక్కించేటటువంటి ఒక అద్భుతమైన ప్రసంగం చేసాడు. అంత మంచి కృషి చేసినందుకు ఆయనను మేము చాలా అభినందిస్తున్నాము.

ప్రకృతి మనకు ఎప్పుడు మేలే చేస్తుంది. ప్రకృతి తల్లి. ఎప్పుడు ఎవరి మీద కన్నెర్ర చేయడం ఉండదు. రాముడికి సీతమ్మకి తేడా ఏమిటీ అని ఆంజనేయ స్వామి చెప్తాడు. లంకలో సీతమ్మని చూడనంతవరకు రాముడు గొప్పవాడని అనుకునేవాడు. కానీ లంకకు వెళ్లి సీతమ్మను ఆ చెట్టు మీద నుంచి మొదటి సారి చూసిన తరువాత సీతమ్మ ఇంత గొప్పదా అని అనుకున్నాడంట. వెంటనే తనకీ ఆశ్చర్యం వేసింది. ఏమిటి రాముడిలో సీతమ్మలో ఈ గొప్పతనం అని బేరీజు వేయడం ప్రారంభించాడు ఆయన.. బాగా లెక్కేసింతరువాత అన్ని చెరి సమానంగా ఉన్నా ఒక్కటి మాత్రం రాముడికంటే సీతమ్మలో ఎక్కువ వుంది అని గ్రహించాడాయన. ఏమిటది అంటే ఆవిడ కళ్ళు నీలి నేత్రాలు. రామచంద్రుడికి అపుడప్పుడు కోపం వచ్చినప్పుడు నేత్రాలు ఎర్రబడే అవకాశం ఉంది, కానీ మా అమ్మ సీతమ్మ కన్ను ఎప్పుడు ఎర్రబడనే ఎర్రబడదు. ఇది తల్లి అండి. ఇది ప్రకృతి అంటే. ప్రకృతి ఎప్పుడు కూడా మనకి హాని చేయాలి అని అనుకోదు. మనం ప్రకృతిని ఎంత నాశనం చేసినా పాపం ప్రకృతి ఇంకా మనిషికి ఏదో ఒక వధంగా మేలు చేయాలనే తాపత్రయపడుతుంది. వీలైనంతవరకు అనుకుంటుంది కానీ దేనికైనా ఒక స్థాయి ఉంటుంది (ఎలాగైతే

పిల్లి తరుముతూ వస్తుంటే ఎలక పరిగెడుతుంటుంది. కానీ ఇంకా పరిగెత్తే అవకాశం లేనప్పుడు ఎలక కూడా వెనక్కి తిరిగి పిల్లి మీద గాండ్రిస్తుంది). అంటే దేనికైనా ఒక సహనశక్తికి ఒక హద్దు ఉంటుంది. మరి ప్రకృతి సహనశక్తిని కూడా మనము నాశనం చేసే స్థాయికి దిగజారిపోయాం ఈవేళ. అప్పుడు ప్రకృతి కూడా ఏమి చేతకాని దశలోకి

వెళ్ళిపోతుంది, అయినప్పటికి కూడా మనకి ఉపకారమే చేస్తుంది. ఇక్కడ మన రాష్ట్రానికి ఇదివరకెప్పుడో నీళ్లు బాగా ఉండేవి కాబోలు కానీ మళ్ళి మంచి నీటి వనరులు తీసుకొద్దాము అని కెసిఆర్ కి ఒక కోరిక కలగ్గానే సహజంగా వచ్చే నీటికే ఇక్కడ ఈ భూమిని ఉపయోగంగా మార్చే స్థాయిని కలిగించాడు. ఇది చాలా సాధారణ విషయం అయినప్పటికీ ఎంత బుద్ధిబలం ఉంటే చేయగలిగినటువంటి పని అది. ఇదే ఇప్పుడు మన శశిధర్ చేసేటటువంటి పనికూడాను.

ప్రకృతిని మనం కాపాడుకోవాలి. ప్రకృతి ద్వారా ప్రాణికోటిని కాపాడుకోవాలి. వాటి ద్వారా మనల్ని మనం కాపాడుకోవాలి. మన కుటుంబాల్ని కాపాడుకోవాలి. కొన్ని లక్షల సంవత్సరాలుగా మన జాతి సాగుతూ వస్తోంది కదా మరి అది మనతో ఆగిపోకూడదు. రెండు వేల సంవత్సరాలు పూర్వం ఆళ్వార్లు చేసుకున్న సంకల్పం ఇది. ఒక వెయ్యి ఏళ్ళ క్రితం రామానుజులవారు చేసుకున్న సంకల్పం ఇది. ఇప్పుడు మళ్ళీ వెయ్యి సంవత్సరాల తరువాత శశిధర్, భార్గవ్ చేసుకున్న సంకల్పం ఇది.

ఇందాక మా శ్రీరంగారావుగారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ చాలా అద్భుతమైనటువంటి సాంప్రదాయిక రీతిలో సభను ప్రారంభించారు. ఇవాళ ఒక పేయాళ్వార్ (మహాయోగి) అనే ఒక మహానుభావుడి పుట్టినరోజు అని ప్రారంభం చేసారు. ఆళ్వార్లు అంటే ప్రకృతిని ప్రేమించిన వాళ్ళు, ప్రకృతిని దైవముగా ప్రేమించిన వాళ్ళు. అందులో ముఖ్యంగా ఇవాళ మనము ఎవరి పుట్టినరోజు అయితే చేసుకుంటున్నామో ఆ మహానుభావుడితోపాటు ఇంకో ఇద్దరు కూడా ఉన్నారండి. వారి పుట్టినరోజు నిన్నా మొన్న, అంటే మూడు రోజులు వరుసగా ముగ్గురి పుట్టిన రోజులు వస్తాయి. వాళ్ళు చెప్పిన సూక్తి ఏంటో వింటే వాళ్ళు ఎంత అవసరమో మీకు తెలుస్తుంది. మొదటి ఆళ్వార్ ఏం చెప్పారంటే "ఈ కనిపించేటటువంటి ప్రకృతి అంతా (చెట్లు, కొండలు, పక్షులు, పశువులు, పురుగులు) ఇవి అన్ని నాకు కనిపిస్తున్నాయంటే సూర్యుడి వల్ల కనిపిస్తున్నాయి, చంద్రుడి వల్ల కనిపిస్తున్నాయి. ఆ సూర్యుడు అనే ఒక దీపంలో, ఆ చంద్రుడు అనే ఒక దీపంలో ఇవి అన్ని కూడా దైవ స్వరూపంగా నేను చూస్తునాను". రెండో ఆళ్వార్ ఏం చెప్పారంటే "ఇది చాలా నిజమయ్యా కానీ నాకు ఇది ఎట్లా తెలిసిందంటే నా దేహం లోపల ఒక దివ్యమైనటువంటి ఒక దీపం ఉంది, జ్ఞానము అనే ఒక దీపం ఉంది. ఈ జ్ఞానం అనే దీపాన్ని నా మనస్సనే ప్రమిదలో నేను వెలిగిస్తున్న. ఇది వెలిగించటం వల్ల నాకు తెలిసింది ఏమిటంటే, ఈ చెట్టు అంత పచ్చగా అందంగా కనిపిస్తుందంటే ఆ చెట్టు లోపల ఉండే జీవుడి వెనకాతల నాలో ఉండే దేవుడే ఉన్నాడు. ఇది ఒక అద్భుత దేహము".

మీరు ప్రపంచంలో అన్నిటికంటే ఎక్కువ ప్రేమించేది ఏమిటో తెలుసా? మీ శరీరమే! మన శరీరాన్ని ప్రేమించినంతగా దేన్నీ ప్రేమించం ఈ ప్రపంచంలో. మీరు దేన్ని ప్రేమించినా మీ శరీరం తరువాతే. కృష్ణదేవరాయలువారి సభలో ఈ ప్రశ్న వేసారట. అందరూ అమ్మ, మనవడు అని సమాధానం ఇచ్చారట. చివరికి తెనాలి రామకృష్ణుడుని అడిగినప్పుడు ఆయన ఈ సమాధానం ఇచ్చారట "మన శరీరాన్ని ప్రేమించినంతగా ఎవ్వడు ఎవ్వర్నీ ప్రేమించరు" అని. నిరూపించవయా అని అందరూ అడిగినప్పుడు ఒక కోతి మీద నిరూపిస్తాను అని చెప్పి ఒక డ్రమ్ముని, రెండు బిందెల్లో నీటిని, ఒక పిల్ల కోతిని ఒక తల్లి కోతిని తీసుకొని రమన్నాడట. ఆ డ్రమ్ములో పిల్ల, తల్లి కోతిని పెట్టి నీరు పోయడం ప్రారంభించాడు. అప్పుడు ఆ తల్లి కోతి పిల్ల కోతిని చేతిలో ఎత్తి పట్టుకుంది. పొట్ట మీదకి నీళ్లు వచ్చేసాయి, మెడ మీదకి నీళ్లు వచ్చేసాయి, నోటి దాకా నీళ్లు వచ్చేసాయి అయినా పిల్ల కోతిని పట్టుకొని ఆ తల్లి జాగ్రత్తగా కాపాడుతుంది. అప్పుడు అందరు తల్లికి పిల్లలంటే ప్రేమ అని కితాబిచ్చారు. తెనాలి రామకృష్ణుడు ఇంకో రెండు బిందెలు పోయామన్నాడండి. తల్లి కోతి యొక్క ముక్కు కూడా మునిగి పోతోంది అని అనుకున్నప్పుడు ఆ పిల్లని కింద వేసి దాని మీద తల్లి కోతి నిలబడిందంట. అంటే దేని మీద ప్రేమ తన శరీరం మీద మించిన ప్రేమ ఎవ్వడికి ఎవరి మీద ఉండదు.. అది తల్లి కావొచ్చు, భర్త, భార్య, పిల్లలు, మనవళ్లు, దేవుడు ఎవరైనా కావొచ్చు. ఈ ప్రకృతి అంతా



కూడా శరీరమే. ఎవరికీ? దేవుడికి! అంటే ప్రకృతిని మనం ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి. శరీరాన్ని ఎంతగా ప్రేమిస్తావో అంతగా ప్రకృతిని ప్రేమించాలి. ప్రకృతిలో ఉండే ప్రతి వస్తువుని మనం ప్రేమించాలి. అంటే వాటికుండే సహజతని పాడయిపోకుండా మనం కాపాడుకోవాలి. ఇది ఆళ్వార్లు రెండువేల ఏళ్ళ క్రితం చెప్పిన మాట. ఈ మాట రామానుజాచార్యులవారికి అద్భుతమైన ప్రేరణ. ఇది మన "సిరి" ఈ కంపెనీ/ ఈ కర్మాగారం పెట్టడంలో లేదా ఆహార ఉత్పతుల్ని తయారు చేసే కృషికి ఈ ఐడియాలజీ (భావజాలం) మూలం. మన వైష్ణవ సంప్రదాయం ఐడియాలజీ అగ్రాసనం వేసి ఏర్పడ్డ సంప్రదాయం . మన పోతుగల్ ఆ వైష్ణవ సంప్రదాయానికి ఒక అద్భుతమై నటువంటి కేంద్రంగా వెలుగొందింది. మన ఊరిలో ఉండేటటువంటి రామాలయం కూడా దానికి ప్రతీక. ఇది కూడా ఒక దివ్య దేశం. ఆ ఐడియాలజీ మన శశిధర్, భార్గవికి కూడా ఉంది. అందుకోసమనే వారు మన రాబోయే తరాలను మనం కాపాడుకోవాలి, మన పిల్లల్ని మనం కాపాడుకోవాలి, మన ఆహారపు అలవాట్లని మనం జాగ్రత్తగా చూసుకోగలగాలి, ఈ

మానవ జాతి మరో పది కాలాలపాటు ముందుకు సాగేటట్లుగా మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని మనం బాగుచేసుకుందాం, ప్రకృతిని మనం కాపాడుకుందాం, ప్రకృతిలో ఇప్పటిదాకా సహజతను కోల్పోకుండా ఉండేటటువంటి కొన్ని పదార్థాలనైనా మనం జాగ్రత్తగా చేసి అవి మనకి ఎట్లాగ ఉపయోగపడతాయో / ఆకర్షించ గలుగుతాయో పాడు చేయకుండా ఎట్లా ఉంచగలుగుతాయో అట్లాగా తయారు చేద్దాం అని ఒక ఉద్యమంలాగా దీన్ని ఆరంభం చేసారు ఈ ఇద్దరు చిరంజీవులు. చాలా సంతోషంగా ఉంది మాకు. ఇలాంటి దానిని ప్రభుత్వాలు నిజానికి ప్రోత్సహించాలి. అయితే ఆ ఐడియాలజీ ఉంటే ప్రభుత్వాలు ప్రోత్సహించగలుగుతాయి. ఈ ఐడియాలజీ వాళ్లలో చొప్పించాల్సిన అవసరం మన అందరికి ఉంది. రైతులుగా ఉండేటటువంటి వ్యక్తులు కూడా ఇది మంచి పని కనుక మనం కూడా అలాంటి వ్యవసాయాన్ని మనం ఆరంభం చేదాం తద్వారా ఇలాంటి వస్తువులు తయారు చేసే ఒక ఉద్యమంలో మనం కూడా తోడు ఉందాము అని మీరు అందరు అనుకుంటే ఆరంభమైపోయినట్టే ఈ ఉద్యమం. మనల్ని చూసి పక్క ఊరి వాళ్ళు ఆరంభిస్తారు. వాళ్ళని చూసి ఆ పక్క ఊరి వాళ్ళు ఆరంభిస్తారు.

మాకున్న ఒక అనుభవము మీకు చెప్పి ఈ ప్రసంగము ముగిస్తాము. సింగపూర్లో 8 ఏళ్ళు ఐ. టి. ఉద్యోగము చేసిన ఒక అమ్మాయి తన స్వస్థలానికి (విశాఖపట్నం ప్రాంతంలో) తిరిగి వచ్చి ఒక ఇరవై ఎకరాల భూమి కొని అందులో సేంద్రియ/ఆర్గానిక్ వ్యవసాయం చేయడం ప్రారంభించింది. పంట చేతికొచ్చేటప్పటికీ హుద్ హుద్ తూఫాను వచ్చింది. అది వచ్చినప్పుడు అందరు రైతులు ఆ ఊరిలో నష్టపోయారు. కానీ ఏ ఎరువులు వేయకుండ, ఏ పురుగుల మందులు వాడకుండ వ్యవసాయం చేసినటువంటి ఆ అమ్మాయి పొలంలో చెరుకుగడలు, వరి, అరటి పంటలకు ఎలాంటి నష్టము వాటిల్లలేదు. ఇది చూసి చుట్టుపక్కన ఉన్న రైతులందరూ ముక్కున వేలేసుకున్నారు. ఆ తరువాత అమ్మాయికి ఆచార్య ఎన్.జి. రంగ యూనివర్సిటీలో బోర్డు మెంబర్ షిప్ ఇచ్చారు.

ఈ అనుభవం ఎందుకు చెప్పానంటే మనం ప్రకృతిని జాగ్రత్తగా కాపాడుకోగలిగితే ఆ ప్రకృతి తనకి ఉండే సహజ శక్తితోటి మనల్ని కూడా పది కాలాలపాటు మంచి వ్యాధినిరోధక శక్తి పెరిగేటట్లుగా తయారు చేస్తుంది. మీరు వ్యాక్సిన్ కోసం వెతకనక్కర్లేదు, అసలు వ్యాధులు కోసం భయపడక్కర్లేకుండా ఉండగలిగే శక్తివంతులుగా తయారు చేస్తుంది "ఆహారమే". పాడు చేసేది ఆహారమే బాగు చేసేది కూడా ఆహారమే. ఆహారాన్ని ఇచ్చే ప్రకృతి మీద మన దృష్టి ఉంటే మనం బాగు పడినట్లే. ఇది మనకి వేదాలు చెప్పాయి. ఆహారమే జీవాతువు ఆహారమే మృత్యువు కూడా. ఇప్పటిదాక దాన్ని మృత్యువుగా మార్చి ప్రపంచం అంతా అందిస్తోంది కెమికల్స్ ద్వారా పెస్టిసైడ్స్ ద్వారా ఫెర్టిలైజర్స్ ద్వారా. దాన్ని మళ్ళీ జీవాతువులాగా తయారుచేయాలనేది మన "సిరి" యొక్క సంకల్పం. అందులో ప్రధానంగా చిరుధాన్యాల ద్వారా దీన్ని ఫోకస్ చేసి దాన్ని తీసుకురావాలి అనేటటువంటి ఉద్యమం ఇక్కడ ఆరంభం చేసారు. చాలా బాగుంది. ఇది బాగా జరగాలి. మంచిగా జరగాలి. మంచి ఏది మనకి తెలిసినా పది మందికి చెప్పండి. ఈ ఉద్యమంలో మనం అందరం కూడా ఈ చిరంజీవులకు తోడుండి దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్దాం అని ఆశిస్తూ మీకు అందరికి అనేక మంగళాశాసనాలు చేస్తున్నాము. దీనికి ప్రోత్సహించే టటువంటి పెద్దలందరికీ కూడా అనేక అనేక మంగళా శాసనాలు చేస్తున్నాము.

మన ఊరి రాముడు యొక్క అనుగ్రహంతోటి ఈ మహోద్యమం మరింత సమర్థవంతంగా ఆరోగ్యవంతంగా ప్రపంచ స్థాయికి చేరుగాక అని మేము మంగళాశాసనాలు చేస్తూ జై శ్రీమన్నారాయణ!

# మన సమాజంలో ఉదయిస్తున్న మరో యువ కిరణం NEET మెడిసిన్‌లో సీటు సాధించిన బొంగు అదిత్



కృషితో నాస్తి ధుర్భిక్షం. చదువుల తల్లి సరస్వతీ మాతను నమ్ముకున్న వారు వమ్ము కావడం అనేది లేదు. ఇందుకు నిదర్శనంగా మన డాక్టర్ బొంగు కేశవరావు గారి కుటుంబం. డాక్టర్ గారు వారి నాన్న గారి పేరుపై స్థాపించిన బొంగు భీమారావు హాస్పిటల్ దినం దినం ఎదుగుతూ ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించు కుంటూ గత 35 ఏళ్ళ నుండి అభివృద్ధి చెందుతూ వస్తున్నది. డా॥ కేశవరావు గారి ధర్మపత్ని, డా॥ నిర్మలగారు వారి పెద్ద కుమారుడు డా॥ విపిన్, ఎమ్.ఎస్. ఆర్థో (హ్యాండ్ సర్జన్), డా॥ విపిన్ గారి ధర్మపత్ని డా॥ జానకిగారు, ఎమ్.ఎస్., గైనకాలజి, డా॥ దంపతుల రెండవ కుమారుడు డా॥ సందీప్, ఎమ్.డి. జనరల్ మెడిసిన్, డా॥ సందీప్ గారి సతీమణి డా॥ నివేదిత, ఎమ్.డి., పీడియాట్రిక్స్, డా॥ కేశవరావు గారి కూతురు డా॥ ఇందూశ్రీ, ఎమ్.డి., ఫ్యాతాలజీ, డా॥ ఇందూశ్రీ గారి భర్త గారు డా॥ చంద్ర శేఖర్ రావు గారు, ఎమ్.డి. రేడియోలాజి, వీరు ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీ జువ్వాడి మదన్‌మోహన్‌రావు గారి కుమారుడు. ఈ విధముగా డా॥ కేశవరావు గారి కుటుంబంలో 8 మంది డాక్టర్ వృత్తిలో రాణించు చున్నవారే.

మన సమాజములో ఆ కుటుంబం లాంటి కుటుంబం తెలంగాణలో మరొకటి లేదేమో! ఆ కుటుంబం నుంచి మొగ్గతొడుగుతున్న మరో పుష్పం మన యువతేజం 598 ర్యాంకుతో అపోలో మెడికల్ కాలేజీలో మెరిట్ సీటు సాధించుకున్న బొంగు అదిత్. డా॥ జానకి, డా॥ విపిన్ గార్ల కుమారుడు. ఈ చిరంజీవి డా॥ నిర్మల కేశవరావు గార్ల మరియు స్వర్గీయ డా॥ పొనుగోటి జగన్నాథరావు శ్రీమతి మనిమాల గార్ల మనుమడు మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ శ్రీ గంద్ర వెంకటేశ్వరరావు - సరోజనమ్మగార్ల పుత్రిక అయిన డా॥ నిర్మల గారి మనుమడు.

చిరంజీవి అదిత్ తన 8వ ఏటనే భగవద్గీత రెండవ అధ్యాయమును ధారాళంగా పుస్తకం చూడకుండా మొత్తం శ్లోకాలను కంఠస్తం చేసిన బాల మేధావిగా అప్పుడు పేరు గాంచాడు. 18 ఏళ్ళ చిరంజీవి అదిత్ NEET (National Eligibility cum Entrance Test) లో 598 స్టేట్ ర్యాంకు సంపాదించుకున్నాడు. చిరంజీవి అదిత్ జ్ఞాపకశక్తి అమోఘం. చిరంజీవి అదిత్ కూడా వాళ్ళ అమ్మ నాన్న, బాబాయి, పిన్నమ్మ, మేనత్త వారి భర్త, తాత నానమ్మ లాగా డాక్టర్ చదివి అందులో నిష్ణాతుడై సమాజ సేవకు అంకితమై ప్రజ్వలంగా వెలగాలని, బొంగు కుటుంబంలో తలమానికంగా నిలువాలని ఆకాంక్షిస్తూ... భగవంతుడు ఆ కుటుంబాన్ని చల్లగా చూడాలని కాంక్షిస్తూ...



# పద్మనాయక వెలమ సంఘం - కరీంనగర్

పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో తేది. 25-10-2020 ఆదివారం రోజున విజయదశమి సందర్భముగా పద్మనాయక కళ్యాణ మండపములో దుర్గామాత పూజ, శమీపూజ, ఆయుధపూజ నిర్వహించబడినది.

కోవిడ్ నిబంధనలను అనుసరించి కమిటీ మెంబర్లతో పూజ నిర్వహించడమైనది. ప్రతి సంవత్సరము ఎంతో ఘనంగా నిర్వహించబడే విజయదశమి ఈ సంవత్సరం పూజను యధావిధిగా చేయడము కొరకు కమిటీ మెంబర్లచే నిర్వహించబడినది.

ప్రజా పాలనలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన పద్మనాయక వెలమ కులానికి చెందిన వారము. మనం మన పెదలు 1953లో ఎంతో ముందు చూపుతో మహిళలు విద్యావంతులు కావాలనే కాంక్షతో కరీంనగర్ పట్టణంన మారుమూల ప్రాంతాల నుండి వచ్చే మహిళా విద్యార్థినులకు తగిన వసతి సౌకర్యాలు కల్పించటం కోసం మనం ఇప్పుడు ఎంతో గర్వంగా చెప్పుకుంటున్న 'పద్మనాయక బాలికల వసతి గృహం' స్థాపించారు. ప్రయాణ, రవాణా సౌకర్యాలు గాని, ప్రసార మాధ్యమాలు గాని, ఫోన్లు గాని లేని కాలంలో ఈ వసతి గృహం తగిన సౌకర్యాలతో ఏర్పాటు చేసి ఎందరో బాలికలు విద్యావంతులు కావడానికి దోహదపడింది. కేవలం వెలమ కులానికి చెందిన వారే కాక ఏ కులం వారైనను చదువుకోవడానికి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించింది. సేవాభావంతో ఏ విధమైన లాభాపేక్ష లేకుండా ఈ సంస్థ





ఇప్పటి వరకు నిర్వహింపబడుతున్నది. ఈ వసతి గృహం ఏర్పాటు, నిర్వహణ మరెన్నో వసతి గృహాల ఏర్పాటుకు స్ఫూర్తిని కలిగిస్తూ మనకు విశిష్టమైన ఖ్యాతిని తెచ్చిపెట్టింది. అందుకు అప్పటి నుండి ఎందరో పెద్దల సహకారము, సౌజన్యము, దాతృత్వములతో పాటు కార్యవర్గ సభ్యుల నిరంతర నిస్వార్థ సేవాపరాయణత కూడా కారణమని సగర్వంగా చెప్పుకోవాలి.

ముందు ఆలోచనతో పద్మనాయక వెలమ సంఘం కొరకు కృషిచేసిన పెద్దలైన వారందరికీ మనందరి పక్షాన ధన్యవాదాలు తెలుపుదాం.

ఈ సంస్థ క్రమంగా మరికొన్ని శాఖలకు విస్తరించి ఎన్నో సేవలందించే దిశలో దినదినాభివృద్ధి చెందింది. ప్రస్తుతం 1) పద్మనాయక బాలికల వసతి గృహం, 2) పద్మనాయక కళ్యాణ మండపములు 1 & 2, 3) పద్మనాయక ఎ.సి. హాల్ 4) పద్మనాయక వృద్ధాశ్రమము (ఇరుకుల్ల) 5) చలిమెడ విమలాదేవి బాలుర వసతి గృహం 6) హరిశ్చంద్ర స్మశాన వాటిక అను విభాగాలలో మనం సేవలందిస్తున్నాం. సంస్థను మరింత సౌకర్యవంతంగా, సమకాలీనతకు అనుగుణంగా మార్చుకుంటున్నాం...

2018-2020 సంవత్సర కాలంలో సంస్థ నిర్వహించిన కార్యక్రమాలను, అభివృద్ధి పనులను నివేదిక



రూపంలో మీకు సమర్పించు అవకాశం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము.

2018-2020లో చేవట్టిన అభివృద్ధి కార్యక్రమములు ఇరుకుల్ల పద్మనాయక శ్మశానవాటిక యందు 18.5 గుంటల భూమి ఈద శంకర్ రెడ్డి గారిది ఉండెను. ఇట్టి స్థలము మన సంస్థకు కొనుగోలు చేయడమైనది. మొత్తము శ్మశాన వాటిక చుట్టూ ఎవరితో సంబందము లేకుండా కాంపౌండు వాటు నిర్మణము చేయడమైనది. మరియు ఇదే ఇరుకుల్ల గ్రామములో చల్మెడ విమలాదేవి బాలుర వసతి గృహము విద్యార్థులు హాస్టలుకు సరిపోను రానందున నష్టము వాటిల్లినందున అట్టి భవనము అద్దెకు ఇవ్వడానికి మీటింగులో నిర్ణయము తీసుకోవడమైనది. ఇట్టి భవనము తేది. 17-6-2012లో స్థాపించబడినది. ఇట్టి భవనము రెసిడెన్షియల్ స్కూలుకు సరిపోనందున 2 అంతస్తులు నిర్మించి అద్దెకు ఇవ్వడం జరిగింది. ప్రతి నెల సుమారు రూ. 2,30,000/- (రెండు లక్షల ముప్పది వేల రూపాయలు) గవర్నమెంటు ద్వారా అకౌంటులో జమచేయుడము జరుగును. ఇట్టి సదుపాయము వలన సంస్థకు రూ. 27,00,000 (ఇరువది ఏడు లక్షల రూపాయలు) ఆదాయము లభించుచున్నది.

వృద్ధాశ్రమము నందు జనకి ఫీడ్స్ వారి సహాయముతో శ్రీ చల్మెడ ఆనందరావు గారు జనరేటరు సౌకర్యము కల్పించినారు. దానికి దాతలుగా రూ. 3,00,000 (మూడు లక్షల రూపాయలు) చొప్పున ముగ్గురు దాతలు 1) శ్రీ కాసుగంటి మాధవరావు గారు 2) జగన్‌మోహన్ రావు గారు 3) బి.వి.రావు గారు.

ఇట్టి భవన నిర్మాణ ప్రారంభోత్సవము తేది. 29-6-2020 రోజున కరోనా కారణము వల్ల ఆర్భాటముగా జరువలేక పోయినాము. ఇట్టి కార్యక్రమము పాలక మండలిచే ప్రారంభిచబడింది.

బాలికల వసతి గృహములో నూతనుగా బయోమెట్రిక్ మిషను అమర్చనైననది. అంతకు పూర్వము ఉన్న డ్రైనేజి పైపులైపు చిన్నగా ఉండి సరిపోనందున అట్టి దానిని తొలగించి పెద్ద పైపు లైను నిర్మాణము చేయడమైనది.

కళ్యాణ మండములో డ్రైనేజి పైపులైనును చిన్నగా యుండి సరిపోనందున తిరిగి పెద్దగా నిర్మాణము చేయడమైనది.

నూతనముగా మ్యారేజి బ్యూరో సదుపాయము కల్పించనైనది.

ప్రమాదవశాత్తు మరణించి వారికి పద్మనాయక వెలమ సంఘం కరీంనగర్ వారి తరఫున ఒక్కొక్కరికి రూ. 50,000 లు చొప్పున 1) సరిదెన ఆనందరావు 2) గండ్ర రాజేందర్ రావు 3) సాగి లక్ష్మిమనోహర్ రావు 4) జనగామ నర్సింగరావు 5) కొంపెల్లి మల్హార్ రావు 6) యాచమనేని సురేందర్ రావు 7) బల్మూరి రాజేందర్ రావు 8) నందెల్లి ప్రభాకర్ రావు - వీరందరికి చెక్కు రూపేన ఎక్స్‌గ్రేషియా చెల్లించనైననది.

**బల్మూరి ప్రసాద్ రావు**
**ప్రధాన కార్యదర్శి**



# AMAZE DENTAL



**Dr. Nirupama Katikaneni**
B.D.S Dental Surgeon



**Dr. Vikranth Venepally**
Dental surgeon
Fellow ICOI,Diplomate of ICOI

Plot No. 21, 4th floor,
Above Vijetha Super Market,
Gandipet main Road,
Kokapet - 500 075.

+91 6309502430

amazedentalkokapet@gmail.com














**For Appointment Please Call : 6309502430**

# ఆమె అందం



జాబిల్లిలోంచి జాలువారుతున్న వెన్నెల్లా
పూలబుట్టలోంచి రాలుతున్న
సన్నజాజి మొగ్గల్లా
గాజుపాత్రలోంచి ఒలుకుతున్న తేనెలా
గిన్నెలోంచి పొంగుతున్న
చిక్కటి పాల మీగడలా
అందమైన సీసాల్లోంచి జారుతూ
చుట్టంతా పరిమళాలు వెదజల్లుతున్న ఖరీదైన సెంటులా
ఆమె అందం ఆమెలో నిలువెల్లా నిండిపోయి
ఒలికిపోతూ చుట్టుపక్కలంతా
ఆహ్లాద చినుకులతో పులకరింపచేస్తుంది
చెంగున ఎగిరే లేడి చురుకు,
పైనుంచి దుమికే జలపాతపు హోరు
ఆమెలో కలిసిపోయాయా !
ఆకాశంలో వంపుగా ఉండే ఇంద్రధనస్సు సొగసు
మేఘాల మెరుపు ఆమెలో లీనం అయ్యాయా !
అనుకుంటూ, విస్మయంగా, విభ్రాంతిగా
చూస్తూ మైమరచి పోయా !!

# చింతలపల్లి రాఘవరావు వర్ధంతి



వెలమ సంఘం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో చింతలపల్లి రాఘవరావు వర్ధంతి కార్యక్రమాన్ని తేది 25.11.2020 న ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో వారి కుమారుడు శ్రీ C.R. భగవంతరావు గారు, పానుగంటి సతీష్ కుమార్ అధ్యక్షులు, శ్రీహరి రావు కొత్త ప్ర.కార్యదర్శి, కోశాధికారి నాగేశ్వర్ రావు, Org. Sec మురళీధర్ రావు, EC Member T.V.రావు, పెద్దలు అచ్యుత రావు మరియు వెలమ బంధువులు పాల్గొన్నారు.

30 YEARS OF EXCELLENCE and beyond
LIC HFL
LIC HOUSING FINANCE LTD

★ Home Loans ★ Mortgage Loans
★ Renovation ★ NRIs Loans
★ NRIs Mortgage Loans
★ NRIs Commercial Purchase Loans
★ Loans for Professionals
(Doctors, Engineers, CAs etc)
LIC of India and Health Insurance
and SBI, PNB HFL, CanFin Homes Ltd.



Vasudeva Rao Surabhi
Cell: 9059901866, 9959647454

# వి.యన్.ఆర్.సి.సి.హెూమ్‌కు జోగినిపల్లి చంద్రశేఖర్ రావు గారి వితరణ

పెద్దల యెడల ప్రేమ, గౌరవం కలిగియున్న శ్రీ జోగినిపల్లి చంద్రశేఖర్‌రావు వి.యన్.ఆర్. సీనియర్ సిటిజన్స్ హెూమ్‌లో నివసిస్తున్న పెద్ద మనుషులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరిన్ని సులభతరమైన అనుకూల వసతులు కల్పించాలన్న ఉద్దేశంలో తనంతట తాను ముందుకు వచ్చి 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా 'ఐవా' వారి దాతృత్వాన్ని కొనియాడుతూ అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారి అధ్యక్షతన ఉచితరీతిన సత్కరించి కృతజ్ఞతలు తెలిపింది.

కరీంనగర్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన శ్రీమతి జోగినిపల్లి రంగమ్మ, శ్రీ పెద్ద గంగారావు గార్ల పుత్రుడైన చంద్రశేఖర్ రావు గారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అభిమానంతో అగ్రికల్చర్‌లో ఎమ్.ఎస్.సి. అగ్రానమి (విత్తన ఉత్పత్తి) చేసిన ఫలితంగా సీడ్స్‌కు సంబంధించి కంపెనీని నెలకొల్పి అభివృద్ధి పథంలో నడిపించగలిగారు. అందుకే వీరిని సీడ్స్ చంద్రశేఖర్ రావు అనేవారు. ఆవిధంగా 62 ఏళ్ళ వయసు వచ్చే వరకు పనిచేసి పదవీవిరమణ పొందారు.

చంద్రశేఖర్‌రావు గారు గతంలో రాష్ట్ర వెలమ సంఘం కోషాధికారిగా చేసినప్పుడు సంఘాభివృద్ధిలో చేసిన కృషిలో భాగంగా తన ఆధ్వర్యంలో సంఘ ప్రాంగణంలోని భవన సముదాయ లీజు చాలా కాలం నుండి పెండింగ్‌లోనున్న రేట్లను అధిక మొత్తంలో పెంచి సంఘ ఆదాయాన్ని పెంపొందించారు.

వీరి స్వగ్రామం కల్లెడ అయినా ప్రస్తుం మంచిర్యాల జిల్లా, కండమామిడికి మైగ్రేట్ కావడం జరిగింది. ప్రస్తుతం వీరు ఆ గ్రామాభివృద్ధికి భూవిరాళాలు అందించి మంచిపేరు సంపాదించారు. ముఖ్యంగా వీరి సతీమణి ఉధారస్వభావురాలైన శ్రీమతి సుజాత గారి ప్రోత్సాహంతో ధర్మకార్యాలకు, ధార్మిక సంస్థలకు విరాళాలు ఇస్తుంటారు. కోవిడ్ సందర్భంగా కె.టి.ఆర్. గారికి 10 లక్షల విరాళాన్ని కూడా అందిజేశారు.

చంద్రశేఖర్‌రావు దంపతులకు ఇరువురు సంతానం. కుమార్తె సుచరిత, కుమారుడు సుధీర్. సుచరిత తన జీవిత భాగస్వామి కాసాని రవికుమార్‌తో అమెరికాలో కొంతకాలం పనిచేసి ఇండియా వచ్చి తమ ఏకైక పుత్రుడు రిత్విక్‌తో ఇక్కడే స్థిరపడి ఉన్నారు. రవికుమార్ బ్యాంక్ ఆఫ్ అమెరికాలో చేస్తుండగా సుచరిత స్విస్‌బ్యాంక్ బాధ్యతలు







నిర్వహిస్తున్నారు. సుధీర్ అమెరికాలో తన అర్ధాంగి అపర్ణ లక్ష్మితో కలిసి కొంత కాలం పనిచేసి తిరిగి జన్మభూమికి వచ్చి తమ కుమార్తెలు చి॥ రిష్వి, చి॥ అక్షరలతో కలిపి ఇక్కడే స్థిరనివాసులై ఉన్నారు. సుధీర్ డెలైట్ కంపెనీలో ఉన్నత బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ప్రస్తుతం చంద్రశేఖర్ రావు దంపతులు సామాజిక సేవతోపాటు రెండు కుటుంబాల మనవడు, మనవరాండ్లతో ప్రశాంత జీవితం గడుపుచున్నారు.



# శ్రద్ధాంజలి

## కీ॥శే॥ చెన్నమనేని ఆనంద రావు గారు

**మరణం : 10-10-2020**

**గ్రా॥ మల్యాల, మం॥ చెందుర్తి జి॥ రాజన్న సిరిసిల్ల**

మంచికి మారుపేరుగా నిలిచి, అందరి ప్రేమ, అనురాగం,
అభిమానం చూరగొని, స్వర్గస్తులైన మీరు మా నుండి
భౌతికంగా దూరమైనా కూడా మీ జ్ఞాపకాలు మా వెంటే ఉంటాయి.
మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

మీ

**కుటుంబ సభ్యులు** మరియు **బంధుమిత్రులు**

# సకినాల సావిత్రమ్మ



**సకినాలు చేసినా... సర్వపిండి వండినా వాటిల్లో ఉప్పు, కారంతో పాటూ కాస్తంత ఆప్యాయతను కూడా కలుపుతా రేమో ఆమె. అందుకే ఆ పిండివంటలని తిన్నవాళ్లంతా ఆమెని 'సకినాల సావిత్రమ్మ' అంటారు ఇష్టంగా! ఆమె దగ్గర పనిచేసే వాళ్లైతే పెద్దమ్మ' అని ఆప్యాయంగా పిలుస్తారు... హైద రాబాదు చెందిన డెబ్బై ఆరేళ్ల వంగపల్లి సావిత్రమ్మ చేసే పిండి వంటకాలకు సామాన్యుల నుంచి వీఐపీల వరకూ ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే...**

అమ్మాయికి పంపే సారెలో... సావిత్రమ్మ చేసిన పిండి వంటలుంటే పెళ్లికూతురు తల్లికి ఓ భరోసా. వియ్యంకుల వారి నుంచి మాటరాదని. ఇక పండగ రోజుల్లో అయితే సరేసరి... ఇంట్లో చేసుకున్నా సరే ఆమె చేసిన వంటకాలు తింటే అదో తృప్తి అనుకునేవాళ్లు లేకపోలేదు. ఇంట్లో అభిరుచిగా ప్రారంభించిన పిండివంటల తయారీ.. ఓ సంస్థగా మారిన వైను ఎలాంటిదో చెబుతున్నారామె. 'చిన్నప్పుడు ఊళ్లల్లో పండగంటే ఒకటే సందడి. వారం ముందు నుంచే పనులు మొదలయ్యేవి. మేమంతా కలిసి రోజుకొకరి ఇంట్లో పిండివంటలు చేసేవాళ్లం. అలా నాకు వాటి తయారీ అలవాటయింది. నేనేం చదువుకోలేదు. తొమ్మిదో ఏటే పెళ్లయ్యింది. ఇద్దరు అమ్మాయిలు, ఓ అబ్బాయి. మావారు సత్యంరావు కాంట్రాక్టరు కావడంతో వచ్చిపోయే జనంతో ఇల్లంతా సందడిగా ఉండేది. రోజూ ఓ యాభై మందికన్నా వండి వార్చేదాన్ని. మనుమల చదువుల కోసం పాతికేళ్ల కిందట మా సొంతూరు జగిత్యాల నుంచి హైదరాబాద్ వచ్చేశాం. అప్పట్లో ఇక్కడంతా కొత్త. ఏం తోచేది కాదు. ఖాళీగా ఉండే బదులు ఇంట్లో సకినాలు చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించా. రెండుడిలోల బియ్యం, ఒక మిక్సీ ఇవే నా పెట్టుబడి, ఓ పనబ్బాయి సాయంతో నేను తయారుచేసిన సకినాలను బంధువులకు పంపించా. వాళ్లు బాగున్నాయని మెచ్చుకోవడంతో పాటు మరికొన్ని కావాలన్నారు.

అలా మా బంధువులూ, తెలిసినవారి ద్వారా చాలామందికి నా పిండివంటల గురించి తెలిసింది. వాళ్ల నుంచి ఆర్డర్లు వచ్చేవి. చాలా రోజుల వరకూ మా దుకాణానికి ఓ బోర్డు, పేరు కూడా లేదు. క్రమంగా వినియోగదారులు పెరగడంతో 1988లో శ్రీదేవి తెలంగాణ పిండి వంటలు' పేరుతో దుకాణం తెరిచాం. అదిప్పుడు నాలుగు దుకాణాలకు చేరుకుంది. కొందరు బంధువులు 'పట్నం పోయి అప్పాలు అమ్ముకునుడేంది? అనేవారు. నేను పట్టించుకోలేదు... మావారు నాకు ఎప్పుడూ 'ఇది చేయొద్దు' అని చెప్పలేదు. దాంతో నా అభిరుచినే వ్యాపారంగా మార్చుకున్నా. మావారు చనిపోయిన తర్వాత ఇదే పనిలో పూర్తిగా నిమగ్నమయ్యా, మా కోడలు రేణుక, నేనూ ఇద్దరం కలిసి అన్ని పనులను చక్కగా చూసుకుంటాం' అంటారు సావిత్రమ్మ.

### వాళ్లను ఫ్లైట్లో తీసుకెళ్తాం...

ఆమె దగ్గర పనిచేసేవాళ్లతో ఓ యజమానిలా కాకుండా ఓ పెద్దదిక్కులా వ్యవహరిస్తారామె. అవసరమైనప్పుడు అండగా ఉంటారు. 'ప్రస్తుతం మా దగ్గర యాభై మంది పనిచేస్తున్నారు. అందులో ఎక్కువమంది మహిళలే. వాళ్లంతా నన్ను పెద్దమ్మా అంటారు. అలా పిలిపించుకోవడం నాకిష్టం. ప్రతి ఏడాది మేమంతా విహార యాత్రకు వెళతాం. ఈ ఏడాది మొదట్లో అందరినీ విమానంలో తిరుపతి తీసుకెళ్లా, అప్పుడు చూడాలి.. వాళ్ల ఆనందం, అంతకంటే ఏం కావాలి నాకు? వాళ్లతో అంత ఆప్యాయంగా ఉంటాను కాబట్టే ఎంత పెద్ద ఆర్డరు వచ్చినా సరే... ఎవరూ శ్రమ అనుకోకుండా చక చకా పనిపూర్తి చేస్తారు. పదేళ్ల కిందట నిజాం గ్రౌండ్‌లో స్టాల్ పెట్టి తెలంగాణ పిండివంటలను పరిచయం చేశాం. అందులో గట్క మక్క గుడాలు, బిళ్లప్పులు అమ్మాం. అప్పట్నుంచి నేనెక్కడ కనిపించినా గుర్తుపట్టి 'మీరు సకినాల సావిత్రమ్మ కదూ, మీ పిండివంటలు చాలారుచిగా ఉంటాయి'



అంటుంటారు. అది విన్నప్పుడు చాలా సంతోషం వేస్తుంది. కరోనా సమయంలో... దాదాపు డెబ్బై వేల రూపాయలు ఖరీదు చేసే పిండివంటలను పోలీసులు, మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా ఇచ్చాం. దేశంలోని ప్రముఖ నగరాలతోపాటు విదేశాలకూ పిండి వంటలు పంపిస్తాం' అంటున్నారు సావిత్రమ్మ.

### కష్టాలూ ఉంటాయి....

'వ్యాపారం తొలినాళ్లలో చాలా ఇబ్బందులు పడ్డాం. ఢిల్లీలో మహానాడు నిర్వహిస్తున్నారని తెలిసి లక్షన్నర రూపాయలు విలువ చేసే పిండి వంటకాలు తయారు చేశాం. అనుకోకుండా ఆ కార్యక్రమం రద్దయ్యింది. వాటిని ఏం చేయాలో పాలు పోలేదు. మరోసారి తానా, ఆటా వారి నుంచి ఆహ్వానాలు అందాయి. అప్పుడూ అంతే ఆఖ రి నిమిషంలో అమెరికా ప్రయాణం రద్దయ్యింది. మళ్లీ నష్టం వచ్చింది. ఇవన్నీ వ్యాపారంలో సహజమే కదా అని సర్దుకు పోతుంటా' అనే సావిత్రమ్మ ఎవరైనా పిండివంటల తయారీ నేర్చుకుంటానంటే ఉచితంగా నేర్పిస్తానంటున్నారు.

### అందుకే అంత రుచిగా...

సకినాలు. సర్వ పిండి, నువ్వుల లడ్డూ, అరిసెలు, మక్క గుడాలు, మురుకులు, అప్పాలు, జొన్నరొట్టెలు.. ఇలా దాదాపు యాభైకు పైగా పిండివంటలూ, పచ్చళ్లు తయారు చేస్తారు సావిత్రమ్మ. పెళ్లిళ్లకు పెద్ద ఎత్తున సారె తయారు చేస్తారు. రోజుకు సుమారుగా నాలుగైదు వందల కిలోల పిండివంటలు తయారుచేస్తాం. విదేశాల్లో ఉన్న తెలుగు వారు, చాలామంది మంత్రులు, ఎంపీలు మా వినియోగదారుల్లో ఉన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఎక్కడికైనా ఆర్డరు ఇవ్వాల్సి చేస్తే వెంటనే పంపిస్తాం. పండగలప్పుడయితే మా పిండివంటల కోసం జనం వరుస కడతారు. చాలామంది అడుగుతూ ఉంటారు. మీ వంటకాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఏదైనా సీక్రెట్ ఉందా అని.. దీంట్లో రహస్యమేమీ లేదు. ప్రతీ పిండి వంటకం తయారీకి కడాయిలు విడివిడిగా ఉంటాయి. ఒక దాన్ని మరొకదానికి వాడం. అలాగే ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడం' అంటారు సావిత్రమ్మ.



త్వరలో సింగపూర్ టౌన్‌షిప్ నారపల్లిలో మా రెండవ షాప్ ప్రారంభిస్తున్నాము.

# చిరుధాన్యం రోగనిరోధం



**చిరుధాన్యాల వినియోగం తాత్కాలిక వ్యామోహం కారాదు. కరోనా నేపథ్యంలో కూడా మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరమున్నది. మందులు రోగనిరో ధక వ్యవస్థలను మెరుగుపర్చలేవు. మన జీవన శైలి, ఆహారమే రోగనిరోధక శక్తిని పెంచుతాయి.**

దక్షిణ భారతదేశంలో ప్రజల ఆహారంలో చిరుధాన్యాలు అంతర్లీనంగా ఉంటాయి. రోగనిరోధక శక్తి పెంచటానికి, అంటువ్యాధులతో అనారోగ్యానికి గురయ్యే ప్రమా దాన్ని తగ్గించటానికి, త్వరగా కోలుకోవటానికి చిరుధా న్యాలు సహాయపడుతాయి. దీనికి ముఖ్యమైన కారణం అందులో లభించే వైవిధ్యభరితమైన పోషకాలేనని చెప్ప వచ్చు. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులతో చిరుధాన్యాల వినియోగం తగ్గింది. ఇదివ రలో తల్లిదండ్రులు ఎల్లప్పుడు ఆరోగ్యకరమైన పోషకా లతో కూడిన ఆహారం అందించాలని తపనపడేవారు. దేశంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా తెలంగాణ ప్రవంతిలో మిగిలి ఉన్న అతి కొద్ది చిరుధాన్యాల్లో రాగి పంట ఒకటి. ఏది ఏమైనప్పటికీ ఇటీవలికాలంలో చిరు ధాన్యాల వినియోగం గురించి ప్రజల్లో అవగాహన పెరు గటం మంచి పరిణామం.

చిరుధాన్యాల వినియోగం తగ్గిపోవటానికి కారణం పోషక, యోగ్యతలపై అవగాహన లేకపో వటమే. ఆహార తయారీలో అసౌ కర్యాలు, ప్రాసెసింగ్, టెక్నాల జీల కొరత, చిరుధాన్యాల పట్ల అసంతృప్తి కలిగించే విధా నాలు, సబ్సిడీ ధరలకు బియ్యం, గోధుమలను ప్రజాపం పిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయటం కూడా చిరుధాన్యాల వినియోగం తగ్గటానికి కారణం.

బియ్యం, గోధుమలకు ప్రత్యామ్నా యంగా చిరుధాన్యాలతోనే పోషకాలు లభిస్తాయని న్యూట్రీషియన్లు అంటున్నారు. చిరుధాన్యాల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. చిరుధాన్యాల్లో కూడా పాలిష్ చేసినవి మార్కెట్లో అందుబాటులో ఉండటం ఆందోళనకరం. ఈ పాలిషింగ్ పద్ధతి ధాన్యా ల్లోని పోషకాలను తొలగిస్తుంది కాబట్టి పాలిష్డ్ కాని చిరుధాన్యాలనే ఉపయోగించాలి.

చిరుధాన్యాల వినియోగం తాత్కాలిక వ్యామోహం కారాదు. ఆరోగ్యకరమైన జీవనానికి ఇవి పునాదిగా ఉపయోగపడుతాయి. కరోనా నేపథ్యంలో కూడా మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరమున్నది. మందులు రోగనిరోధక వ్యవస్థలను మెరుగుపర్చలేవు. మన జీవన శైలి, ఆహారమే రోగనిరోధక శక్తిని పెంచు తాయి. సేంద్రియ పద్ధతిలో ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలను తీసుకుంటే జీవనకాలం పెరిగిందని అధ్య యనాల్లో తేలింది. కాబట్టి చిరుధాన్యాల వినియోగం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలి. అలాగే పెరుగు తున్న వినియోగానికి అనుగుణంగా చిరుధాన్యాల ఉత్ప త్తిని కూడా పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నది. ప్రజాపం పిణీ వ్యవస్థలు, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజనం పథ కాల్లో కూడా చిరుధాన్యాల పంపిణీని ప్రోత్సహించాలి.

సీఎం కేసీఆర్ ఇటీవల రాష్ట్రంలో ఆహారభద్రత సాధించిన అంశాన్ని వివరిస్తూ పోషకాహార ప్రాము ఖ్యాన్ని గురించి నొక్కిచెప్పారు. ప్రజలు తీసుకునే ఆహా రంలో పోషకాలు ఉండేలా ప్రోత్సహించాలని, అందుకుగాను చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేట్లు చూడాలని చెప్పారు. ఈ విధమైన ఆహారపు అలవాట్ల ద్వారానే ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. దేశం పోష కాహార సవాళ్లను ఎదుర్కొంటున్నప్పుడు ఆహార వ్యవస్థలను

**కొవిడ్ మహమ్మారి తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న పరిస్థితుల్లో మన భద్రత కోసం పౌష్టికాహారం అన్న నినాదంతో తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతాంగం ముందుకెళ్లాలి. సిరులు అందించే చిరుధాన్యాల సాగుతో ప్రజలకు ఆరోగ్యంతోపాటు సంపద కూడా దక్కుతుంది. కాబట్టి చిరుధాన్యాల వినియోగం, సాగు పెరిగేటట్లుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**

స్థిరంగా ఉంచటానికి వ్యవసాయ వ్యవస్థలో మార్పులు అవసరం. దీనికి అనుగుణంగా వ్యవసాయ విధానాన్ని రూపొందించుకోవాలి.

మంచి రోగనిరోధక శక్తి ఉన్నవారు వైరస్లతో పోరాడగలరని వైద్య నిపుణులు చెప్తున్నారు. రోగనిరోధక శక్తి పెరుగటానికి చిరుధాన్యాలు, పాల ఉత్పత్తులు, నూనె గింజలను ఎక్కువగా ఆహారంగా తీసుకోవాలి. ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ రంగానికి ప్రాధాన్యమిస్తున్నది. అనేక నీటిపారు దల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది. మిషన్ కాకతీయ పేర వేల చెరువులను పునర్నిర్మాణం చేసి, ఆయా చెరు వులను కృష్ణా, గోదావరి జలాలతో నింపింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం రైతాంగానికి అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నది. ఉచిత విద్యుత్, రైతుబంధు, నీటితీరువా రద్దు, రైతు బీమా వంటి చర్యలతోపాటు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచుతు న్నది. ఇలాంటి ప్రభుత్వ ప్రోత్సాహంతోనే చరిత్రలో మున్నెన్నడూ లేని స్థాయిలో రాష్ట్రం పంట దిగుబడి సాధించింది. కొవిడ్ కష్టకాలంలో కూడా రైతు పండించిన పంటను వారి కల్లాల దగ్గరే ప్రభుత్వం కొనుగోలు చేసింది. కొవిడ్ మహమ్మారి తీవ్రస్థాయిలో విరుచుకు పడుతున్న పరిస్థితుల్లో మన భద్రత కోసం పౌష్టికా హారం అన్న నినాదంతో తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతాంగం ముందుకెళ్లాలి. సిరులు అందించే చిరుధా న్యాల సాగుతో ప్రజలకు ఆరోగ్యంతో పాటు సంపద కూడా దక్కుతుంది. కాబట్టి చిరుధాన్యాల వినియోగం, సాగు పెరిగేటట్లుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.


తన్నీరు శ్రీరంగారావు

(వ్యాసకర్త: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మండలి చైర్మన్)

AIVA వారు నిర్మించిన
పాలెపు ఆండాళమ్మ - రాజేశ్వర్ రావు
వెలమ చౌల్ట్రీ, వేములవాడలో

A/C మరియు NON A/C రూముల వసతి సౌకర్యం అందుబాటులో ఉంది.

సంప్రదించాల్సిన నెం: 9154253137, 9948638373, 9989121234
అఖిల భారత వెలమ సంఘం
హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఫోన్ నెం: 040-27637694

# ఏది కవిత్వం ?

**"ఇద మంధతమః కృత్స్నం**
**జాయేత భువనత్రయం**
**యది శబ్దాహ్వయం జ్యోతిః**
**ఆ సంసారం న దీవ్యతే" (దండి)**

శబ్దం అనేది ఒక జ్యోతి. అదే ఈ జగత్తులో వెలగకపోతే, ఈ మూడులోకాలూ పూర్తిగా చీకటిలో మగ్గిపోయేవే అని చెబుతుంది ఈ శ్లోకం.

**"అంగీకరోతి యః కావ్యం శబ్దార్థామనలంకృతీ**
**అసౌ సమస్యతే కస్మాత్ అనుష్ణ మనలంకృతీ" (జయదేవ)**

ఎవడయితే కావ్యం అలంకారం లేని శబ్దార్థములు అని అంటాడో, వాడు ఉష్ణములేని అగ్నిని కూడా ఎందుకు ఊహించలేడు. అని అంటాడు జయదేవుడు.

"Give me a Theme", the little poet cried
"And I will do my part"
"It is not a Theme you need",
"You need a heart".
the word replied. (Glider)

కవిత్వమొక భాషైక కళ, భావైక నిర్మల.

కవిత్వమొక అలంకారభాష. అలంకారం లేకుండా కవిత్వాన్ని మనం ఊహించలేం.

కవిత్వ భాష చాలా శృంగారంగా, సున్నితంగా, మృదుమధురంగా ఉంటుంది. .

భాషను, ఒక చిత్రాన్ని చిత్రకారుడు, ఒక శిల్పాన్ని శిల్పి చెక్కినట్లు చెక్కుతాడు కవి.

ఒక సంగీత విద్వాంసుడు సంగీతం కూర్చినట్టు కూరుస్తాడు.

కవిత్వంలో, చెప్పే విషయాన్ని, కవి, అందంగా, అలంకారంగా లయాన్వితంగా చెబుతాడు.

ఇది కవిత్వ భాషకు చెందిన విషయం .

భాషను అందంగా చెక్కుటకు, చిత్రీకరించుటకు, కవి, ఉపమానాలను, బింబాలను, వర్ణనలను, ఛందస్సును, లయను, భాషలో ప్రవేశపెడతాడు. వాటిని ప్రవేశపెట్టకుండా భాష కవిత్వం కాదు. వట్టి వచనమవుతుంది. భాషలో, ఏ నిష్పత్తిలో ఛందస్సుంటే, ఉపమానాలుంటే, బింబాలుంటే, వర్ణనలుంటే, లయ ఉంటే, ఆ నిష్పత్తిలో అది కవిత్వమవుతుంది. ఏ నిష్పత్తిలో అవి లోపిస్తే ఆ నిష్పత్తిలో అది వచనమవుతుంది. అది కవిత్వం కాకుండా పోతుంది.

ఛందస్సుకు, లయకు, చెందిన విషయానికొస్తే సనాతనంగా, ప్రాచీనంగా మనకు కొన్ని నియమబద్ధమైన ఛందస్సు సూత్రాలు, లయ సూత్రాలున్నాయి. వాటినే పాటించి రాయడం ఒక పద్ధతి ఉంది. ప్రబంధ కవులు, ప్రాచీన సాంప్రదాయానికి చెందిన కవులు, అలాంటి ప్రాచీన సాంప్రదాయ ఛందోసూత్రాలను పాటించి రాసే కవిత్వాన్నే కవిత్వమంటారు. రెండవ పద్ధతి, అలాంటి ప్రాచీన నిబంధనలను పాటించకుండా కూడా కొత్త ఛందోపోకడలు, లయపోకడలు తొక్కి రాయడం. ఇదే నవీన పద్ధతి, స్వేచ్ఛా కవిత్వ పద్ధతి. (స్వేచ్ఛా కవిత్వమంటే వచన కవిత్వమని కాదు అర్థం. దానిని ఆ అర్థంలో వాడతారు కాని అది సరియయిన వాడుక కాదు). 'ఫ్రీ వర్స్', స్వేచ్ఛా కవిత్వమంటే సనాతన ప్రాచీన ఛందోలయ సూత్రాల సంకెళ్ళతో బిగించబడని కవిత్వమని అర్థం.

దీనికి చెందిన కవిత్వ పోకడలు ప్రాచీన కవిత్వ పోకడలకు ప్రబంధ కవిత్వ పోకడలకు భిన్నమైనవి. ఏ కవిత్వమయినా, ఛందస్సు లేకుండా, లయ లేకుండా ఉండదు. ఉంటే అది కవిత్వం కానేరదు.

'ఫ్రీవర్స్' యొక్క ఆ ఛందస్సు, లయ, ప్రాచీన పద్ధతికి, ప్రబంధ పద్ధతికి చెందింది కాకపోవచ్చు. అది కవి తనకు తాను నవీనంగా సృష్టించుకొన్నది కావచ్చు. అసలు కవిత్వం కవిత్వమగుటకు దానిలో ఏ బాపతు ఛందస్సు ఏ బాపతు లయ ఉందన్నది కాదు ఇక్కడ మనం గమనించాల్సింది. అది ఏ బాపతు లయ అయినా, ఏ బాపతు ఛందస్సు అయినా, అది లయ అవునా, చందస్సు అవునా కాదా అన్నది. ఆ విషయం, ఆ కవిత్వం, పాడుటకు అనువయిందా కాదా అను గుణం, లక్షణం నిర్ణయిస్తాయి. కవిత్వమంటే పాడుటకు యోగ్యమయిందని అర్థం. పాడుటకు యోగ్యం కావడమంటే, కవిత్వంలో, ఛందస్సు, లయ ఉండటమని అర్థం. అది ఎలాంటి చందస్సు, ఎలాంటి లయ అను ప్రశ్నలతో మనకు సంబంధం లేదు. అది చదివితే, దానిలో ఛందస్సు స్ఫురిస్తుందా లేదా పాడితే సంగీత ధ్వని స్ఫురిస్తుందా లేదా అన్నది ముఖ్యం. వినుటకు ఇంపుగా, మధురంగా ఉందా అన్నది ముఖ్యం. కవిత్వం కవిత్వమవడానికి, అది పాడుటకు వీలయింది కావాలి. అది స్వరమెత్తి పాడుటకు అనువుగా ఉండాలి. పాడుటకు వీలు కానిదేదీ (పద్యం కూడా ఒక విధమైన పాటే) కవిత్వం కానేరదు. పాడుటకు వీలు కావడమంటేనే కవిత్వంలో లయ ఉండటం, ఛందస్సు ఉండడమన్న మాట. ఇది కవిత్వానికి మూల సూత్రం.

కవితా వస్తువుకు వస్తే, కవితకు ఏ వస్తువయినా కవితా వస్తువు కావచ్చు. కాని ఆ వస్తువులో అందముండాలి. కవి తన అందమయిన సృజనాత్మకమయిన స్వభావం వలన వస్తువులో అందాన్ని చూడగలగాలి.

అందాన్ని పుణికి పట్టుకోగలగాలి. మొదటి దానికంటే, రెండవదే చాలా ముఖ్యం. అంటే, కవి అందాన్ని చూచినవాడయినా కావాలి లేక ఊహించగలిగే వాడయినా కావాలి. అలా అంటే యుద్ధంలో ఏమి అందం ఉంటుంది? బీదరికంలో ఏమి అందం ఉంటుంది? మరణంలో ఏమి అందం ఉంటుంది? దుఃఖంలో ఏమి అందముంటుంది? కవి చూడడానికి, కవిత్వం రాయడానికి అని అనవచ్చు.

వాటికి చెందిన అందం గురించి తెలిసికొనుటకు మనం 'అందం' యొక్క భౌతికారానికే కాక, అందం యొక్క తాత్వికారానికి కూడా పోవాలి. అందమంటే సౌందర్యమే కాదు. అందమంటే, సానుభూతి, కరుణ, ప్రేమ, సంస్కారం, చమత్కారం, హాస్యం, త్యాగం మున్నగునవి కూడాను.

మరణంలో, దుఃఖంలో, యుద్ధంలో, బీదరికంలో, మనిషి పొందగలిగే ఆర్థత ఉంటుంది. వేదన ఉంటుంది, విషాదం ఉంటుంది. మరణం మనిషిలో ఒకానొక దుఃఖానుభూతిని, సానుభూతిని కలిగిస్తుంది. ఆ దుఃఖానుభూతి, ఆ మనిషి సున్నితత్వానికి, ఆ మనిషి దయకు, ఆ మనిషి కరుణకు, విచారానికి చెందిందవుతుంది. ఒక మనిషి మరణిస్తే ఇంకొక మనిషి దుఃఖిస్తాడు. కంట తడిపెడతాడు. ఆ మనిషి యొక్క దుఃఖానుభవాతే అత్యంత ఉన్నతమైన అర్థంలో అందమవుతుంది. మరణం అందం కాదు కాని, మరణించిన వాడి గురించి ఒక మనిషి పొందిన ఆవేదన, ఆర్థం, అందమవుతుంది. కాని,మరణించిన వాడి గురించి ఒక మనిషి పొందిన ఆవేదన, ఆర్థం, అందమవుతుంది. అలాగే బీదరికం అందం కాదు. కాని బీదరికం వలన ఒక మనిషిలో రేకెత్తిన సానుభూతి అందమవుతుంది, సహకారం అందమవుతుంది. యుద్ధం అందం కాదు. కాని యుద్ధం వలన మనలో కలిగిన సానుభూతి అందం యొక్క అత్యున్నత అర్థంలో, ఇవన్నీ అందాలే.

కనుక ఏ వస్తువును తీసికొన్నా, ఆ వస్తువులో, కవి చూచిన అందం, కవి ఊహించిన అందం, కవిత్వ భాషకు అందాన్ని ఆపాదిస్తుంది. కవిత్వభాషకు అలంకారమవుతుంది. అత్యున్నతాబ్దంలో కవిత్వం ఏ విషయాన్నయినా అందంగా లయాత్మకంగా వర్ణించడమే. ప్రతి విషయంలో, ప్రతి మనిషిలో అందముంటుంది. కవి చూస్తే, చూడగలిగితే. అగ్గిపుల్లలో ఉంటుంది, కుక్కపిల్లలో ఉంటుంది, అరటి తొక్కలో కూడా ఉంటుంది. అందం ఒక విధంగా రూపానికి చెందిందవు తుంది. ఇంకొకవిధంగా గుణానికి చెందిందవుతుంది. గులాబీ అందంగా ఉంటుంది, హిమాలయాలు అందంగా ఉంటాయి, తాజ్ మహల్ అందంగా ఉంటుంది. ఈ అందాలన్నీ రూపానికి చెందినవి. ఇవి సాదృశ్యంగా మనకు కనిపించేటివి.

రెండవ శ్రేణికి చెందిన అందాలు గుణానికి చెందినవి. శాంతమొక అందమయిన గుణం. సత్యమొక అందమయిన గుణం. అహింస ఒక అందమయిన గుణం. త్యాగమొక అందమయిన గుణం. నిస్వార్థమొక అందమయిన గుణం. పరోపకారమొక అందమయిన గుణం. ఈ అందాలు నడవడికి చెందినవి. జీవిత విలువలకు చెందినవి. జీవిత ఆచరణకి, వినయానికి చెందినవి.

కొన్ని అందాలు రుచికి చెందినవుంటాయి. కళ, నైపుణ్యత, యోగ్యత కూడా అందాలే. యుద్ధకళ, నృత్యకళ, పాలనాకళ, సంభాషణ కళ, వక్తృత్వ కళ, వ్యవసాయ కళ, వ్యవహారకళ, మున్నగునవన్నీ అందాలే. చాలా నైపుణ్యతతో చేయబడిన ఏ పనయినా, ఏ వృత్తయినా, ఏ ఉద్యోగమయినా, ఏ కల్పనయినా కళవుతుంది. 'శిల్ప'మవుతుంది, కనుక అది 'అందమే' అవుతుంది.

అలా ప్రతి జంతువులో, ప్రతి విషయంలో, ఏదో ఒక అందముంటుంది. అది దాని రూపానికి చెందిందయినా, గుణానికి చెందిందయినా, తత్వానికి చెందిందయినా అయి ఉంటుంది. కవిత్వానికి ఆ అందమే అలంకారమవుతుంది. కవిత్వ భాషకు చెందిన అందం కూడా, సూక్ష్మంగా ఆలోచిస్తే భావానికి చెందిందే. వస్తువులో అందం లేకపోతే, దృష్టిలో అందం లేకపోతే, భావంలో అందం రాదు. భావంలో అందం లేకపోతే భాషలో అందం రాదు. కనుక భాషకు చెందిన అందం కూడా ఒక విధంగా చూస్తే భావానిదే, దృష్టిదే. మనిషి అందంగా లేకపోతే ఎంత మంచి దుస్తులు వేసినా అందంగా అగపడదు. మనిషి అందంగా ఉంటే మనిషి అందం వలన దుస్తులు కూడా అందంగా అగపడతాయి. మనిషి అందం వలన దుస్తులవైపు మన దృష్టిపోదు. కాని రెండింటిలో, మనిషి అందమే అసలైన అందం.

అసలు అందమయిన భావమే లేకపోతే, ఊహే లేకపోతే, అందమయిన భాషెలా ఉద్భవిస్తుంది? అందమయిన భాష ఉద్భవించుటకు కారణం అందమయిన భావమే. అందమయిన భావంలోనుండే అందమయిన భాష పుడుతుంది. భావపరంగా శృంగారంగా లేనిది భాషా పరంగ

శృంగారంగా ఉండుటకు వీలుండదు.

ఇంకొక విషయాన్ని ఇచ్చట గ్రహించాలి. సాధారణంగా మనం రూపాన్నే అందమని అనుకుంటూ ఉంటాం. రూపానికి గుణం కారణమని గమనించం. మనం మన ఊహ ప్రపంచంలో ఒక అడుగు ముందుకు వేసి ఆలోచిస్తే గుణమే రూపమని కూడా తెలుతుంది. గుణం ద్వారానే రూపం వస్తుందని, గుణం లేకుండా రూపం ఉండదని తెలుతుంది. మనిషి దేహం అంతర్భాగంలోని కొన్ని పదార్థాల గుణాల వలననే, వాటి అంతర్ పరివర్తన వలననే, దేహానికి ఒక రూపం, ఒక స్వభావం వస్తుంది.

దేహానికి స్వతహాగా ఒక నిశ్చితమయిన పరివర్తన లేని గుణమంటూ ఉండదు. దేహంలోని అవయవాలు, రక్తనాళాలు ఏ విధంగా పనిచేస్తే దేహానికి ఆ రూపం వస్తుంది. ఆ రూపం వాటి గుణానుబంధంగా మారుతూ ఉంటుంది. అందుకే బయటికి కనబడే రూపకవళికలు దేహంలోని అంతర్ పదార్థాల మార్పుల వలన మారుతూ ఉంటాయి. మారేది దేహమే కాని దాన్ని మార్చేది గుణమే. కనుక వస్తువుకైనా, పదార్థానికైనా గుణమే ప్రధానం. గుణం వలననే రూపం, రూపం వలననే అర్థం, అర్థం వలననే భావం ఉద్భవిస్తాయి. కనుక సర్వ కల్పనలకూ గుణమే మూలం. రూపం గుణ దృశ్యమే. అలాగే భాష కూడా భావ సాదృశ్యమే కనుక, సర్వ వ్యక్తీకరణలకు గుణమే మూలం. గుణం వలననే భావం పుడుతుంది. భావం వలననే భాష పుడుతుంది. గుణమెంత స్వచ్ఛమయితే భావమంత స్వచ్ఛమవుతుంది. భావమెంత స్వచ్ఛమయితే భాషంత స్వచ్ఛమవుతుంది. భాషెంత స్వచ్ఛమయితే స్వరమంత స్వచ్ఛమవుతుంది. స్వరమెంత స్వచ్ఛమయితే మాధుర్యమంత స్వచ్ఛమవుతుంది. ఇచట స్వచ్ఛతంటే భాషాస్పటికత వలన, భావ నైర్మల్యత వలన విషయం అందంగా ఉండడమని అర్థం.

భాషకు స్వతహాగా ఒక భాషా స్వేచ్ఛంటూ ఉండదు. భాషా స్వేచ్ఛ భావ స్వేచ్ఛకు చెందిందే కాని విడి స్వేచ్ఛ కాదు. భాష ఒక అద్దం లాంటిది. బింబం యొక్క అందాన్ని బట్టి అద్దం ప్రతిబింబిస్తుంది. అద్దానికి తనదన్న వ్యక్తిత్వం వేరే లేదు. భాష కూడా అలాగే అద్దం లాంటిదే. భావాన్ని అది ప్రతిబింబిస్తుంది. భావమెలా ఉంటే భాష అలా ప్రతిబింబిస్తుంది. కవిత్వభాష కవిత్వం కావడానికి జటిలం కానక్కర్లేదు. లేక జడలల్లుకో నక్కరలేదు. సాధారణమయిన శబ్దాలతో కూడా ఎంతో అందమయిన, అద్భుతమయిన కవిత రాయవచ్చును. ఉదాహరణకు మనం త్యాగరాజకృతులను, అన్నమాచార్య కృతులను, వేమన పద్యాలను, పోతన భాగవతంలోని పద్యాలను తీసికోవచ్చును. వీటికి చెందిన భాష అంత జటిలమయిన భాష కాదు.

కవిత్వమొక అనుభూతి. అనుభూతి ఎంత అందంగ, ఎంత స్వచ్ఛందంగా ఉంటే, కవిత్వమంత అందంగ ఉంటుంది.

కవిత్వమొక 'ఊహ కల్పన'. ఊహ ఎంత అందంగ ఉంటే, కవిత్వ కల్పన అంత అందంగా ఉంటుంది.

కవిత్వ మొక 'శిల్పం'. శిల్పికి శిల్పాన్ని ఊహించడంలో, చెక్కడంలో ఎంత నైపుణ్యత ఉంటే, శిల్పం అంత అందంగా ఉంటుంది.

"అన్ని సాహిత్య ప్రక్రియల్లోను పాట సర్వోత్కృష్టం అని భావించబడుతుంది. లయ బద్దత కవితకు దీర్ఘాయువు ప్రధానం చేస్తుంది. "లయాన్విత రచనలు నోటి నుంచి నోటికి వ్యాపిస్తూ తరతరాలుగా జీవిస్తూ, నాగరికతలో భాగమయి పోతాయి. అంటే మనిషి మీద ప్రభావంగా మారతాయి, సంఘ సంస్కృతిలో అవి ఒక భాగంగా మారుతాయి."

"కవితకు లయాత్మకత కలిసినపుడు అది ప్రజల చేత వాడబడి దాని ఆయుష్షు దీర్ఘం కావడం, ప్రజాబాహుళ్యంలోకి అది ప్రవేశించడం, అవగాహనా విజయాలు సాధించడం, అట్లాకాక లయాత్మకత విడనాడిన కవిత పాడబడ లేకపోవడమేకాక, తత్కారణంగా ప్రజావళిలోకి పోలేకపోవడం వలన, జ్ఞాపకం కూడా ఉండకపోవడం, అందుచేత దాని ఆయుష్షు హ్రస్వం కావడం అనేది సుసంభవం కాదా? ఆలోచించాలి." (శేషేంద్ర, 'ఈ నగరం జాబిల్లి' నుండి).

ఏ భాషల్లో కూడా ఏ కవితయితే పాడుటకు అనుకూలిస్తుందో ఆ కవితకే సార్వజనీనత లభిస్తుంది. ఆ కవితకే పండిత పామర గుర్తింపు లభిస్తుంది. ఆ కవితా ప్రక్రియే సామాన్య మానవునికి దగ్గరగా వస్తుంది. సంఘంలో అది వ్యాప్తి చెంది సంఘ అవగాహనను పెంచుతుంది. తద్వారా కవి యొక్క కవితా ఆస్వాదనకు అది దారితీస్తుంది. నాగరికతా పురోగతికి అది తోడ్పడుతుంది.

కవి కవిత ద్వారా నాగరికతకు తోడ్పడుతాడు. నాగరికత కవికి తోడ్పడుతుంది. (Socialization of creativity leads to growth of civilization and social sensibility stimulates and helps creativity. It is an action, reaction, interaction process.

ఇది ఒక తాను తోడ్పడి, తనకు తోడ్పడేట్టు చేసికొను కవి కల్పనా చక్రం (Cycle) లాంటిది.

"I think one should write Verse Libre only when one must i.e. if you invented a Rhym better than the established metre" (Ezra Pound)

"No verse is so Libre for the man who wants to do a good job of it" (T.S.Eliot)

"By it's music shall the best of modern verse be known". (William Carlas Williams)

ఉర్దూ 'గజల్'

ఉర్దూలో 'గజల్' చాలా జనరంజకమయిన కవితగా భావించబడుతోంది. "ఉర్దూ 'గజల్' జనరంజకం కావడానికి కారణం, అది పాడుటకు ఎంతో యోగ్యంగా ఉండడమే. అది ఆ కవితకు చెందిన ప్రజల్లో, దేశాల్లో, కవితగా పుట్టి సంస్కృతిగా మారడమే".

"ప్రేమతో ప్రారంభించి ఈశ్వరుడిలో చేరుతాడు ఉర్దూ కవి. ప్రేమ, దుఃఖాలు, మధువు, కవిత, ఖుదా అనే హిరణ్య సోపానాలెక్కి మానవ శిఖరాల్లో కలసిపోయారు ఉర్దూ కవులు. వాళ్ళు సంకుచిత మతబంధాలు తెంచుకుని జన జీవన జలాల్లో ఈత కొట్టిన ఆత్మలు, దుఃఖాల ద్వారా, బంధ విచ్ఛేదనల ద్వారా, వేదనల ద్వారా మానవతా దర్శనం పొందిన కవులు, మనిషిని రూపొందించిన శిల్పులు".

"ఉర్దూ కవులందరూ ఉర్దూ ప్రజల దైనందిన జీవన క్షణాలన్నిటిలో ప్రవహిస్తూ ఉంటారు. నివాస గృహాల్లో పూలమొక్కలా, మధుశాలల్లో షరాబులా, కార్యాలయాల్లో గరమ్ చాయ్ లా, గజల్ అల్లుకు పోయింది."

"గజల్ మానవభావాల మీద నాజూకుగా పనిచేస్తుంది. ప్రేమ, దుఃఖం, దైన్యం, వాంఛ, అవమానం, కరుణ, ఇత్యాది బలీయ మానవ భావ తంత్రుల్ని కోమల కవిత్వాంగులతో స్పృశిస్తుంది. కనక శ్రోత ద్రవిస్తాడు. గజల్లో భావాన్ని స్వీకరిస్తాడు. దాన్ని తన భావం చేసుకుంటాడు. గజల్ తరతరాలుగా మానవ భావాల్ని మలుస్తూ వచ్చింది. స్వభావం మీద జాదూ చేసింది. ఫలితంగా ఉర్దూ సమాజంలో స్త్రీ పురుష సంబంధాలు, గౌరవ మర్యాదలు, ఆచార వ్యవహారాలు గజల్ అయస్కాంత సీమల్లోనే రూపొందాయి."

"కనుకనే ఒక విచిత్ర సత్యం ఏమిటంటే, ఉర్దూ సంస్కృతికి పునాది ఖురానాకాదు, గజల్" ('శేషేంద్ర' – ఈ నగరం జాబిల్లిలో).

ప్రతి విషయాన్ని, ప్రతి అనుభవాన్ని, ప్రతి అనుభూతిని ఉర్దూకవి ఒక 'సామెత లాంటి, ఒక 'ఛలోక్తి' లాంట, ఒక 'సూక్తి' లాంటి కవితలో అందంగా, ఆర్ధంగా, చమత్కారంగా బంధించి అడుగడుగునా జీవితానికి తాకేటట్లు, కవి అనుభవాన్ని జీవి తన అనుభవంగా ఆస్వాదించేటట్లు అందిస్తాడు. ఒక విశాలమైన, అమూల్యమైన విలువను ప్రతిపాదిస్తాడు. దానికి ఒక 'సాక్ష్యాన్ని' (దలీల్), ఒక నిదర్శనాన్ని, ఒక ఉపమానం ద్వారా అందిస్తాడు. అలా సత్యాన్ని, సాక్ష్యాన్ని రెండింటినీ రెండు రెండు 'షేర్ల'లో పంక్తుల్లో చెబుతాడు. కొన్ని షేర్లు కలసి ఒక 'గజల్' అవుతుంది. అలా మన భాషల్లో కృషి చేసిన కవులు 'వాల్మీకి' ఒకడు. వేమన ఒకడు అని అంటాడు 'శేషేంద్ర'.

ప్రతి భాషకి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకత ఆ భాషకు చెందిన జన సంస్కృతి నుండి వస్తుంది. ఆ జన సంస్కృతికి, ఆ భాషకి, అన్యోన్య అవినాభావ సంబంధ ముంటుంది. ఆ సంస్కృతి తెలియకుండా ఆ సంస్కృతిని అనుభవించకుండా ఆ భాషను అవలంబించడం కాని, అనువదించడం కాని, అనుకరించడం కాని వీలుపడదు. (ఎందుకంటే కవికి సంస్కారం, సహృదయత, దృష్టివైశాల్యత, హృదయ నైర్మలత, ఎంత అవసరమో కవితకు చెందిన దేశం యొక్క సంఘం యొక్క దేశ, కాల, సంస్కార సంస్కృతీ అవగాహనలు కూడా అంతే అవసరం).

అందుకే మన పద్యాన్ని, మన శ్లోకాన్ని, ఉర్దూ వాళ్ళు మనలాగా రాయలేరు. ఉర్దూ భాషలోని 'గజల్'ని మనం వాళ్ళలాగా రాయలేము. అనువదించినచో అందులోని ఎంతోకొంత అందం పోతుంది. దేని అందం దానిదే కదా మరి! రుచిని అనుభవించాలంటే తినాలి కదా మరి! పదార్థం ఉంటేనే సరిపోదు. పదార్థాన్ని అనుభవించాలంటే ఆ పదార్థానికి చెందిన రుచిని, అనుభవించే అభిరుచిని మనము అలవరచుకోవాలి. అభిరుచి కొంత సంస్కారం ద్వారా, కొంత అలవాటు ద్వారా వస్తుంది. అలవాటు లేకుండా, అభిరుచి లేకుండా, ఎలా రాస్తాం, ఎలా అనుభవిస్తాం, ఎలా అస్వాదిస్తాం? కొన్ని అలవాట్లు, కొన్ని ఆచారాల సముదాయమే ఒక సంఘ సంస్కృతి, ఒక జాతి సంస్కృతి. అది ఒక రోజున వచ్చేడిది కాదు. సంప్రదాయంగా రావాలి. తరతరాలుగా రావాలి. అందుకే ఉర్దూ 'గజల్'ను 'గజల్' వలె తెలుగులో రాయడం అనువదించడం, చదవడం అంత సులభమయిన ప్రక్రియ కాదు. రేఖా మాత్రంగా 'గజల్' యొక్క నిర్మాణ 'చమత్కృతిని', గజల్ యొక్క లయను, గజల్ యొక్క ఛందస్సును పాటించగలిగినా, అదే మనం ఎంతో గొప్ప అని భావించాలి. గజల్ యొక్క ప్రత్యేకత గజల్ లోని భావ చమత్కృతికి, భాషాలయకి చెందినవి. అవి చదివితేకాని, వింటే కాని, మనకు తెలియవు.

**డా॥ వెల్చాల కొండలరావు**

పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమి,

ఫోన్: 9848195959, 9100443876

# ఇంగ్లాండ్‌లో నోటరీ పబ్లిక్ మరియు సొలిసిటర్‌గా ఓరుగంటి కమలాకర్ రావు



మిస్టర్ ఓరుగంటి కమలకర్ రావు ఇంగ్లాండ్ మరియు వేల్స్‌లో నోటరీ పబ్లిక్‌గా అర్హత సాధించిన మా సమాజాన్ని మరియు మొత్తం తెలుగు సమాజాన్ని గర్వంగా తీసుకుంటాడు. అతను ప్రాక్టీసింగ్ సొలిసిటర్ (అడ్వకేట్), 2004 లో లండన్‌లో అర్హత సాధించాడు మరియు 2006 నుండి సివిల్ ప్రొసీడింగ్‌లో ఉన్నత హక్కుల ప్రేక్షకులను కలిగి ఉన్నాడు. అతను మా సంఘం నుండి యుకె మరియు ఐరోపాలో ఉన్న ఏకైక అర్హత గల న్యాయవాదులు. అతను సివిల్ లిటిగేషన్ మరియు ప్రాపర్టీ లిటిగేషన్ మరియు ప్రాపర్టీ లాలో ప్రత్యేకత కలిగి ఉన్నాడు.

UK కి వెళ్ళే ముందు అతను 1997– 2002 సంవత్సరాల మధ్య న్యాయవాదిగా భారతదేశంలో practised Law as an Advocate.

1. నోటరీ పబ్లిక్ – ఇంగ్లాండ్ & వేల్స్
2. సొలిసిటర్ – ఇంగ్లాండ్ & వేల్స్
3. ప్రేక్షకుల ఉన్నత హక్కులు – ఇంగ్లాండ్ & వేల్స్
4. న్యాయవాది – భారతదేశం

నోటరీ ప్రాక్టీస్ కోర్సు (యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ లండన్)
బ్యాచిలర్ ఆఫ్ లాస్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం)
బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (నాగార్జున విశ్వవిద్యాలయం)

అతను పాత కరీంనగర్ జిల్లా మోహన్రావుపేట గ్రామంలో మరియు కొత్త జగిత్యాల జిల్లాలో వ్యవసాయ నేపథ్య కుటుంబంలో జన్మించాడు. అతని తల్లిదండ్రులు, మిస్టర్ వోరుగంటి వెంకట్ రామారావు (ఎకెఎ దయకర్ రావు) మరియు శ్రీమతి ఓరుగంటి శారద వారు వినయ పూర్వకత మరియు నిజాయితీకి విస్తృత గ్రామాలలో ప్రసిద్ధి చెందారు. అతను మొత్తం కుటుంబంలో మొదటి న్యాయవాది అని గర్విస్తాడు. అతను శ్రీమతి శిరీష ఓరుగంటిని వివాహం చేసుకున్నాడు మరియు మాస్టర్ ఓమ్ వోరుగంటి మరియు మాస్టర్ అర్జున్ వోరుగంటి అనే ఇద్దరు పిల్లలతో ఆశీర్వదించ బడ్డాడు. ఆయనకు అన్నయ్యలు, వోరుగంటి దివాకర్ రావు మరియు వొరుగంటి కరుణకర్ రావు ఉన్నారు.

అతను 10 సంవత్సరాలుగా తెలంగాణ డెవలప్‌మెంట్ యుకె & యూరప్ ద్వారా ఛారిటీ వర్క్ చేస్తున్నాడు మరియు ఈ సంస్థకు ఛైర్మన్. మోహన్‌రావుపేట గ్రామంలో పాఠశాల పునరుద్ధరణకు ఆయన సహకారాన్ని సేకరించారు మరియు గ్రామ దేవాలయ అభివృద్ధికి కూడా కృషి చేశారు.

– నీలగిరి వెంకటేశ్వర్ రావు



# న్యూజిల్యాండ్‌లో కాసుగంటి కళ్యాణ్‌రాయ్ సేవలు అభినందనీయం



పద్మనాయకులు వివిధ దేశాల్లో స్థిరపడి ఉండడం సాధారణమైన విషయం అనిపించినా అక్కడక్కడ మంచి నాయకత్వ లక్షణాలతో గుర్తింపు పొంది గౌరవింప బడటంలో ముందున్నారడంలో సందేహం లేదు. అందులో నిజామాబాద్ జిల్లాకు చెందిన కళ్యాణ్‌రామ్ కాసుగంటి గారు ఒకరు.

మొదటి నుంచి చురుగ్గా కనిపించే కళ్యాణ్‌రాయ్ తన వృత్తిధర్మాన్నే కాకుండా సమాజసేవల్లో పాలుపంచు కుంటూ ఉంటారు. ఏదోవిధంగా నలుగురికి ఉపయోగ పడాలన్న ఉద్దేశ్యంతో పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం అవసరమనుకుంటే తన చేతనైనంత వరకు ఆర్థిక సహకారం కూడా అదించడం కూడా జరుగుతుంది.

ఉన్నత చదువులకై న్యూజిల్యాండ్ వెళ్ళిన కళ్యాణ్ గారు అక్కడే స్థిరపడి ఉన్నారు. అయితే అందరిలా కాకుండా అక్కడ 'తెలంగాణ'కు సంబంధించిన వారిని కలుపుకొని 'తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిల్యాండ్' అన్న పేరుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయడంతో మొట్టమొదట వారినే అధ్యక్షులుగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సంఘం చేపట్టి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 2018 సంవత్సరంలో తన నాయకత్వంలో పెద్దఎత్తున నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమానికి అక్కడి ప్రధాని 'జసిందే ఆర్డెర్న్' విచ్చేసి తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను తెలుసుకొని వాటికి ముగ్ధురాలై నిర్వాహకులను అభినందించారు. 50 సంవత్సరాల చరిత్రలో న్యూజిల్యాండ్‌లో అత్యధిక ఓట్లు 50% సాధించి జసిందే ఆర్డెర్న్ రెండవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా న్యూజిల్యాండ్‌లోని తెలంగాణ వాసులు జసిందే గారికి అభినందనలు తెలిపినప్పుడు వారు వ్యవస్థాపక అధ్యక్షుడైన కాసుగంటి గారిని ప్రత్యేకంగా అభినందించారు.

కళ్యాణ్‌రాయ్ గారికి పెద్దలంటే ఎంతో గౌరవం. ముఖ్యంగా గ్రాండ్ పేరెంట్స్‌పైన ప్రమాభిఆనాలు అధికం. వారు ఉన్ననాడే కాకుండా ఇప్పటికీ ప్రతీఏటా వారి వర్ధంతుల సందర్భంగా ఏదోఒకటి చేసి గుర్తుచేసుకోవడం జరుగుతుంది.

వీరు ముఖ్యంగా అక్కడ ఉన్నా జన్మభూమిని మరవకుండా ఇక్కడి అఖిల భారత వెలమ అసోసియేషన్ నిర్వహిస్తున్న హాస్టల విద్యార్థులకు కూడా అక్కడి నుండి ఆర్థిక సహకారంగా విరాళాలు అందిస్తున్నారు. నిజంగా ఇంటి సేవాభావం కలిగి ఉన్న 'కాసుగంటి' గారు అభినందనీయులు.

– నీలగిరి వెంకటేశ్వర్ రావు

# ఎస్వీబీసీ చైర్మన్‌గా సాయికృష్ణ యాచేంద్ర



తిరుమలతిరుపతి దేవస్థానంకు చెందిన శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్‌గా నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన డాక్టర్ సాయికృష్ణ యాచేంద్రను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ఆ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. గతంలో ఎస్వీబీసీ చైర్మన్‌గా ఉన్న సినీ హాస్యనటుడు పృథ్వీరాజ్ పై పలు లైంగిక వేధింపుల ఆరోపణలు, ఇతరత్రా కారణాలతో ఆయన పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది.

**ముఖ్యమంత్రిని కలిసిన ఎస్వీబీసీ చైర్మన్..**

ఎస్వీబీసీ చైర్మన్ నియమితులైన సాయి కృష్ణ యాచేంద్ర విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# DWAB Nalgonda ఘనంగా అంధుల పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

అంధ విద్యార్థులను ఒకే చోట చేర్చి నాణ్యమైన విద్య అందించడం అభినందనీయమని, రానున్న రోజుల్లో పాఠశాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని మానవ హక్కుల కమిషన్ మెంబర్ నడిపల్లి ఆనందరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గొల్లగూడలో గల అంధుల పాఠశాలలో శనివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంధుల పాఠశాలలో అన్ని సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషిచేయాలని, ఇందుకోసం తమ తరుపు నుంచి సైతం ప్రభుత్వాన్ని వివరణ కోరుతామన్నారు. అంధుల పాఠశాల గురించి చొక్కారావు హెచ్చార్సీ, హైకోర్టులో పిటీషన్ వేశారని సాధ్యాసాధ్యాలను పరిశీలించి రిపోర్టు పంపాలని సీఎసను ఆదేశించామన్నారు. అం దుల పాఠశాల సమస్యలను హెచ్ఆర్సీలో పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఏ విషయంలోనైనా మానవ హక్కుల ఉల్లంఘనను సహించేది లేదని, సమాజం సైతం అందులను అక్కున చేర్చుకోవాల్సి ఉందన్నారు. చట్టాలు బాగానే ఉన్నా అమలులో లో పాలే శాపాలుగా మారుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆంధుల పాఠ శాలకు రూ.25 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. నిర్బంధ విద్యా విధానాన్ని ప్రవేశపెడితే ఆశించిన ఫలితం సాధ్యం అవుతుందని చొక్కారావు



అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.వేణు, 12వ బెటాలియన్ కమాం డెంట్ ఎన్వీ సాంబయ్య, డీఎంహెచ్వో కొండల్రావు, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఆర్ దీక్షిత్ రెడ్డి, విజయలక్ష్మి రూ.25వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం పలువురిని శాలువాలతో సత్కరించారు. అంతకుముందు బ్రెయిలీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పోనుగోటి చొక్కారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగుల శాఖ ఏడీ హరిత, విశ్రాంత ప్రొ. దయాకర్ రావు, డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, హేమాద్రిరావు, భిక్షం, లింగస్వామి, నర్సింహ, రవీందర్ రెడ్డి, విజయలక్ష్మి, ఎల్లారెడ్డి, అలుగుపల్లి పాపిరెడ్డి, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత వెలమ అసోషియేషన్

3-6-432 హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029. ఫోన్ : 27637694

## వెలమ వివాహ వేదికకు అందించవలసిన వివరాలు

అఖిల భారత వెలమ సంఘం వారి వివాహవేదిక సేవలను వినియోగించుకోదలచిన వారు ఈ క్రింది వివరాలను పంపవలెను.

| | | | |
|---|---|---|---|
| అమ్మాయి/అబ్బాయి పూర్తి పేరు | : | చేస్తున్న ఉద్యోగ వివరాలు | : |
| పుట్టిన తేది/ సమయం | : | తల్లి మరియు తండ్రి పేరు | : |
| వయస్సు/ ఎత్తు/ రంగు | : | ఇంటి పేరు | : |
| పుట్టిన గ్రామం/ పట్టణం | : | గోత్రం | : |
| మండలం, జిల్లా | : | తోబుట్టువుల వివరాలు | : |
| జన్మనామం/ నక్షత్రం/ పాదం/ రాశి | : | శాశ్వత మరియు తాత్కాలిక | : |
| (వీలైతే జన్మ పత్రిక ప్రతి) | : | చిరునామా | : |
| విద్యార్హతలు | : | టెలిఫోన్ మరియు సెల్‌నెంబర్ | : |

పైన పేర్కొన్న వివరాలను సంఘం ఇతర అవసరాల నిమిత్తం వినియోగించదు, వెల్లడించదు. ఈ వివరాలను పై అడ్రస్సుకు స్వయంగా అందచేయడం గానీ లేక పోస్ట్ ద్వారా గానీ పంపగలరు.

### వెలమ బంధువులందరికీ అభినందనలు...

వెలమ వివాహ విభాగం మార్చి నుండి వారంలో 5 రోజులు (ఆది, మంగళవారాలు మినహా) తమ విశిష్టమైన సేవలు అందించడం జరుగుతుంది. ఉదయం 11 గం।। నుండి మధ్యాహ్నం 2 గం।। వరకు వివాహ విభాగం సభ్యులు అందుబాటులో ఉండి తమ సేవలందించగలరు. కావున వివాహ సంబంధాలు వెతికే బంధుమిత్రులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోగలరు. తమ వ్యక్తిగత అభిప్రాయాలను పిల్లలపై బలవంతంగా రుద్దకుండా వారికి జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలలో స్వంతంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను కల్పించాలి. మీ పిల్లలకు మంచి వివాహ సంబంధాలు కుదుర్చుకొని వారి వైవాహిక జీవితాన్ని ఫలవంతం మరియు ఆదర్శవంతంగా తీర్చిదిద్దగలరు.

కుటుంబ స్థితిగతులు, నడవడికలు అన్నీ క్షుణ్ణంగా తెలుసుకొని ముందడుగు వేయడం చాలా అవసరం. విదేశీ సంబంధాల మోజులో పడి కష్టాలపాలు కావద్దు. వివాహ సంబంధాల కొరకు బయోడేటా మరియు ఫోటో allindiavelamaassociation@gmail.com కి ఈమెయిల్ చేయగలరు.

సర్వేజనాః సుఖినోభవంతు

**- వివాహ విభాగం**

*గమనిక:* ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ వివాహాలు నిశ్చయమైన వారు వివాహ విభాగానికి తెలియపర్చగలరు. మా వద్ద గల రికార్డుల నుండి బయోడెటా తొలగించడానికి సహకరించండి.

Make Your Moment Special

HOTEL KASS
celebrations forever!



ONE STOP FOR Celebrations

FOR BOOKINGS
799 799 3074
799 799 3079


FAMILY RESTAURANT


NASHA
Fine Dine Bar


SRIRASTU subhamastu


LUXURY ROOMS

WEDDING
RECEPTION

KITTY PARTIES
BIRTHDAY PARTIES


CORPORATE EVENTS
SOCIAL EVENTS

TAKE AWAY & HOME DELIVERIES

Call : 799 799 3079 799 799 3074

Address:
NH-44, Opp RTA Office, Pet Basheerabad, Kompally, Hyderabad, Telangana 500010

www.hotelkass.com




**RNI NO.APTEL/2002/8960 BOOK-POST PRINTED MATTER**

**If Undelivered Please Return to:**
**VELAMA VAIJAYANTHI**
**ALL INDIA VELAMA ASSOCIATION**
3-6-432, Himayathnagar,
Hyderabad - 500 029.
Ph: 040-2763 7694